RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి
వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8106910774

కరీంనగర్ సంపుటి : 16 సంచిక : 337 ఎడిటర్ : బి. వెంకటేశం గురువారం, మార్చి ,13, 2025 పేజీలు : 12 వెల : రూ. 5 /-

## తెలంగాణ ఉద్యమానికి పునాదులు నిరుద్యోగులే

**స్ట్రేచర్ అని విర్రవీగిన వాళ్లు స్ట్రెచర్ మీదకు వెళ్లారు..**
**మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు!**



**హైదరాబాద్,మార్చి12:**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'10 నెలలకే తనను అధికారం నుంచి దిగిపో అంటున్నారు.. పనిచేస్తుంటే కాళ్లు పట్టుకొని కిందకు లాగుతున్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఉంటే..ఇప్పుడీ పరిస్థితే వచ్చిఉండేది కాదు. నేను కూడా పోరాటం చేయాల్సి వచ్చేది కాదు' అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణకు జరిగిన అన్యాయం అంతా ఇంతా కాదు.. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని గుర్తుచేశారు. 'స్ట్రేచర్ ఉందని విర్రవీగారు.. స్ట్రెచర్‌పైపడ్డారు' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకనైనా వైఖరి మార్చుకోవాలని.. లేకపోతే స్ట్రెచర్ నుంచి మార్చురీలోకి వెళ్లడం ఖాయమని సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వానికి ఉద్యోగులు సహకరించాలని.. లేకపోతే పరిస్థితులుమరింత దిగజారిపోతాయని అన్నారు.

## రైతులను శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం



### వారి అభివృద్ధికి కృషి

**ప్రారంభమైన తెలంగాణ బడ్జెట్ సమావేశాలు**
**ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్**

**హైదరాబాద్,మార్చి,12, తెలంగాణ పత్రిక:** తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంబమయ్యాయి. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ ప్రవేశపెడుతోందన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. "మా ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉంది. అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం. రైతులు, మహిళలు, యువతకు అన్నివిధాలా సహకారం అందిస్తాం. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ.ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నాం. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నాం. అభివృద్ధి, ప్రగతి వైపు తెలంగాణ అడుగులు వేస్తోంది. రాష్ట్రానికి రైతులే ఆత్మ..
వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది. దేశంలో అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ. అన్నదాతలకు రుణమాఫీ చేశాం.. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. 23.35 లక్షల మంది కర్షకులకు ప్రయోజనం కల్పించాం. 'రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున వారికి అందిస్తున్నాం. రైతు నేస్తం అమలు చేస్తున్నాం. వరి పంటకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నాం. అన్నదాతల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. మహాలక్ష్మి పథకం గేమ్‌ఛేంజర్‌గా మారింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. మహిళలకు 149.63 కోట్ల ఉచిత బస్సు ట్రిప్పులను కల్పించాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.5005.95 కోట్లు ఆదా అయింది. ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీ ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సహాయం చేయ డమే లక్ష్యం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత ప్రభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నాం."అనిగవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది.

## జూనియర్ లెక్చరర్లకు నియామక పత్రాలు అందజేత

**జూనియర్ లెక్చరర్లు విద్యాలయాలను గొప్పగా తీర్చిదిద్దాలి. సిఎం రేవంత్**

(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి 12:
రాష్ట్రంలో ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందంటూ సీఎం రేవంత్ తెలిపారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు.గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని,కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని,అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చిదిద్దాలని చెప్పుకొచ్చారు.



ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే,ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## అసెంబ్లీ లాబీలో కేసీఆర్‌ను కలిసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**- తన తమ్ముడి కుమారుడి పెళ్లికి ఆహ్వానించిన మహిపాల్ రెడ్డి**


**హైదరాబాద్, మార్చి ,12, తెలంగాణ పత్రిక : తెలంగాణ అసెంబ్లీ లాబీలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. మహిపాల్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి గెలిచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్‌ను ఆయన కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తన తమ్ముడి కుమారుడి పెళ్లికి రావాలని ఆయన బీఆర్ఎస్ పార్టీ అధినేతకు వివాహ ఆహ్వాన పత్రికను అందించారు.**



## గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే

**హైదరాబాద్,మార్చి 12:**అసెంబ్లీ తొలి రోజున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అభ్యంతరం వ్యక్తం చేశారు. అయన ప్రసంగానికి అడ్డ తగిలారు. తొలుత సంపూర్ణ రైతు రుణమాఫీ చేయాలని నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగిస్తుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను తమ ప్రభుత్వం సాధించినట్లుగా గవర్నర్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పించడంపైనా మండిపడ్డారు. ప్రసంగంలో అన్ని అబద్ధాలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా, వరికి రూ.500 బోనస్ ఇవ్వలేదని నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన మధ్యే గవర్నర్ ప్రసంగాన్ని ముగించారు.

## సీతారామ స్వామి ఏంటి మాకు ఈ కర్మ..?




- ప్రజా అవసరాలకు భూమినిస్తే పరిహారాన్ని మింగేసిన ఘనులు..?
- దొంగలకు సైతం సహకారాలు అందించిన బ్యాంక్ సిబ్బంది..!?
- లక్షల రూపాయలు కాజేసిన వారిని రక్షిస్తున్న యంత్రాంగం..!
- ఐటిడిఈ పిఓ ను మరియు కలెక్టర్ ను కలిసిన ఫలితం శూన్యం..!
- గిరిజనులకు గిరిజనలే శత్రువు అన్నట్టు వ్యవహరిస్తున్న దొంగల ముఠా !
- సీతారామ ప్రాజెక్టు రైట్ కెనాల్ నిర్వాసితులకు చేదు అనుభవం
- భూములు పోయే నష్టపరిహారం పోయే మాబతుకులేచితికిపోయినా ?
- అన్నపరెడ్డి పల్లి మండలం లోని తొట్టి పంపు గ్రామంలో వింత ఘటన

12లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు..!

**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 12, (తెలంగాణ పత్రిక):**
**తెలంగాణలో ఫిరాయింపుల రాజకీయాలు మరోసారి కోర్టు గడప తొక్కాయి. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పదిమంది ఎమ్మెల్యేలఅనర్హత అంశంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. బుధవారం ఈ విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు తన నోటీసుల్లో స్పీకర్‌ను సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ జరిపి ఎన్ని రోజుల్లో నిర్ణయం తీసుకుంటారో చెప్పాలని కోరింది. ఈ నెల 25వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని స్పష్టంగా పేర్కొంది. స్పీకర్ ఈ నోటీసులకు ఎలా స్పందిస్తారన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.**

**ఫిరాయింపుల రాజకీయాలపై పునరాలోచన**

2023లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ తరఫున గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దీనిపై తీవ్రంగా స్పందించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని కోర్టులను ఆశ్రయించారు. ఈ కేసు తొలుత హైకోర్టుకు వెళ్లగా, హైకోర్టు అసెంబ్లీ స్పీకర్ అధికారాల్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. అయితే, అనర్హత వేటుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. దీంతోనే కేటీఆర్, ఇతర బిఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**సుప్రీంకోర్టు నోటీసుల ప్రభావం..**

సుప్రీంకోర్టు జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారు అన్నదే ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ కలిగిస్తోంది. అసెంబ్లీ రూల్‌బుక్ ప్రకారం, ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి స్పష్టమైన గడువు లేదు. అయితే గతంలో కూడా కోర్టులు స్పీకర్ నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేవన్న నిబంధనలను గుర్తు చేస్తున్నాయి.
రాజకీయ పార్టీలు తమ,తమ వైఖరిని స్పష్టంగా తెలియజేస్తూ మా ఎట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ తమ ఎమ్మెల్యేల ఫిరా యింపును తట్టుకోలేకపోతున్న కేసీఆర్ వ్యూహాన్ని తప్పుబట్టారు.
స్పీకర్ తక్షణమే అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు మాత్రం న్యాయం కోసం పోరాటం చేయడం ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. పార్లమెంటు, అసెంబ్లీ స్పీకర్ల నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేవన్న చరిత్ర ఉన్నప్పటికీ, తాజా పరిణామాల్లో కోర్టు ఎలా స్పందిస్తుందో చూడాలి. స్పీకర్ 25వ తేదీలోగా సుప్రీంకోర్టుకు సమాధానం ఇవ్వాల్సి ఉంది.
కోర్టు తీర్పు ఆధారంగా అనర్హత వేటుపై స్పష్టత రానుంది. స్పీకర్ నిర్ణయంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య రాజకీయ పోరాటం మరింత ఉధృతమయ్యే అవకాశముంది.
తదుపరి చర్యలు ఎలా ఉంటాయో అనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాలపై ఎంతగా ప్రభావం చూపిస్తాయో వేచి చూడాల్సిందే..!



## మాజీ సర్పంచ్ కీ కృతజ్ఞతలు

# తెల్పిన 1వ వార్డు సభ్యులు

### - నాకు పార్టీతో సంబంధం లేదు గ్రామ అభివృద్ధి ముఖ్యం- నీటి సమస్యని పరిష్కరిస్తా

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 12:మండల కేంద్రం లోని మరవెల్లి గ్రామం1 వ వార్డ్ లో గత కొన్ని సంవత్సరాల నుండి అభివృద్ధి లేఖ మరియు పారిశుధ్యం లోపంతో వున్న 1వ వార్డ్ లో ప్రజల కోరిక మేరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోని సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు పూర్తి చేయడానికి అహర్నిషలు వెంట వుండి పూర్తి చేసిన మరవెల్లి మాజీ సర్పంచ్ / పట్లోల్ల శివశరణ్ మరియు మాజీ ఉప సర్పంచ్ బస్వారాజ్ 1 వ వార్డ్ మాజీ సభ్యుడు చాకలి వీరేశం మ రియు వార్డ్ ప్రజలు అందరూ కృతజ్ఞత తేలుపడం జరిగింది. జరిగిన అభివృద్ధి విషయం పై పట్లోళ్ల శివశరణ్ మాట్లాడుతూ కేవలం ఒక్క వార్డుకే కాదు గ్రామం లో ఉన్న అన్ని వార్డు లలో ఎక్కడైనా అండర్ డ్రానేజ్ గాని మురికి కాలువలు గాని సీసీ రోడ్లు గాని ఎక్కడైనా గ్రామం లో నీటి సమస్య లు ఉన్న వాటిని పరిష్కహరించి అవసరం అయితే నూతనగా బోర్లు వేపించి నీటి సమస్య లేకుండా చేస్తా. గ్రామంలో పార్టీకకు అతితంగా అభివృద్ధి పనులు చేపిస్తా ఈక్కడ పార్టీలు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి, ముఖ్యం, గ్రామం లో ఎక్కడ



ఏ సమస్యఉన్న నా దృష్టికి తీసుకొస్తే ప్రతి సమస్యను పరిష్కరించడానికి నా సాయశక్తుల ప్రయత్నిస్తా.

# ఖాదిరాబాద్‌లో మహిళా హత్య

### పూర్తి విచారణ జరిపినిందితులని త్వరోనే పట్టుకుంటాం

### పోస్ట్ మార్టం నీమితం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ అస్పత్రికి తరలించం





వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 12:మండల కేంద్రంలోని ఖాదిరాబాద్ గ్రామం లో మహిళా హత్యకు గురైంది మృతురాలు కొట్టే గౌరమ్మ భర్త,('లేట్' వీరప్ప,)వయసు 45 సంవత్సరాలు , గ్రామం ఖాదిరాబాద్ తేదీ 11/12.03.2025 అర్ధరాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చంపినారని మృతురాలి తమ్ముడు కీ ఖాది రాబాద్ గ్రామస్తులు ఫోన్ చేయగా నల్లవల్లి వీరేశం (గ్రామం సాయిపేట్) వచ్చి చూడగా మృతురాలి ఇంట్లో ఉన్న నవర మంచంని , తాగాలబెట్టి, గొంతు నులిమి చంపేసి ఉంటారని వీరేశం అనుమానం వ్యక్తం చేసారు ఆమె వంటిమీద ఉన్న బంగారు కమ్మలు తీసుకుపోయరని మృతురాలి తమ్ముడు నల్లవల్లి వీరేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వటిపల్లి ఏ.ఎస్.ఐ. సుధాకర్,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు తదుపరి సంగారెడ్డి రూలర్ సర్కిల్ ఇంచార్జ్ క్రాంతి, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,మరియు సంగారెడ్డి డి ఎస్ పి సత్యాయ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పటారు. ఈ గతుకానికి ఒడిగట్టిన నిందితులను అదుపులోకి తీస్కుంటామని వట్టిపల్లి ఏ.ఎస్.ఐ. బి.సుధాకర్ మరియు జిల్లా ఎస్. పి పరితిష్ పంఖజ్ చెప్పు కొచ్చారు పోస్టుమార్టం నీమితం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు హంతకులు ఎవరి అనేది తెలియాల్సి ఉంది.

# విఆర్ఏ వారసులను వెంటనే విధులలోకి తీసుకోవాలి

### - అక్రమ అరెస్టులు ఆపాలి- వివిధ సంస్థలలో పనిచేస్తున్న వారిని అరెస్టు చేయడం హేయమైన చర్య- వారి పనులకు ఆటంకం కలిగిస్తున్న పోలీసులు- అమ్ముల బాల్ నర్సయ్య వీఆర్ఏల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు



కొండపాక, మార్చి 12, తెలంగాణ పత్రిక): విఆర్ఏ 61 సంవత్సరాల వయసు పైబడిన విఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు కల్పించా లని, మరణించిన విఆర్ఏల వారసులకు కారుణ్య నియా మకాలు చేయాలని పోరాటం చేస్తుంటే ఇతరులను అక్రమ అరెస్టులు చేయటం ఏమి టని, ఆ అరెస్టులు ఆపాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహా యకుల సంఘం (విఆర్ఏ) రాష్ట్ర మాజీ అధ్యక్షులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఏల పోరాట ఫలితంగా విఆర్ఏలు అందరిని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లోకి ప్రమోషన్ కల్పించి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, విఆర్ఏల సమస్యలు గత 20 నెలల నుండి పెండింగ్లో ఉన్నాయని, విఆర్ఏల వారసులకు నియమా కాలను వెంటనే చేపట్టాలని కోరారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హా మీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. 61 సంవత్సరాల వయసు పైబడిన 3,797 మంది విఆర్ఏల వారసులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. 20 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 342 మంది విఆర్ఏలు వారి వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. బతుకుదెరువు లేక కొందరు తమ ఆస్తులను అమ్ముకుంటే మరికొందరు అప్పుల పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తీరలేక వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారన్నారు. ఈ మరణాలన్నింటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని బాల్ నర్సయ్య హెచ్చరించారు. వివిధ కేటగిరీలలో పని చేస్తున్న ఉద్యోగస్తులను ముందస్తు అరెస్టు చేయడము వారి పనులకు ఆటంకాలు కల్పించడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. పోలీసులు, ప్రభుత్వం అనాలోచిత విధానము మంచిది కాదన్నారు. మరోసారి ఇలాంటి అరెస్టులు జరగకుండాచూడాలని కోరారు. విఆర్ఏ లు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి వారి పోరాటానికి మద్దతు ఉంటుందన్నారు.

# గాయపడిన బాలకృష్ణ ను పరామర్శించిన యువనేత ధనసరి సూర్య

మంగపేట,మార్చి,12 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %c% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు నిన్నటి రోజున రోడ్డు ప్రమాదం లో గాయపడిన జిల్లా ప్రచార కార్యదర్శి రమణక్కపేట సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ ను ఈరోజు వరంగల్ లోని లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అయన ను పరామర్శించి సర్జన్ డాక్టర్ తో మాట్లాడి సకాలంలో సరైన చికిత్స అందించాలి అని తగు సూచనలు చేసి పరామర్శించిన యువనాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య ఈ కార్యక్రమం లో....మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివరావు, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత



రామారావు, మాజీ సర్పంచ్లు కోరం అబ్బయ్య, సున్నం ఆనందం, ఎండీ సలీం ఖాన్, వేణు, రాజు, రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు...

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని

# దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,12(తెలంగాణ పత్రిక):యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని బుధవారం ఉదయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు-పద్మ దంపతులు దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే దంపతులకు అందజేశారు. అనంతరం పసిడిమయమైన యాదగిరిశుని విమానగోపురాన్ని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకుని, నమస్కారం చేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు తెలిపారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి

# 15 శాతం నిధులు కేటాయించాలి

### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్

గజ్వేల్ టౌన్, మార్చి 12, (తెలంగాణ పత్రిక):తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్ డిమాండ్ చేశారు. గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సకల జనులు పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మొదటి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసారన్నారు. నిధులు కేటాయించకుండా విద్యావ్యవస్థను గత ప్రభుత్వం అధోపాతాళానికి తొక్కితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే దారిలో వెళ్తున్నదన్నారు. రేవంత్ రెడ్డి మాటలు నమ్మి విద్యార్థులు, నిరుద్యోగులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి కోటి ఆశలతో నూతన రేవంత్ రెడ్డి సర్కార్ ను ఏర్పాటు చేసుకున్నారని, కానీ తీరా అధికారంలోకి వచ్చి ఏడాది గడు స్తున్నా, స్వయంగా విద్యా శాఖను తన వద్దే ఉంచుకొని కూడా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయక పోవడంతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వం దాదాపు 7500 కోట్ల బకాయిలు విడుదల చేయక అనేకమంది విద్యార్థులు అరిగోస పడ్డారన్నారు. పది సంవత్సరాల పాలన అనంతరం విద్యార్థులు, నిరుద్యోగులు ఏకమై గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దనెక్కిస్తే



హామీ లతో విద్యార్థులను మభ్యపెట్టి నేడు విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడమే కాకుండా విద్యా రంగానికి కేవలం 6 శాతం నుండి 7 శాతం వరకు నిధులు కేటాయించడంలోనే విద్యారంగం మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరకొర నిధులను విద్యారంగానికి కేటాయించి ఉద్దేశపూర్వకంగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను నిర్వీర్యం చేస్తున్న వైఖరిని మార్చుకొని ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అడుగులు వేయాలన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు నవీన్, సుజిత్, దావల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్-బిఆర్ఎస్ పార్టీల

# నుండి బీజేపీలోకి చేరికలు

### -రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధం- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నల్లబెల్లి మార్చి 12 (తెలంగాణ పత్రిక) బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పడుతుంది.నల్లబెల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, సమక్షంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ దొమ్మటి శ్రీను గౌడ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లికార్జున్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కెర్ల సమ్మయ్య గౌడ్ ,బత్తిని కుమారస్వామి గౌడ్ ,దొమ్మటి బచ్చలు ,ఈరగోని లింగయ్య బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాలం వెళ్ళాదిస్తున్నా ప్రభుత్వానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు.గత 2 నెలల క్రితం అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభ ఏర్పాటు చేసి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేడు మండలానికి ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే ఇండ్ల కోసం ముగ్గులు పోసి ప్రజలను మోసం చేస్తున్నా ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పి బీజేపీ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు వల్లే పార్వతలు , పెరుమాండ్ల కోటి , ముచ్చింపుల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ధర్మారం క్రాంతికుమార్ ,బోట్ల ప్రతాప్ ,పులి రజనీకాంత్ పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదు

### - తమ పనులకు ఆటంకం కలిగిస్తున్న పోలీసులు- ప్రభుత్వ విధానం, ఆలోచన విరమించుకోవాలి- విఆర్ఏల సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె కిష్టయ్య



కొండపాక, మార్చి 12, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ అనాలోచిత విధానాల మూలంగా మేము వివిధ కేటగిరీలలో ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగులుగా పని చేస్తున్న మమ్మల్ని ముందస్తు అరెస్టు చేయడము సరైన పద్ధతి కాదని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె కృష్ణమూర్తి మమ్మల్ని అరెస్టు చేయడం ఏమిటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా 61 సంవత్సరాలు నిండిన వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. విఆర్ఏలు అసెంబ్లీ కార్యక్రమం నడుస్తున్న సందర్భంగా చలో హైదరాబాద్ పిలుపునిస్తే మేము మిషన్ భగీరథ, ఇరిగేషన్, ప్రభుత్వ పాఠశాలల్లో, రెవెన్యూ, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వారిని ముందస్తు అరెస్టు చేయడము దేనికి నిదర్శనం అన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మా పనులకు ఆటంకం కలిగిస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడం ఏంటి అన్నారు. ప్రభుత్వము, పోలీసులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి చూడాలని అన్నారు. పోలీసులకు అధిక ఉత్సాహం పనికిరాదన్నారు. వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. విఆర్ఏలు చేస్తున్న పోరాటానికి మా మద్దతు ఉంటుందన్నారు అరెస్ట్ అయిన వారిలో మిషన్ భగీరథలో పనిచేస్తున్న వారు బరిగే శంబయ్య, బ్యాగరి బొందయ్య, వివిధ పాఠశాలల్లో అటెండర్లుగా పనిచేస్తున్న వారు మిద్దె కృష్ణమూర్తి, కాసా రమేష్, వెల్దూరి రాములు, నక్క రాజు, చెంది లక్ష్మి ఉన్నారు.

# నరహరి కుటుంబానికి రూ.32 వేలు అందజేత

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 12: ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన మాజీ సర్పంచ్,బి ఆర్ఎస్ నేత స్వర్గీయ కాలేరు నరహరి దశదినకర్మ పురస్కరించుకుని ఆ కుటుంబానికి బుధవారం బిఆర్ఎస్ గ్రామ శాఖ, స్నేహితులు రూ.32,000 నగదు అందజేశారు.సంబంధిత కుటుంబానికి అండగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో స్నేహితులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సౌత్ సొమ్ములతో నార్త్... సోకులు!

జనాభా తగ్గడం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సమీప భవిష్యత్ లో చాలా రకాలుగా నష్టాలు, సవాళ్లు ఎదురవబోతున్నాయి. ఇక్కడి వ్యాపార గ్యాప్, ఉద్యోగాల గ్యాప్ ను ఉత్తరాది రాష్ట్రాలు ఫిలప్ చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్లంబింగ్ దగ్గర్నుంచి హౌస్ కన్స్ట్రక్షన్, ఐటీ దాకా నార్త్ జనమే సౌత్ లో పెరుగుతున్నారు. ఇక సౌత్ స్టేట్స్ లో వ్యాపారాలు చేసేందుకు రాజస్థాన్, యూపీ సహా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. మంచి పొజిషన్ కు వెళ్తున్నారు. కారణం ఇక్కడ భారీ గ్యాప్ ఉండడమే. వాళ్ల రాష్ట్రాల్లో పోటీ ఎక్కువుండడం, జనాభా ఎక్కువుండడంతో సౌత్ కు తరలి వస్తూనే ఉన్నారు.రైట్ ఈ ఏడాది జనగణన జరగబోతోంది. ఇది 2026 దాకా కొనసాగుతుంది. ఆ లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన ఉండబోతోంది. అంటే జనం ఎక్కడ ఎక్కువుంటే అన్నేసి నియోజకవర్గాలు పెరుగుతాయన్న మాట. అదే జరిగితే జనం తక్కువగా ఉన్నసౌత్ లో నియోజకవర్గాల్లో పెద్దగా మార్పు ఉండదు. అదే టైంలో నార్త్ లో ముఖ్యంగా యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల విపరీతమైన జనాభాతో ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది. సీట్లు ఒక్కటే కాదు? నిధుల పంపిణీ కూడా జనాభా ఆధారంగానే జరుగుతుంది. ఇప్పుడు కూడా అలాగే నడుస్తోంది. అందుకే సౌత్ స్టేట్స్ చాలా టెన్షన్, అటెన్షన్ తో ఉన్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయజనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని, దక్షిణాది–ఉత్తరాది అనే చర్చ వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే దీనికి స్పష్టమైన విధాన రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. దేశ జనాభాలో సౌత్ స్టేట్స్ 18 శాతమే ఉన్నా.. జీడీపీలో వాటా 35శాతంగా ఉంది. అంతెందుకు తలసరి ఆదాయం విషయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాలే టాప్. కానీ ఏం లాభం? కేంద్ర నిధుల పంపిణీ మాత్రం జనాభా ఎక్కువున్న రాష్ట్రాలకే ఎక్కువ అన్న ఫార్ములా టోటల్ గా ఎఫెక్ట్ చూపుతోంది.1 970ల్లో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సౌత్ స్టేట్స్ పక్కాగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేయలేకపోయాయి. అదుపు చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్లాయి. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది. జనాభాను నియంత్రించుకుని ఇప్పుడు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. జన సంఖ్య అదుపు చేసుకోలేకపోయిన ఉత్తరాది రాష్ట్రాలు లాభపడే సీన్ ఏర్పడింది. అందుకే జనాభా ప్రాతిపదికన నిధుల బట్వాడా కాకుండా ఆర్థికంగా మంచి పర్ఫార్మెన్స్ చూపే ఆధారంగా ఇవ్వాలంటున్నారు. అది జరగాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి. కానీ ఇది చేసేదెవరు? దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల వాదన వినేదెవరన్న చర్చ జరుగుతోంది.. జనవరి నెలకు గానూ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాను ఎలా పంచిందో? మొత్తం లక్షా 73 వేల 30 కోట్లను 28 రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసింది. ఇందులో బిమారూ స్టేట్స్ అని నాలుగు రాష్ట్రాలకు పేరుంది. అవి బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. ఇందులో బిహార్ కు ఏకంగా 17 వేల 403 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,582 కోట్లు,రాజస్థాన్‌కు 10 వేల 426 కోట్లు, ఇక ఉత్తరప్రదేశ్ కు ఏకంగా 31 వేల 39 కోట్లు పంచింది కేంద్రం. ఇది 2025 జనవరి పన్నుల వాటా లెక్కలు. ఇందులో టాప్ త్రీలో బిమారూ రాష్ట్రాలైన యూపీ, బిహార్, మధ్యప్రదేశే ఉన్నాయి. మరి ఆ రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్లింది గోరంత. తీసుకున్నవి కొండంత.నిన్న మొన్నటిదాకా భారత్ కు యువతే బలం, యువశక్తి ఎక్కువున్న దేశం అంటూ అంతా మాట్లాడుకునే వారు. కానీ ఇప్పుడు అది తగ్గుతోంది. ఇకపైనా తగ్గుముఖమే పడుతుందని పరిస్థితులు చెబుతున్నాయి. అందుకే గతంలో జనాభా నియంత్రణ అన్న వారే ఇప్పుడు కనండి బాబూ కనండి అంటున్నారు. కథ మార్చాల్సిన టైం వచ్చిందంటున్నారు. లేకపోతే పెను నష్టం తప్పదంటున్నారు. జనాభా పెరగకపోతే నిజంగానే అంత పెద్ద నష్టం ఉందా?జనాభా లెక్కల విషయంలో చైనా నుంచి మొదలు పెడుదాం. ఒకప్పుడు చైనా ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా ఉండేది. కానీ భారత్ దాన్ని అధిగమించింది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వరుసగా మూడో ఏడాది చైనాలో జనాభా తగ్గిపోయినట్లు లెక్కలు రిలీజ్ చేసింది. దీంతో అక్కడ భయాలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ఓవైపు వృద్ధుల జనసంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో పని చేసే యువత సంఖ్యలో తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. చైనా ఒక్కటే కాదు తూర్పు ఆసియాలో, జపాన్, సౌత్ కొరియా, హాంకాంగ్ లోనూ జనాభా పడిపోయింది. ఇందుకు కారణం పెరుగుతున్న ఖర్చులు, విద్య, ఉద్యోగం అనే సరికి పెళ్లిళ్లు, ఆ తర్వాత సంతానాలు వాయిదా పడుతున్నాయి. చైనాకు బలం ఆ దేశ జనాభానే. ప్రపంచంలో ప్రస్తుతం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది ఫస్ట్ ప్లేస్ కు రాకముందే వృద్ధుల సంఖ్య పెరిగి రివర్స్ అవుతుందన్న భయాలు వారిని వెంటాడుతున్నాయి. 2100 నాటికి చైనా జనాభా 73 కోట్లు ఉంటుందన్న అంచనాలు ఆ దేశ ఆర్థికవ్యవస్థకు పెను సవాళ్లే.ఇప్పుడు మనదేశం విషయానికొద్దాం. కొన్ని రాష్ట్రాల్లో విపరీతంగా జనాభా ఉంటే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం తగ్గుతోంది. సో ఆటోమేటిక్ గా జనాభా ఎక్కువున్న రాష్ట్రాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లేని వారంతా దక్షిణ భారత రాష్ట్రాలకు విపరీతంగా వలసవస్తున్నారు. ఇక్కడున్న జనాభాగ్యాప్ ను వలసలతో ఫిల్ చేస్తున్నారు. ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా సౌత్ ఇండియన్ స్టేట్స్ కట్టుదిట్టంగా ఆ రూల్ ను ఫాలో అయ్యాయి. ఇంటికి ఒకరు లేదా ఇద్దరి వరకే సంతానాన్ని సరిపెట్టారు. కానీ ఇప్పుడు అలాగే ఉంటే కుదిరే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ ఇదే మాట మాట్లాడుతున్నారుజనాభానే అసలైన ఆస్తి అన్నది ప్రస్తుతం డౌన్ ట్రెండ్ లో ఉన్న చైనా ఆందోళన చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆందోళన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే జనాభా లేకపోతే ఏ పనీ చేయలేని పరిస్థితి. సంపద సృష్టి, మ్యాన్ పవర్ జెనరేషన్ ఇవన్నీ తగ్గి మ్యాటర్ లేకుండా పోతుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు దాన్ని తీసేస్తామని పిల్లలు లేని వారికి పోటీకి అనర్హత విధిస్తామంటున్నారు చంద్రబాబు. భారత జనాభా 2060ల నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత అది క్రమంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు.ఒక్కరిద్దరినే కనాలి. వారికి మంచి చదువు,మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్ కల్పించేలా చూసుకోవాలన్న కాన్సెప్ట్‌తో చాలా మంది ఉంటున్నారు. రోజుల్లో కాస్ట్ ఆఫ్ లివింగ్ చాలా పెరిగింది. ఎంత సంపాదించినా డైలీ ఖర్చులకే సరిపోతుండడంతో మధ్యతరగతి జనం చాలా వరకు ఒకరిద్దరు సంతానంతోనే సరిపెడుతున్నారు.

## ఉద్యోగ ఫలితాలు నిలిపివేయకుంటే

# స్టేషన్ ఘనపూర్ లో సీఎంను అడ్డుకుంటాం

### ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ



ధర్మసాగర్ మార్చి 12 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్ష నాలుగవ రోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగాల ఫలితాలు నిలిపి వేయాలని లేకుంటే 16వ తేదీన గన్ పూర్ లో సీఎంను అడ్డుకుంటామని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని నిండు అసెంబ్లీలో చెప్పి వర్గీకరణ అమలు చేసి వర్గీకరణ ద్వారానే ఫలితాలను ఉద్యోగ నియామకాలను భర్తీ చేస్తానన్నారని తీర సమయానికి మాదిగలను నమ్మించి మాలలకు మేలు చేస్తూ మాదిగల గొంతు కోస్తున్నాడని గతంలో రేవంత్ రెడ్డి మాదిగల ఓట్లతోనే జెడ్పిటిసి అయ్యాను ఎమ్మెల్యే అయ్యాను ఎమ్మెల్సీ అయ్యాను సీఎం అయ్యాను అని అనేక ప్రగల్భాలు పలికి తీర సమయానికి మాలల ఒత్తిడికి తన సీఎం సీటును కాపాడుకోవడం కోసం మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నాడని కావున రేవంత్ రెడ్డి కి రాజకీయ భవిష్యత్తును లేకుండా మాదిగలు తగిన గుణపాఠం చెప్పి రాజకీయ సమాధి చేస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదాసి అబ్రహం బిజెపి నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ పెనుమండ్ల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మద్దెల ఎల్లేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేశం సిపిఐ మండల కార్యదర్శి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే శంకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే కళ్యాణ్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగార బిక్షపతి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ భాస్కర్ సిపిఐ మండల నాయకులు సింగపురం కొమురయ్య వల్లపు గట్టుమలు కొట్టే లింగయ్య కర్ర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులవివక్షపై ప్రతిఘటన

# పోరాటాలకు సిద్ధంకండి

### - ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం- ఏప్రిల్ నెల మొత్తం పూలే అంబేద్కర్ జనజాతరలు- కేవీపీఎస్ వరంగల్ జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు




వర్ధన్నపేట, మార్చి 12 (తెలంగాణ పత్రిక) శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని ఈ వివక్షపై ప్రతిఘటన పోరాటాలకు నేటితరం సిద్ధం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు బుధవారం వరంగల్ శివనగర్ రఘునాథ భవన్లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ ఆవుల ఉదయ్ కుమార్ ను అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేవీపీఎస్ ఏప్రిల్ నెలను మహానీయుల మాసంగా ప్రకటించుకొని కులవివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. నేటికి దళితులకు గుడి ప్రవేశంలేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారుతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ.జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలుసహకరించాలన్నారు ప్రభుత్వ అధికార యంత్రాంగం వివక్ష నిర్మూలనకు సహకరించాలన్నారు కేవీపీఎస్ జిల్లాకార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ. కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారుకులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారుఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పొడేటిటి దయాకర్ వరుణ్ కుమార్ ,ఎలీషా, సుమన్ ప్రకాష్, శ్రీను ,దుర్గయ్య దేవరకొండ శ్రీనివాస్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌ను ప్రజలు

# తిరస్కరిస్తున్నారు: మాజీ మంత్రి ఎర్రబెల్లి

## -సర్పంచుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



పాలకుర్తి మార్చి 12(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మాజీ సర్పంచులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిపిలు,మాజీ జడ్పీటీసీలు సంవత్సరం నాలుగు నెలల నుండి బిల్లులు రాక అవస్థ పడుతున్నారు. మాజీ సర్పంచులు ఇంట్లో బంగారం కుదువ పెట్టిన డబ్బులతో అభివృద్ధి పనులు చేశారు.కేంద్రం నుండి వచ్చే నిదులు కూడా సంవత్సరం నుండి రావట్లేదు.గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రతి నెల 275 కోట్లు ఇవ్వాలి. రాష్ట్రం, కేంద్రం నుండి ఒక్క పైసా కూడా ఇవ్వట్లేదు.గ్రామ పంచాయతీల నిర్వహణ చాలా దీనంగా ఉంది.గ్రామ పంచాయతీ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు మైంటైన్ చేయలేక బంద్ అయినాయి. దేవదుల నీళ్లు రాక రైతులు అవస్థలు పడుతున్నారు.మాజీ సర్పంచులు అక్రమంగా అరెస్ట్ చేసి వాళ్ల గౌరవాన్ని ఎందుకు తీసేస్తున్నావు రేవంత్ రెడ్డి,మాజీ సర్పంచుల అక్రమ అరెస్టులు హీనమైన చర్య రేవంత్ రెడ్డి నీ బుద్ధి మార్చుకో..?సర్పంచులను అరెస్ట్ చేయడానికి నీకు సిగ్గు ఉండాలి.సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఇవ్వండి. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లలకు పర్సంటేజ్ తీసుకొని వేలా కోట్ల బిల్లులు ఇస్తున్నావు సర్పంచులవి అయిదు నుండి పది లక్షల లోపు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షునికి ఘన సత్కారం



కుకునూరుపల్లి, మార్చి12,(తెలంగాణ పత్రిక):బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా నియమితులైన తర్వాత మొదటి సారి కుకునూరుపల్లి మండలానికి వచ్చిన సందర్భంగా బైరి శంకర్ ముదిరాజ్ ను బీజేపీ నాయకులు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. బీజేపీ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను బీజేపీ కార్యకర్తలు శాలువాతో సన్మానం చేశారు.అనంతరం కుకునూరుపల్లిలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టీజీఎస్సీ సిడీసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 12)జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంఘం మండలం కొల్లూరు గ్రామంలో ఈరోజు జరిగిన కిందొడ్డి నర్సింలు కుమార్తె వివాహా వేడుకల్లో టి జి ఎస్సి సి డి సి మాజీ చెర్మెన్ వై నరోత్తం పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వేడుకల్లో మాజీ సర్పంచ్ లు శంకర్ బస్వరాజ్ పాటిల్ ఈశ్వర్ నాయకులు జి నర్సింలు కేతకి ఆలయ మాజీ చెర్మెన్ నర్సింహాగౌడ్ చెంగల్ జైపాల్ లక్ష్మన్ యాదవ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## దంచి కొడుతుంది ఎండలు.. ఎల్లుండి నుంచి ఒంటిపూట బడులు



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు/ ఇనుగుర్తి మార్చి 12:రాష్ట్రంలో ఫిబ్రవరి నుంచి ఎండలు తీవ్రమయ్యాయి.మార్చి మొదటి,రెండవ వారాల్లో దంచి కొడుతున్నాయి.ఎండల తీవ్రత నేపథ్యంలో ఎల్లుండి నుంచ(ఈనెల 15 నుంచి)తెలంగాణలోని అన్ని పాఠశాలల్లో ఒక్క పూట తరగతులు నిర్వహించడానికి విద్యాశాఖ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.దీంతో ప్రభుత్వ పాఠశాలలతో పాటు,ప్రైవేటు, ఇతర అన్ని మేనేజ్మెంట్ల పరిధిలోని స్కూలు ఉదయం 8 గం.ల నుంచి మధ్యాహ్నం 12: 30 గం.లు వరకు నిర్వహించనున్నారు.అనంతరం బాల బాలికలకు మధ్యాహ్న భోజనం అందించమన్నారు.వంటి పూట ఆరంభమయ్యే మార్చి 15 నుంచి పాఠశాల లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకు ఆఫ్ డే బడులు కొనసాగనున్నాయి. కాగా టెన్త్ పరీక్ష కేంద్రాలున్న బడులలో మాత్రం మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం 8 గంటల వరకు తరగతులు కొనసాగనున్నాయి.

## బడ్జెట్ లో బీసీలకు అన్యాయం చేస్తే సహించం:-వేముల మహేందర్ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,12(తెలంగాణ పత్రిక): కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి బడ్జెట్ లో బీసీలకు జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీల అభివృద్ధికి సబ్ ప్లాన్ తెస్తామని, ఏటా బడ్జెట్ లో రూ. 2వేల కోట్ల నిధులు కేటాయిస్తామని డిక్లరేషన్ లో ప్రకటించారని మహేందర్ గౌడ్ గుర్తు చేశారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు తొలి బడ్జెట్ లో రూ. 9,200 కోట్లు (3 శాతం) మాత్రమే నిధులను కేటాయించి..రెండు శాతం నిధులను మాత్రమే ఖర్చు చేశారన్నారు. తాజాగా బీసీల జనాభా 56 శాతం ఉందని ప్రభుత్వమే అధికారికంగా తేల్చిన తరుణంలో అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే పోరాటం తప్పదని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.



## ఎ పి తరహా..ఇసుక ఉచితంగా రఫరా చేయాలి. భవన నిర్మాణ కార్మిక సంఘం



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 12: ఆంధ్రప్రదేశ్ తరహాలో భవన నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దుంపల రాజయ్య అధ్యక్షతన బుధవారం ఇనుగుర్తిలో జరిగిన సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత 15 రోజులుగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వలన ఇసుక లభించక ఇండ్ల నిర్మాణాలు ఆగిపోయి కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.6 నెలలుగా నిలిచిపోయిన వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ పునరుద్ధరించాలని కోరారు.కార్యక్రమంలో ఆవుల వెంకన్న,శ్రీనివాస్ ఉప్పలయ్య,మహేష్, హరిబాబు,అశోక్,నరసయ్య,శంకరయ్య, భాను, అమీర్,అనిల్,ఉప్పలయ్య పాల్గొన్నారు.

## శ్రీరామగిరి యుపిఎస్ లో స్వయం పాలన..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 12: మండలంలోని శ్రీరామగిరి యుపిఎస్ లో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగాతమ తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పారు.డిఇఒ గా అక్షిత్ కుమార్,ఎంఈఓ వర్షిత్,హెచ్ఎం వెంకట సాయి, ఉపాధ్యాయులుగా శ్రీనాథ్,దివ్య, గంగోత్రి,శివశంకర్, యామిని,రమ్య, చరణ్ తేజ,శివశంకర్,ఎ.వర్షిత్, భాస్కర్,సాత్విన్, అస్మా,భవ్య,దీపిక అశ్విని వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో హెచ్ఎం బొమ్మరాతి సాయిలు మాట్లాడుతూ..సెల్ఫ్ గవర్నమెంట్ ఉపాధ్యాయులను అభినందించారు.కార్యక్రమంలో యు టీచర్స్ కొత్త నరసింహారెడ్డి విలియమ్స్ భాగ్యమ్మ యాదగిరి కవిత శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ మాధురి పాల్గొన్నారు.

## ఐహెచ్ఆర్సి ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన బానోత్ వెంకన్న



ఏటూరునాగారం(ములుగు) మార్చి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా కేంద్రంలోని ఈరోజు అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ములుగు జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా భూక్య సునీల్, జిల్లా కార్యదర్శులుగా, కుదురుపాక రాజేష్, బానోత్ జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా, జానుపట్ల జయరాజ్, కంచర్ల రాజు, కన్వీనర్ గా తిప్పనపల్లి రాజు, కో కన్వీనర్, రుద్ర బోయిన మల్లేష్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీగా, కనకం సంజీవ, జిల్లా లీగల్ టీం అడ్వైజర్, అడ్వకేట్, కన్నోజు సునీల్ కుమార్, లను నియమించినట్టు అంతర్జాతీయ మా హక్కుల కమిషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు భానోత్ వెంకన్న ప్రకటనలో తెలిపారు, మానవహక్కుల పరిరక్షణ కోసం బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేసి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నిక కాబడ్డ జిల్లా కమిటీ సభ్యులకు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,12(తెలంగాణ పత్రిక):జూకల్ (బిఎన్ అర్) ఫంక్షన్ హాల్ నందు జరిగిన చిట్యాల మండల వాస్తవ్యులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుముల రమణా చారి –వసంత కుమారుడు చి.అజయ్ కుమార్ చారి మరియు చి.ల.సౌ.ప్రవళిక వివాహ వేడుకలో మరియు భూపాలపల్లి మండలం, నాగారం గ్రామ వాస్తవ్యులు అంబాల దుర్గమ్మ – రాజయ్య కుమారుడు యూత్ నాయకులు,గండ్ర రమణన్న వీరాభిమాని, మండల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ చి.అంబాల జగదీష్ మరియు చి.ల.సౌ.దీప వివాహ వేడుకల్లో పాల్గొన్ని,నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ...వారి వెంట భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేయాలి అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





ఏటూరునాగారం(ములుగు) మార్చి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చొరువ చూపాలని, మండల కేంద్రాలలోని ఎంపీడీవో, ఎంపీవో కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్లపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన సంబంధిత ఏజెన్సీ అధికారులు



ఏటూరునాగారం(ములుగు) మార్చి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారము తెలంగాణ విత్తన సర్టిఫికేషన్ ఏజెన్సీ కు సంబంధించినటువంటి జెడిఎ సీడ్స్ జి లక్ష్మణ్, డిడి హెడ్ క్వార్టర్స్ కే శంకరయ్య ఏడిఎస్సి బి సంతోష్, ఏడిఎస్సి పి వేమా, ఎస్ సి ఓ అపర్ణ, ఎస్ సి ఓ టి వేణుమాధవ్ ఈరోజు మొక్కజొన్న నష్టపోయినటువంటి రైతు సోదరుల క్షేత్ర పరిశీలన కోసము హైదరాబాద్ నుంచి రావటం జరిగింది. వారు కన్నాయిగూడెం వెంకటాపురం మరియు వాజేడు మండలాల్లో మొక్కజొన్న విత్తన ఉత్పత్తి చేస్తున్నటువంటి రైతుల క్షేత్ర పరిశీలన చేసి గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు గారికి నివేదిక సమర్పించడం జరుగుతుంది. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారి ఆదేశానుసారము కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి నష్టపోయినటువంటి రైతు సోదరులకు నష్టపరిహారం ఇప్పిచ్చుట కొరకు అదేవిధంగా బీటీ అనే ఆరోపణతో మొక్కజొన్న యొక్క లీఫ్ అనాలసిస్ మరియు గింజల పరిశీలనకి నమూనాలు సేకరించి హైదరాబాదులోని ల్యాబ్ కి పంపించడం జరుగుతుంది. తదుపరి గౌర వ్యవసాయ శాఖ మాత్తులు ఆదేశానుసారము చర్యలు తీసుకోబడతాయి.

# ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతే ఉద్యోగ నియమాలు చేపట్టాలి



వర్ధన్నపేట, మార్చి 12 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ. పిలుపుమేరకు రిలే నిరాహార దీక్షలు జిల్లా ధర్మయ్య మాదిగ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో సింగారపు రమేష్ నల్ల కండువాలు కప్పి దీక్ష ప్రారంభించడం జరిగింది ఈ యొక్క దీక్షలో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను చట్టబద్ధత చేయకముందే గ్రూపు వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఉద్యోగాల నియామకాలను చేపట్టడం మాదిగలకు తీరని అన్యాయం చేయడమేనని అదే విధంగా ఉద్యోగాలలో మా వాటా మాకు వచ్చే విధంగా వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతే నియమించాలని కోరనైనది అదే కాకుండా మాలల ఎమ్మెల్యేలకు తలొగ్గి ఈ రాష్ట్రంలో ఉన్న ఉద్యోగాలన్నీ మాలలు కొల్లగొడుతూ వర్గీకరణ అయినా కూడా మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ మరియు మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని కోరుతున్నాం ఈ యొక్క దీక్షలో పాల్గొన్నవారు మాజీ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల కనకరాజు మాదిగ మాదిగ ఐక్య సంఘం మండల అధ్యక్షులు బొట్ల భాస్కర్ మాదిగ జిల్లా అనిల్ మాదిగ చిన్న పెల్లి వెంకన్న మాదిగ పసుల హరిప్రసాద్ మాదిగ హర్షం యాకయ్య మాదిగ చల్ల రాజు మాదిగ మునిగే శ్రీకాంత్ మాదిగ మనోజ్ గారు పాల్గొనడం జరిగింది

# సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్ల అరెస్ట్



ఏటూరునాగారం మార్చి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా సిపిఐ మావోయిస్టు కార్యకాలపాల కట్టడిలో భాగంగా ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు వాజేడు మండలంలోని మురుమూరు రోడ్డు మూలమలుపు వద్ద తేది: 11.03.2025 నాడు సాయంత్రం 18:30 గంటల సమయంలో వాజీడు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు అనుమానస్పదా స్థితిలో ఉండగా వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి ప్రేలుడు సామాగ్రి కార్డెక్స్ వైరు, డెటోనేటర్స్ మరియు టిఫిన్ బాక్స్, బ్యాటరీస్, మెడిసిన్స్, ఇతర వస్తువులు మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనము చేసుకొని వారిని విచారించగా వారి వివరాల ప్రకారం : 1) ఇల్లెందుల విజయ్, సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్,తిమ్మంపేట గ్రామం, జాఫర్ ఘడ్, మండలం, జనగాం జిల్లా.2) ఈరెల్లి నాగరాజు, సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్, తీగారం గ్రామం, జాఫర్ ఘడ్ మండలం, జనగాం జిల్లా.3) మడివి పాండు, సిపిఐ మావోయిస్టు మిలిషియా సభ్యుడు, పామునూరు గ్రామం, బర్లగూడెం వెంకటాపురం మండలం, ములుగు జిల్లా.4) మడివి భీమా లేటు బూదు, సిపిఐ మావోయిస్టు మిలిషియా సభ్యుడు, పామునూరు గ్రామం, బర్లగూడెం వెంకటాపురంమండలం, ములుగు జిల్లా. గత కొంత కాలంగా ఇల్లెందుల విజయ్ మరియు ఈరెల్లి నాగరాజు నిషేదిత సిపిఐ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్క రావు , దామోదర్ కి కొరియర్లుగా మరియు పాములూరు గ్రామానికి చెందిన మడివి పాండు మరియు మడివి భీమా మావోయిస్టు పార్టీలో మిలిషియా సభ్యులు గా పని చేయడం జరుగుతుంది. ఈ నలుగురు నిషేదిత మావోయిస్ట్ పార్టీ సూచనలు మేరకు వారికీ నిత్యవసర వస్తువులు మరియు ఐ ఈ డి ల తయారీలో ఉపయోగించే ప్రేలుడు సామాగ్రి సరఫరా చేస్తూ, పోలీస్ పార్టీల యొక్క కదలికల సమాచారం తెలుసుకొని పార్టీ కి తెలియజేస్తూ సిపిఐ మావోయిస్టు పార్టీ కి సహకరిస్తున్నారు అని మా విచారణ లో తెలిసినది. ఈ విధంగా తేది: 10.03.2025 నాడు నిషేదిత సిపిఐ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్క రావు, దామోదర్ వారి పార్టీ కొరియర్లు అయినా ఇల్లెందుల విజయ్, ఈరెల్లి నాగరాజులకి వారికీ కావాల్సిన వస్తువులు, మెడీసీన్స్ మరియు వారి వద్ద ఉన్న ప్రేలుడు సామాగ్రి తీసుకొని మురుమూరు మూలమలుపు వద్దకు వస్తే, వీరిని పార్టీ వద్దకు తీసుకొని రావడానికి పాములూరు కి చెందిన ఇద్దరు మిలిషియా సభ్యలను మద్దతుగా పంపుతానని సమాచారం పంపగా తేదీ: 11.03.2025 నాడు ఇల్లెందుల విజయ్, ఈరెల్లి నాగరాజు ఇద్దరు కలిసి విజయ్ యొక్క మోటార్ సైకిల్ మీద పార్టీ చెప్పిన సామాన్లు తీసుకొని మూరమూరు మూల మలుపు వద్దకి చేరుకున్నారు, అప్పటికే పార్టీ ఆదేశాల మేరకు పాములూరు గ్రామానికి చెందిన మిలిషియా సభ్యులు మడివి పాండు మరియు మడివి భీమా తిరుగు ప్రయాణంలో పోలీసులను చంపడానికి ఐ ఈ డి లు ఆమర్చడానికి వారి వెంట ప్రేలుడు సామాగ్రి మరియు పార్టీ కోసం కొన్ని వస్తువులు తీసుకోని మూరమూరు మూల మలుపు వద్దకు చేరుకోగా, అక్కడ వేచియున్న ఇల్లెందుల విజయ్ మరియు ఈరెల్లి నాగరాజు లను కలుసుకొని మావోయిస్టు పార్టీ ఆదేశాల మేరకు ఈ నలుగురు పార్టీ వద్దకు వెళుతుండగా వీరిని అరెస్ట్ చేయడం జరిగింది. తదుపరి రిమాండ్ నిమిత్తం గౌరవ కోర్టు ఎదుట వీరిని హాజరుపరిచడం కొరకు పంపనైనది. ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి ఎవరు సహకరించిన ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏ ఎస్పీ ఏటూరునాగారం తెలియపరిచినారు. ఈ కార్యక్రమం లో భాగంగా బండారి కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటాపురం, వాజేడు ఎస్సై రాజుకుమార్ , వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే నిఘా నేత్రాలు:సీఐ మహేందర్ రెడ్డి



పాలకుర్తి మార్చి 12(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని దర్దేపల్లి సమీపంలోని సిరిసన్నగూడెం, వల్మిడి, కూర్మగూడెం, మల్లంపల్లి గ్రామం క్రాస్ రోడ్, కంబాలకుంట తండాలను సందర్శించి, ఆస్తి నేరాల గురించి అవగాహన కల్పించడం, ఆస్తి నేరాలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాల్లో సీసీటీవీ నిఘా కెమెరాలను ఏర్పాటు చేయడానికి చర్యలు వంటి వాటిపై పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీఎస్ మల్లంపల్లి పాఠశాలను సందర్శించి, పాఠశాల పిల్లలతో బాగా చదువుకోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, మొబైల్లో ఆటలు ఆడకూడదని, గ్రౌండ్ లో ఆటలు ఆడాలని సూచించారు.

## 'హెూళీ'కి సహజ రంగులను వాడాలి.. రసాయన కలర్స్ వాడవద్దు..

### వైద్యాధికారులు డా.శారద.డా.సురేష్.




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు / ఇనుగుర్తి : రంగుల కేళి హెూళీ పండుగకు మోదుగు పువ్వులు, ఇతర రంగురంగుల పువ్వులతో తయారుచేసిన రంగులనే వాడాలని మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఇనుగుర్తి మండలాల వైద్యాధికారులు డా.శారద,డా.సురేష్ లు ప్రజలకు సూచించారు. ప్రకృతి సిద్ధమైన పూలతో తయారుచేసిన కలర్స్ శ్రేయస్కరమన్నారు.ఆయా మండల కేంద్రాలలో బుధవారం వారు వేరువేరుగా మాట్లాడుతూ.. కెమికల్స్ తో తయారు చేసిన కలర్స్ చల్లుకుంటే చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు .రసాయన రంగులు చల్లుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు కళ్ళలో పడినట్లయితే కంటి చూపు తగ్గడంతో పాటు, చూపు లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. చర్మం మీద పడిన కలర్స్ మండినట్లయినా,దురద గా ఉన్న వెంటనే చన్నీళ్లతో కడుగుకొని అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## మొక్కజొన్న చేను అడవి పందుల పాలు.. ప్రభుత్వం ఆదుకోవాలి..రైతు గుంశావళి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 12: ఆరుగాలం కష్టపడి కోతుల నుంచి పిట్టల నుంచి పంటను కాపాడి తీరా చేతి కందవచ్చిన మొక్కజొన్న చేను అడవి పందులు ధ్వంసం చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజు పల్లి లో చోటు చేసుకుంది. బాధిత రైతు కోటగిరి గుంశావళి తెలిపిన వివరాల ప్రకారం తన మూడెకరాల సాగు భూమిలో వేసిన మొక్కజొన్న పంట ఇప్పుడిప్పుడే చేతికి అందవస్తోంది. మంగళవారం రాత్రి అడవి పందుల గుంపు తన మొక్కజొన్న చేన్లో చొరబడి సుమారు ఎకరం భూమిలోని పంటను పూర్తిగా ధ్వంసం చేసి పాడు చేశాయి. అప్పులు చేసి సాగుచేసిన మొక్కజొన్న పాడైపోవడం తో దిక్కుతోచడం లేదని కన్నీటి పర్యంతమయ్యాడు. అధికారులు సందర్శించి పరిశీలించాలని కోరాడు.పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

## అడవులు సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత -ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని

పినపాక, మర్చి 12(తెలంగాణ పత్రిక)అడవులను కాపాడుకోవలసిన బాధ్యత అందరిదని ప్రతి పౌరుడు బాధ్యతగా అడవులను కాపాడుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని కోరారు. బుధవారం పినపాక మండలం, కరక గూడెం మండలంలోని పలు ఆదివాసి గ్రామాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కొత్తగా చెట్లను నరికి పోడు చేయకూడదన్నారు. వన్యప్రా నులను కాపాడుకోవాలని, వన్యప్రాణుల వేట చేయవద్దని సూచించారు. అడవిలో నిప్పు పెట్టకూడదని అడవికి నిప్పు అడవులకే కాక వన్యప్రాణులకు ముప్పు తెస్తుందన్నారు. అటవీ హక్కుల చట్టాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. ఎవరైనా అడవులకు హాని కలిగిస్తే అటవీ శాఖ వారికీ తెలియపర్చి సమాజ శ్రేయస్సుకు, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. నేటి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని ప్రతిజ్ఞ చేయించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్,కొడారి రమేష్ యాదవ్.



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,12 (తెలంగాణ పత్రిక):జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వాగోడ్డుపల్లి గ్రామంలో ఒడ్డాల చినరాజయ్య-రమా గార్ల పుత్రిక వివాహ వేడుకలకు చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ రమేష్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్ల పాపలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## గిరిజన మహిళ మందు తాగి ఆత్మహత్యాయత్నం



(తెలంగాణ పత్రిక)మార్చి:12: ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని రాయపాడు గ్రామానికి చెందిన సోడే నందిని,(19) సంవత్సరాలు అమ్మాయి మోనో మందు తాగి ఆత్మహత్యాయత్నం ఈ సందర్భంగా వివరాల్లోకి వెళ్తే రాయపాడు గ్రామానికి చెందిన సోడే నందిని గత మూడు రోజుల క్రితం నుండి ఇంట్లో అన్నం తినటం మానేసిందని పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు అడగగా మోనో మందు తాగాను అని కుటుంబ సభ్యులకు తెలపగా వెంటనే ఆళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడున్న డాక్టర్ సంఘమిత్ర వైద్య సిబ్బంది ట్రీట్మెంట్ అందించి మెరుగైన వైద్యం కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసి 108 ద్వారా తరలించామని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు.

## మండలంలో పది రూపాయల వడ్డీకి ఇచ్చి ప్రజలను పిడిస్తున్న గిరి గిరి వడ్డీల వ్యాపారస్తులు



(తెలంగాణ పత్రిక )మార్చి 12: ఆళ్లపల్లి మండలం: మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలను అనవుగా చూసుకొని ఉదయం లేవగానే ఐదున్నర నుండి ఆరు గంటల నుండి గిరి గిరి వడ్డీ వ్యాపారస్తులు 15 రూపాయల వడ్డీ 10 రూపాయల వడ్డీకి ఇచ్చి వారం వారం కట్టకపోతే ప్రజలను పీడిస్తున్న వడ్డీ వ్యాపారస్తులపై చర్యలు ప్రజలు కోరుకుంటున్నారు గిరి గిరి వడ్డీ వ్యాపారస్తులు ప్రజలకి ప్రాణ సంకటనగా మారుతున్నారని కొందరి పాత్రికేయ మిత్రుల సపోర్టుతో విచ్చలవిడిగా ప్రజల దగ్గరుండి 15 రూపాయల వడ్డీని పీడించి వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు డబ్బులు ఇచ్చేటప్పుడు 1000 కి 30 రూపాయల చొప్పున కట్ చేసుకుని ఇస్తున్నారని ఇలాంటి వారిపై చట్ట ప్రకారం మండల అధికారులు చర్య తీసుకుని న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అన్నదానం.. మహా ప్రసాదం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం :- ఆలయాలలో నిర్వహించే అన్నదానం మహా ప్రసాదం లాంటిదని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. విజయ విఘ్నేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ప్రతి బుదవారం చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ, మానవ జన్మ మహా గొప్పదని, అందులో భక్తి మార్గం చాలా గొప్పది ,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. భగవంతుడికి నచ్చేది ఒకటేనని పేదలకు అన్నదానం, వస్త్ర దానం ఎంతో అవసరం మనకు తోచిన విధంగా చేయాలని అన్నారు. పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంకా శ్రీనివాసరావు, రాము, జయప్రకాష్, బొబ్బాల వెంకట్ యాదవ్, లింగయ్య, గణేష్, నాగేశ్వరావు, శ్రీనివాసరావు, సాయిచంద్ మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 12 ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేశాకే ఉద్యోగ పోటీ పరీక్షల ఫలితాలు విడుదల చేయాలని కోరుతూ ఏటూర్ నాగారం అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఏటూర్ నాగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏంపల్లి జాషువా మాదిగ, నూగురు వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహించారు. అనంతరం వావిలాల స్వామి మాదిగ, వావిలాల సాంబశివరావు మాదిగ మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ ను అసెంబ్లీ సమావేశాలలో చట్టబద్ధత చేసి ఈరోజు విడుదల చేసిన గ్రూప్ వన్ ఉద్యోగాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అప్పటివరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా విడుదల చేస్తున్న ప్రకటన నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఏటూరు నాగారం గ్రామపంచాయతీ ఆవరణంలో నిరసన దీక్షలు చేపట్టడం జరిగింది.అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ పై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ యొక్క మాటకు కట్టుబడి లేకుండా ఉన్నారని అన్నారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడతామని, అందుకోసం క్యాబినెట్ తీర్మానం మేరకు మార్చి 12 వరకు అసెంబ్లీలో వర్గీకరణ చట్టం చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, దానిని విడుదల చేయకుండా పక్కనపెట్టి, నేటి రోజున గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేస్తామని టీజీపీఎస్సీ ద్వారా ప్రకటన చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు మరియు ఎస్సీల్లో ఉన్న ఇతర కులాలకు అన్యాయం చేయచూస్తున్నారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఉద్యోగ ఫలితాల ప్రకటన, నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో వావిలాల సాంబశివరావుమాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు, వావిలాల స్వామి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, తోకల శివ ఎంఆర్పిఎస్ నూగురు వెంకటాపురం మండల అధ్యక్షులు, వేల్పుల మనోజ్ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి, గుడ్డేటి చంటి ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి, ఏంపెల్లి జాషువా ఎటునాగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు,ఏంపల్లి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న బాండ్ పేరుతో రైతులకు నకిలీ విత్తనాలు మందులు సరఫరా

## డీలర్ పై చర్యలు తీసుకోవాలి జీ ఎస్ పీ డిమాండ్



చర్ల మార్చి 12(తెలంగాణ పత్రిక) నకిలీ మొక్కజొన్న బాండ్ విత్తనాలతో మోసపోయిన తిప్పపురం, రాళ్లపురం, గిసరెల్లి, చిన్నమిడిసీలేరు, శలమాల, ఉయ్యాలమడుగు, కొత్తూరు ఆ గ్రామాలకు సంబంధించిన రైతులు, ఉయ్యాల మడుగు గ్రామంలో రైతులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గొండ్వాన సంక్షేమ పరిషత్ బృందం బుధవారం కలిసి మాట్లాడారు. ఆదివాసి రైతులు వారికి జరిగిన మొక్కజొన్న బాండ్ పంట నష్టాన్ని, వివరిస్తూ లబో దిబో అంటున్నారని, దీనిపై సంఘ నాయకులు పాయం సత్యనారాయణ స్పందిస్తూ ఏజెన్సీలో పుట్టగొడుగుల్లా ఎలాంటి, అనుమతులు లేకుండా, నకిలీ విత్తనాలు మొక్కజొన్న బాండ్ పేరుతో అటవీ ప్రాంత ఆదివాసి రైతులకు ఒక ఎకరాకు మూడు టన్నులు దిగుమతి వస్తుందని చెప్పి టన్ను రూ 36 వేలు ఉంటుందని, అబద్ధపు ప్రచారం చేసి నకిలీ మొక్కజొన్న విత్తనాలు అంట కట్టారని అన్నారు. ఆ ప్రాంత రైతులు మొత్తం మూడు నెలలు కాయ కష్టం చేసి, అధిక దిగుబడి వస్తుందని రైతన్న ఆశతో పంట సాగు చేశారు. తీరా చూస్తే ఆ పంటలో ఉన్న మొక్కజొన్నలు కనీసం కంకిలో గింజలు లేనటువంటి పరిస్థితి నెలకొన్నది అన్నారు. అటవీ ప్రాంత ఆదివాసి రైతులను నట్టేట ముంచిన డీలర్ వాసు బాబు, ఏజెంట్ కొప్పుల శ్రీనివాస్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ. ఏజెన్సీలో అటవీ ప్రాంత ఆదివాసులను మోసం చేసే వారిపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీలర్, ఏజెంట్ నిర్వహిస్తున్న షాపుల పై తనిఖీలు జరిపి సీజ్ చేయాలన్నారు. నష్టపోయిన ఆదివాసి రైతులకు ఎకరాకు 65 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. రైతులకు న్యాయం చేయని ఎడల గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసులను ఐక్యం చేసుకొని, ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, రైతులు మడకం జీవన్, వాసం కన్నారావు, మడకం రాజశేఖర్, శ్యామల లక్ష్మణరావు, బాడిస, సర్వేశ్వరరావు, కుంజా శ్రీను, శ్యామల శేఖర్, వాసం నాగేశ్వరావు, వాసం వెంకటేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో చత్తా చాటిన గిరి పుత్రుడు. ఘనంగా సన్మానించిన మణుగూరు నేతాజీ వాకర్స్ టీ



పినపాక, మార్చి 12(తెలంగాణ పత్రిక) జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారాయి గూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ కి కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు లో మార్చి 4 నుండి 9 వరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎం ఎ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీలో 100 మీటర్ల రన్నింగ్ విభాగంలో మూడవ స్థాయిలో నిలిచి కాంస్య పతకం గెలిపొందడం జరిగింది.
మణుగూరు కి చెందిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వాకర్స్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 23 న అపక సతీష్ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని బెంగుళూరు వెళ్ళడానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినందుకు గాను కృతజ్ఞతతో మణుగూరు వచ్చి వారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు శ్రీ భార్గవ ఆటోమొబైల్స్ హీరో షో రూమ్ అధినేత ఎన్. విజయ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామమూర్తి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో అపక సతీష్ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపక సతీష్ మన ప్రాంతం నుండి జాతీయ స్థాయి పోటీలో పాల్గొని వేలాది మందిలో మూడవ స్థానంలో కాంస్య పతకం గెలవడం చాలా గర్వంగా ఉందని,ఇటువంటి పేద యువకులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ లో జరిగే ఇంటర్నేషనల్ పోటీలకు సెలక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని, అక్కడ కూడా పాల్గొని మరిన్ని పథకాలు సాధించి మన ప్రాంతానికి,మన జిల్లాకు,మన రాష్టానికి,దేశానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అపక సతీష్ కి నేతాజీ వాకర్స్ టీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ టీమ్ సబ్యులు సామ శ్రీనివాసరెడ్డి, వడ్డాణం రమేష్,జొన్నలగడ్డ వెంకటేశ్వరావు,శంకర్ రెడ్డి,వాగబోయిన నాగేశ్వరరావు,శంకర్,వంగా సంతోష్,కాంపాటి ప్రసాద్,కొరిమిల్ల శ్రీనివాస్,కనుకు రమేష్,ఆర్,సుమన్, రామిరెడ్డి,అలవాల రాంబాబు,అమర కిరణ్,కాంట్రాక్టర్ రామకృష్ణ, బాబురావు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం పట్టణంలో విస్తృతంగా పర్యటించి, పలువురి కుటుంబాలను పరామర్శించిన, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ

కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఈ మధ్యకాలంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ తండ్రిగారు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోటిరెడ్డి భార్య మరియు కూలి లైన్ కు చెందిన ఇడ్లీ బండి సత్యనారాయణ తల్లి మరణించినారు అని తెలిసి వారి కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి, గుండె ధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ గారు. వనమా రాఘవ వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కాసుల వెంకట్, ఎంఏ , రజాక్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, అంబుల వేణు, రుక్కుమేందర్ బండారి, వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, మాదా శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల కిరణ్,



జానీ, కరాటే శ్రీనివాస్, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ గా, బాధితుల స్వీకరించిన. శ్రీమతి సుజాత



కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గ పరిధిలోని. ఆఫీసు నందు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతో.నూతనంగా కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్ గా బదిలీపై వచ్చిన. శ్రీమతి సుజాత నీ బొకేతో సత్కరించిన. కొత్తగూడెం సిపిఐ తాజా మాజీ కౌన్సిలర్స్. ఈ యొక్క కార్యక్రమంలో. కంచర్ల జమలయ్య, మాచర్ల శీను, పిదుగు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు సీనియర్ రిపోర్టర్ కుమార్ తండ్రి కొద్దిరోజుల క్రితం మరణించారు అని తెలిసి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. ఏ పవర్ బస్తీ నందు ఈనాడు విలేఖరి కుమార్ వారి తండ్రి అకాల మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల కిరణ్, జానీ, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## - బహుజన రాజ్య సాధన కు ఎస్సీ ఎస్టీ బిసిలు ఐక్య వేదిక అయిన బిఎస్పీ ని బలపర్చాలి:- తడికల శివకుమార్ జిల్లా ఇన్ చార్జ్ బిఎస్పీ.




పినపాక, మార్చి 12(తెలంగాణ పత్రిక) బహుజన రాజకీయ అధికార సాధనకు బహుజనులైన ఎస్సీ ఎస్టీ బిసి,మైనారిటీ ప్రజలు ఐక్యంగా పోరాడాలని అందుకు బహుజన్ సమాజ్ పార్టీ ని ఎంచుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు.మణుగూరు పట్టణం లో పినపాక నియోజకవర్గ అధ్యక్షులు సత్యవరప్రసాద్ ఆద్వర్యంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గ సమీక్షా సమావేశం కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొనేందుకు మణుగూరు వచ్చిన ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు.వేల సంవత్సరాలు చదువుకు,సంపదకు,సామాజి క గౌరవానికి దూరం గా ఉన్న బహుజన జన జాతులన్ని ఐక్యంగా పోరాడి రాజకీయ అధికారాన్ని సాదించి తమ బానిసత్వాన్ని తామే తొలగించుకోవాలని అందుకు బహుజన్ సమాజ్ పార్టీ సరైన వేదిక అని దాన్ని బలపరచడానికి బిఎస్పీ లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా పార్టీలో చేరి న పండా పరంజ్యోతి,కొర్సా రవి లను కండువా కప్పి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి పీకా మల్లికార్జున్, జిల్లా ఇసి మెంబర్ పాక వెంకటేశ్వర్లు ,కొప్పెర మహేష్,పరాల గౌతమ్,..తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపివేయాలి




కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని, బస్టాండ్ ఏరియా ప్రాంతంలో ,రెండవ రోజు చేరుకున్న నిరాహార దీక్ష బస్టాండ్ సెంటర్ లో దాసరి సారథి మాదిగ , ఎం ఈ ఎఫ్. జిల్లా ఇంచార్జ్ ,తెన్నేటి పవన్ కుమార్ మాదిగ,విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ. మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ చట్టం రాకముందే గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 పరీక్ష ఫలితాలను ప్రకటించడానికి నిలిపివేయాలి డిమాండ్ చేస్తూ ఎస్సీ చట్టం వచ్చేంతవరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు నిమకాలు చేయకూడదని డిమాండ్ చేస్తూ ఏం రేవంత్ రెడ్డి గారు నిండు శాసనసభలో మాదిగలకి ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేస్తున్నాం,మరియు జి శీను మాదిగ కిరణ్ చర్మకారుల సీనియర్ నాయకులు దాసరి సంజీవి మాదిగ ,అక్రమ్ రాజేష్, అవినాష్ మాదిగ,బాబు మాదిగ, ఏ కుర్తి రాజు మాదిగ ,గనమల లాల్, భూక్య సుశీల ,లక్ష్మి,గోపి మాదిగ, ప్రొఫెసర్ తెన్నేటి పవన్ కుమార్ మాదిగ ,పొన్నగంటి రాజు మాదిగ, దీక్ష విరమించినారు తదితరులు పాల్గొన్నారు,

## ఈ ఆర్థిక సంవత్సర ముగింపులోగా ప్రాధాన్యతా రంగ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

### భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 12 మార్చ్ (తెలంగాణా పత్రిక ) బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన 2024-25 ఆర్థిక సంవత్సర మూడవ త్రైమాసిక డిసిసి, డిఎల్ ఆర్సి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సంవత్సర ముగింపులోగా రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకుంటూ, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా, రైతులకు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఆదాయం పెంచే విధంగా వివిధ ప్రణాళికలతో జిల్లా యంత్రాంగం ముందుకు వెళ్తోందనీ, బ్యాంక్ అధికారులు అర్హత కలిగిన వారికి రుణాలు సకాలంలో ఇవ్వడం ద్వారా లక్ష్యాలు సాధించవచ్చు అన్నారు. వార్షిక ఋణ ప్రణాళిక కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు మొదలైనవాటిని సమీక్షించారు. రాబోవు 2025-26 ఆర్థిక సంవత్సరా నికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ పిఎల్పి%రి%ని సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక మరియు ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. దీని ఆధారంగా, జిల్లాలోని లీడ్ బ్యాంక్ వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ ని సిద్ధం చేస్తుంది. అనుబంధ కార్యకలాపాలు కోసం ?159.96 కోట్లు మరియు సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు కోసం ?847.80 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగ రుణాలు రంగాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం ?198.19 కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి ?4883.98 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసింది. ఈ కార్యక్రమంలో పి.డి.డి.ఆర్.డి. ఎ విద్యా చందన, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్, రిజర్వ్ బ్యాంక్ ఎల్.డి.ఓ. సాయి చరణ్ రెడ్డి, ఎల్డిఎం రామిరెడ్డి ,బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో

# బగ్గుమంటున్న కాంగ్రెస్ నేతల వర్గపోరు

### - కొమ్మాల జాతరే టార్గెట్ గా ఎంచుకున్న పార్టీ నేతలు.. - గీసుకొండలో పైచేయి కోసం నేతల తహతహ- సొంత మండలంలో కొండా..నియోజకవర్గంలో రేవూరి..







వరంగల్ జిల్లా మార్చి 12,తెలంగాణ పత్రిక: వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నేతల వర్గపోరు తారాస్థాయికి చేరుకుంటున్నది.గతలో పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలంలో మంత్రి కొండా సురేఖ వర్సెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మధ్య జరిగిన రచ్చ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్లడంతో గొడవ కాస్తా సద్దుమనిగింది.ఇటీవల గీసుకొండ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి కొండా సురేఖ అనుచరులు వీరగోని రాజ్ కుమార్ ,అల్లం మర్రెడ్డిలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయించిన విషయం మరోసారి వరంగల్ ఉమ్మడి జిల్లాలో సంచలనం సృష్టించింది.దీంతో పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య రాజకీయం కొండా వర్సెస్ రేవూరిగా మరల మొదలైంది. ఈ నేపథ్యంలో రేవూరి అసమ్మతి నాయకులంతా కొండ వైపుకు చేరడంతో ఇద్దరు నాయకుల మధ్య రచ్చ రచ్చ జరుగడం ఖాయమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మి నరసింహస్వామి జాతర ఈ నెల 14 నుండి 18 వరకు జరగనున్నది.ఐతే వరంగల్ జిల్లాలో కొమ్మాల జాతర అంటేనే రాజకీయ బల నిరూపణ చేసుకునే జాతరగా గత కొన్ని దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ.జాతర ప్రారంభం రోజు బండ్లు తిరుగుడు జాతర ప్రారంభం అవుతుంది.అక్కడే రాజకీయ పార్టీలు వారి వారి బలాబలాలు నిరూపించుకుంటారు. ఈ నేపథ్యంలో గీసుకొండ మండలంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్,భాజపా,ఇతర పార్టీల నుండి ప్రభ బండ్లు కట్టడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.కాగా అధికార పార్టీ ప్రతిపక్షాలకు మధ్య ఉండాల్సిన ప్రభబండ్ల పోరు అధికార పార్టీ మధ్యనే ఉంటుందడం వరంగల్ జిల్లాలో మరోసారి చర్చనీయాంశంగా మారింది.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభబండ్లు కట్టడానికి ఏర్పాట్లు ముమ్మరం అవుతుండడం ఒకవైపు కాగా మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ సొంత మండలం కావడం మరో వైపు వారి వర్గం నాయకులు భారీ ఏర్పాట్లతో ప్రభ బండ్ల ఏర్పాట్లు చేయడం ఇక్కడి ప్రజల్లో,పార్టీ శ్రేణుల్లో,అధికారుల్లో టెన్షన్ వాతావరణం నెలకొన్నది.కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక వేత్త బాలకిషోర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ ఆధ్వర్యంలో గీసుకొండ మండలంలోని మనుగొండ గ్రామం నుండి భారీ ఏర్పాట్లతో ప్రభ బండ్ల ఏర్పాట్లు చేయడం పట్ల సంచలనం సృష్టించనున్నట్లు సమాచారం.కాగా ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక వేత్త అల్లం బాలకిషోర్ రెడ్డి గీసుకొండ మండలంతో పాటు ఆత్మకూరు మండలంలో గత రెండ సంవత్సరాలుగా పలువురు నిరుపేదలు, అభాగ్యులకు ఆర్థిక సహాయాలు, విరాళాలు అందించి ప్రజల నుండి మన్ననలు పొందారు.కొమ్మాల జాతరలో మొదటి రోజు ప్రభబండ్ల ప్రదర్శనలు నిర్వహించేందుకు గాను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ అల్లం బాలకిషోర్ రెడ్డి గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రభబండ్ల ఏర్పాట్ల పరిశీలనకు మండలంలోని మనుగొండ గ్రామం నుండి మండల కేంద్రం మీదుగా కొమ్మాల స్టేజి వరకు భారీ ఎత్తున బుల్లెట్ బైక్స్, కాన్వాయ్ ను,కారు వాహనాల ప్రదర్శన ర్యాలీ చేపట్టి ప్రభ బండ్ల పనులను పరిశీలించారు.దీంతో గీసుకొండ మండలంలోని కొండా వర్సెస్ రేవూరి వర్గం మధ్య వర్గపోరు బగ్గుమంటుందని దీంతో మరోసారి కాంగ్రెస్ పార్టీ రాజకీయ వేడి తారాస్థాయికి చేరుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నెల 14 న జరుగనున్న ప్రభబండ్ల బల నిరూపణ ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో అనేది పార్టీ శ్రేణుల్లో టెన్షన్ వాతావరణం నెలకొన్నది.

## ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యం కల్పించాలి

### బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని హేమచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని.ఎర్రటి ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించి,వారి ప్రాణాలను కాపాడాలని బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలి ప్రదేశాన్ని ఆయన బుధవారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువైతున్న సందర్భంగా అధికారులు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ , మజ్జిగ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మార్చి నెలలోనే ఎండలో పనిచేసేందుకు కూలీలు ఇబ్బంది పడుతూ ఎండ దెబ్బకు గురవుతున్నారన్నారు. అదే ఏప్రిల్ , మే నెలలో విపరీతమైన ఎండలు పెరిగే అవకాశం ఉన్నందున పరిస్థితులు మరింత దయనీయంగా మారే అవకాశ ఉండడంతో తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాడ్ చేశారు . కూలీలకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వేతనం కూలీగా రావడం లేదని, ప్రభుత్వం షెడ్యూల్ రేటును రూ. 300 లు క్యూబిక్? మీటర్ కి ఇచ్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీలకు అందాల్సిన అలివేన్సులు అందేలాగాచర్యలు చూసుకోవాలని అధికారులను కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ కూలీలకు వేతనాలు పెంచారన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతి ఫలాలు ప్రజలకు చేరవేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ఆరోపించారు.బిజెపి సీనియర్ నాయకులు గుమలాపురం సత్యనారాయణ, రావుల రమాదేవి, రమేష్, మీనా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక " మానవత్వాన్ని చాటుకుందాం"అనే కథనానికి స్పందించిన దాతలు

### - సుమారు 20 వేల రూపాయల వరకు అందించిన దాతలు.

### - తెలంగాణ పత్రిక యాజమాన్యానికి రుణపడి ఉంటాం అన్న చిన్నారి లాస్య.

పినపాక, మార్చి 12(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్య అనే చిన్నారిపై తెలంగాణ పత్రిక ప్రచురించిన కథనానికి దాతలు అనేకమంది స్పందించి తమ వంతు సహకారాన్ని ఆ బాలికకు అందించారు. కొంతమంది దాతలు ఆర్థిక సహకారాన్ని అందించగా, మరి కొంతమంది దాతలు ఆ పాప చదువు బాధ్యతను తామే తీసుకుంటామని ముందుకు రావడం ఆ కుటుంబాన్ని ఎంతో ఆనందపరిచింది. నేటి సమాజంలో స్వార్థపూరితమైన జీవితాలను గడిపే కుటుంబాలు, ఎదుటి వారి క్షేమాన్ని కోరుకునే నాథుడే కరువైన ఈ లోకంలో తెలంగాణ పత్రికలో ప్రచురితమైన " మానవత్వాన్ని చాటుకుందాం మంచి ఆలోచనతో స్వాగతిద్దాం" అనే కథనానికి స్పందించిన భార్గవ ఆటోమొబైల్స్ అధినేత వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పాప తండ్రి దశదినకర్మలకు ఐదు వేల రూపాయలు,పినపాక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి దుర్గాభవాని 2000 రూపాయలు, ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త కర్నే రవి తెలంగాణ పత్రిక విలేఖరి తో మాట్లాడుతూ పాపకు సంబంధించి పదవ తరగతి వరకు చదువు బాధ్యతను నేను తీసుకుంటానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. అంతేకాకుండా



తెలంగాణ పత్రిక

www.telanganapatrika.in

11 Mar 2025 - Page 21

మానవత్వం చాటుకుందాం- మంచి ఆలోచన స్వాగతిద్దాం

మీ వంతు సహాయం అందించండి-తల్లిదండ్రులను తోబుట్టువులను కోల్పోయి

ఒంటరిగా మిగిలిన పాపకి సహాయం అందిద్దాం

పినపాక,, మార్చి 10(తెలంగాణ పత్రిక) పినపాక మండలం. సీతారాంపురం పంచాయితీ బొమ్మరాజు పల్లి గ్రామం లో తండ్రి- కొమరం బాలకృష్ణ తల్లి- కొమరం లలిత అక్క- జోష్న శ్రీ కొమరం లాస్య శ్రీ తల్లి కొమరం లలిత అనారోగ్య%శీ% కారణంగా 5 సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది. ఒకటవ సంవత్సరం తరువాత కొమరం జోష్న శ్రీ 10వ తరగతి చదువుతుండగా అనారోగ్యం కారణంగా కొమరం జోష్న శ్రీ చనిపోవడం జరిగింది. 06-03-2025 గురువారం కొమరం లాస్య శ్రీ తండ్రి న కొమరం బాలకృష్ణ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.తన తండ్రికొమరం బాలకృష్ణ కర్మకాండలు చేయ డానికి తన దగ్గర డబ్బులు లేవు. కొమరం లాస్య శ్రీ తాత కొమరం పొట్టయ్య 75 సంవత్సరాలు. అమ్మమ్మ కొమరం ఆదిలక్ష్మి 65 సంవత్స రాలు కొమరం లాస్య శ్రీ తాతయ్య అమ్మమ్మ ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. తన తండ్రి కొమరంబాలకృష్ణ పెద్దకర్మ 17-03-20 25 తేదీన జరపడం జరుగుతుంది. ఎవరైనా దాతలు ఉంటే సహాయం చేయగలరని కోరుకుంటున్నాను.కొమరంశంకర్ ఫోన్ పే 9505294995

గుండాల, పినపాక మండలాల నుంచి అనేకమంది దాతలు తమకు తోచిన సహాయాన్ని ఆర్థిక రూపంలో అందించడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.తన తండ్రి దశదిన కర్మలకు దాతలు స్పందించి సహాయం చేయడానికి ముందుకు రావాలని వేడుకుంటుంది.


## ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి అమలు చేసేంతవరకు ఉద్యోగ నోటిఫికేషన్లు మరియు భర్తీలను నిలిపివేయాలి

### దీక్షలో పాల్గొన్న. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు. కొత్తపల్లి సోమయ్య మాదిగ



కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల మండల కేంద్రంలోని.ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గంగపురి శ్రీను గారి ఆధ్వర్యంలో పాల్వంచ ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ప్రారంభించిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ కాటూరి సంజీవరావు న్యాయవాది పూలమాలలు వేసి ప్రారంభించడం జరిగినది. ఈ యొక్క శిబిరంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వంగూరి రామ్మూర్తి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దాసరి యాకయ్య మాదిగ , మరియు చీకటి కేశవరావు మాదిగ , లంజపల్లి వసంత్ మాదిగ , సంగపంగా దుర్గారావు మాదిగ , కోట వెంకటేశ్వర్లు మాదిగ , గట్టి గుండె వెంకటరత్నం మాదిగ , సంగపంగా గణేష్ మాదిగ , డి.రాజు మాదిగ గ, చర్ల నాగరాజు మాదిగ , కంచర్ల వెంకన్న మాదిగ, తదితరులు పాల్గొని దీక్ష కు సంఘీభావం తెలిపినారు.

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సి సి ఎల్ ) కొత్తగూడెం - కార్పొరేట్ ప్రాంతాలకు ప్యానల్ అడ్వకేట్‌గా.వెల్లంకి వెంకటేశ్వరరావు నియామకం



కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎస్ సి సి ఎల్ ) దేశంలోని అతిపెద్ద కోల్ మైనింగ్ సంస్థల్లో ఒకటిగా, తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తోంది. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న ఈ ప్రఖ్యాత సంస్థ నూతనంగా కొత్తగూడెం కార్పొరేట్ ప్రాంతాలకు ప్యానల్ అడ్వకేట్‌గా వెల్లంకి వెంకటేశ్వరరావు ని నియమించడం గర్వకారణం. వెల్లంకి వెంకటేశ్వరరావు కొత్తగూడెం రామచంద్ర ఆర్ట్స్ % డ% సైన్స్ కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం లో న్యాయ విద్య అభ్యసించారు. 1992లో కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లో అడ్వకేట్‌గా నమోదు అయ్యారు. న్యాయ రంగంలో ఆయనకు విస్తృత అనుభవం ఉండటంతో, సింగరేణి సంస్థకు న్యాయ పరంగా విశిష్ట సేవలు అందించేందుకు ఈ నియామకం ఎంతో మైలురాయిగా నిలవనుంది. సింగరేణి సీ%డ%ఎండి డాక్టర్ బలరాం నాయక్ కి మరియు సింగరేణి సమస్త డైరెక్టర్స్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వెల్లంకి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా వెల్లంకి వెంకటేశ్వరరావు నియామకాన్ని హర్షించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు , వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభినందనలలో టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి, సీనియర్ న్యాయవాదులు బాబురావు, విజయకుమార్, పురుషోత్తం, జీవికే మనోహర్, జీవీ ప్రసాద్, కె. పుల్లయ్య, గణేష్ బాబు, ఉదయ భాస్కర్, కోటం రాజు, బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, మనుబోతుల సత్యనారాయణ, పోసాని రాధాకృష్ణ, వీ.వి. సుధాకర్, వై.వి. రామారావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# బడ్జెట్ సమావేశాలా!కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా!

### - కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గ పరిధిలోని. కొత్తగూడెం టౌన్ నందు. ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ప్రసంగం బడ్జెట్ సమావేశాలా..!? లేక కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!? అన్న అనుమానం కలుగుతోందని, అమలు కానీ హామీలను గవర్నర్ ఎంతో అందంగా వివరించారని, ఏడాదిలో 55వేల ఉద్యోగాలు, దావోస్ పర్యటనలో పెట్టుబడులు అంతా బోగస్ అని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మభ్యపెడుతున్నారని, గవర్నర్ హొదాను కాంగ్రెస్ ప్రభుత్వం దిగజార్చిందని, గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం చెందిందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. బుధవారం నుంచి ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గవర్నర్ బడ్జెట్ ప్రసంగంలో కొత్త విషయాలేవీ లేవని, మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలే చెప్పించారని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో కాలయాపన తప్ప హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 55వేల ఉద్యోగాలు ఇచ్చిందని గవర్నర్ మాట్లాడారని, సింగరేణిలో సైతం ఉద్యోగాలు కల్పించామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేయడం కాదని,20సంవత్సరాలు వెనకకు పోతున్నాం అని ఏడాదిన్న కాలంలోనే ప్రజల వ్యతిరేకతను ఇంత మొత్తంలో కూడబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ తరం లో ఉన్న వారు కలలో కూడా కాంగ్రెస్ కు ఓటు వేయరు అని వాస్తవాలు మాట్లాడాల్సిన గవర్నర్ చేత కాంగ్రెస్ కరపత్రం చదివించటం విడ్డూరంగా ఉందని, ప్రజల కష్టాలు,వారి కన్నీళ్లు కనిపించకపోవడం బాధాకరమన్నారు.

## పిల్లల అనాథ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



కొత్తగూడెం ఆర్సి మార్చి 12 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లావినాయకపురం, అశ్వరావుపేట మండలంలో ఉన్న అనాథ పిల్లల ఆశ్రమాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన అనాథ పిల్లలకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాథ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాథ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. రిజిస్టర్స్ సరిగా ఉండకపోవడం ఆశ్రమం పరిసరాలు సౌచాలయాలు సరిగా లేకపోవడం పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ధనుష్కోటి పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, మార్చ్ 12.చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామనికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సిసి రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి. 14 లక్షల విలువైన సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆది శ్రీనివాస్ అహర్నిశలు శ్రమిస్తున్న తీరుపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ ఏ ఎంసి డైరెక్టర్ కరీమ్, మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు మంజుల, బాణాల లక్ష్మా రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్, పోతుగంటి రఘుపతి,పోతుగంటి రంజిత్,



చిగుర్ల మల్లేశం, చిగుర్ల నాగేష్,భూమాండ్ల కొమురయ్య, మ్యాదరి లచ్చయ్య, పుల్లూరి జెలందర్, భూమాండ్ల మధు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశ పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది...


బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,12) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈనెల 16వ తేదీన ఆదివారం రోజున సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వాగుఒడ్డు సమీపాన అంబా భవాని ఫంక్షన్ హాల్ లో ఉదయం 11:30 నిమిషాలకు సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి సిపిఐఎంపార్టీ (భారత కమ్యూనిస్టు పార్టీ),తెలంగాణ రాష్ట్ర రథసారథి కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ,విచ్చేస్తున్న సందర్భంలో ఈ జిల్లాలో ఉన్న కార్మికులు, కర్షకులు, మహిళా బీడీ కార్మికులు, ఉపాధిహామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, హమాలి, భవనిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ పక్షాన కార్మిక



వర్గాలకు పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, రామంచ అశోక్, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 12 కథలాపూర్ మండలం తక్కలపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు బుధా గురువారాలు స్వామివారి పల్లికి పై ఊరేగింపు శుక్రవారం జాతర మహోత్సవాలు శనివారం వేకువ జామున స్వామివారి రథోత్సవం నిర్వహిస్తామన్నారు భక్తులకు సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు



# వేములవాడ: 30% నిధులను కేటాయించాలి: రంజిత్

వేములవాడ మార్చి 12 తెలంగాణ దినపత్రిక రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30% నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంగూరి రంజిత్ అన్నారు. వేములవాడ మండలం అగ్రహారం కాలేజీ ముందు విద్యార్థులతో నిరసన చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడారు. నూతన విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.




# తైబజార్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం

రాయికల్ మార్చి 12(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలో రోడ్ల పైన చిన్నచిన్న వ్యాపారం కూరగాయలు ,పండ్లు వివిధ రకాల వస్తువులను పెట్టుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండనక ,వాననక దానిపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, వ్యాపారులు జీవన సాగిస్తున్నారు. తై బజార్ అనేది విరిపై ఇబ్బందుల గురిచేసి డబ్బులు వసూలను, తై బజార్ రద్దు చేయాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొయ్యడి మహిపాల్ రెడ్డి, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, బత్తిని భూమయ్య , షాకీర్,



కడకుంట్ల నరేష్, బత్తిని నాగరాజ్, భూక్య రాకేష్ నాయక్, బొమ్మ కంటే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బిజెపి పట్టణ కమిటీ...



వేములవాడ,మార్చి,12, తెలంగాణ పత్రిక. వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈరోజు కమిటీ వేయడం జరిగింది ,, ప్రధాన కార్యదర్శి గా అక్కపల్లి వివేక్ రెడ్డి,, ఉపాధ్యక్షులుగా కటుకం శ్రీనివాస్, అన్నం నరసయ్య ,కోశాధికారిగా పోత్తూరి వెంకటేష్, కమిటీ సభ్యురాలుగా సామల శివాని గారు,, మరియు మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వెల్ది రాధిక,, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా గడ్డమీది శ్రీనివాస్,, యువ మోర్చా పట్టణ అధ్యక్షునిగా కీసరి యశ్వంత్ నియమిస్తూ



పట్టణ అధ్యక్షులు నియామక పత్రాలను అందజేయడం జరిగింది వీరి పదవులు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేశారు ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని కమిటీ సభ్యులను ఆదేశించడం జరిగింది. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలియజేశారు పార్టీ క్రమశిక్షణలో అందరూ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునీయడం జరిగిందీ.

# బిజెపి జిల్లా అధ్యక్షులు గోపిని కలసిన పాడి రైతులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 12రాజన్న సిరిసిల్ల జిల్లా డైరీ రైతులు బుధవారం రోజున పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ప్రస్తుత పరిస్థితులలో డైరీలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఈరోజు జిల్లా పాడి రైతులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపిని కలవడం జరిగింది అని తెలిపారు డైరీ రైతులం అందరం కలిసి డైరీ సమస్యను వివరించామని దానికి సానుకూలంగా స్పందించిన గోపి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అవసరమైతే డైరీ సమస్య తీర్చడానికి పోరాడడానికి మీ ముందు నడవడానికి నేను సిద్ధంగా ఉ ంటానని భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాడి రైతులు చేకూటి రాజు యాదవ్ రాగుల లక్ష్మణ్ గౌడ్ బాల్ రెడ్డి



సుదర్శన్ కిరణ్ శివారెడ్డి మహేష్ ప్రసాద్ రెడ్డి స్వామి నరేష్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ 24 గంటల్లో 19 ఆపరేషన్లు





వేములవాడ,మార్చి,12, తెలంగాణ పత్రిక. వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో 24 గంటల్లో వివిధ రకాల 19 ఆపరేషన్లు జరిగాయి. ఇందులో 11 మంది గర్భిణీలు డెలివరీలు అయ్యారు. ఇందులో ఆరుగురు ఆపరేషన్లు ఐదుగురు సాధారణ కాన్పులు జరగడం అయినది. ఇద్దరికీ గర్భసంచికి సంబంధించిన వ్యాధుల వల్ల గర్భసంచినీ తొలగించడం జరిగినది. ముగ్గురికి కంటి ఆపరేషన్లు, ఇంకో నలుగురికి జనరల్ సర్జరీలు చేయడం జరిగినది. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్టుల సేవలు అందుబాటులో ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాలను సద్వినియోగ పర్చుకోవాలని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఆసుపత్రిలో రేడియాలజీ విభాగంలో ఎక్రేలు, స్కానింగ్, ఈసీజీ చేస్తున్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు జరుగుతున్నాయి. చిన్నపిల్లల విభాగానికి సంబంధించిన ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నారు. గైనకాలజీ భాగంలో ముగ్గురు మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రొఫెసర్లు తమ సేవలను అందిస్తున్నారు. జనరల్ సర్జరీలో ఇద్దరు వైద్యులు ఆపరేషన్లు 24 గంటలు చేస్తున్నారు. ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్ 24 గంటలు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్నారు. మోకాలి మార్పిడి ఆపరేషన్లు అవసరమైన వాళ్ళు డాక్టర్ అనిల్ ని సంప్రదించగలరు. జనరల్ ఫిజీషియన్ విభాగంలో ఇద్దరు డాక్టర్లు తమ సేవలను 24 గంటలు అందిస్తున్నారు. కంటి విభాగంలో డాక్టర్ రత్నమాల తమ సేవలను అందించుచున్నారు. రేడియాలజీ విభాగంలో సీనియర్ వైద్యులు డాక్టర్ రవీందర్ అవసరమైన రోగులకి స్కానింగ్ చేయుచున్నారు. వేములవాడ పరిసర ప్రాంత ప్రజలు ఎటువంటి మన ఆరోగ్యం గురైన వాళ్లు ప్రాంతి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్యను కలిసి వైద్య సేవలు ఉచితంగా పొందాలని తెలియజేస్తున్నాం. ఆస్పత్రిలో రోగులకి ఎటువంటి అసౌకర్యం కలిగిన సూపరిండెంట్నీ సంప్రదించి తమ సమస్యలు పరిష్కరించుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

# పిరమిడ్ కట్టడాన్ని కూల్చివేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం...

రాయికల్ మార్చి 12(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో నిర్మిస్తున్న అక్రమ పిరమిడ్ కట్టడాన్ని కూల్చివేయాలని,గ్రామ శివారులో ఓ గుడిసె లో చేస్తున్న అన్యమత ప్రచారాన్ని నిలిపివేయాలని కోరుతూ హిందూ చైతన్య వేదిక, ఆలయాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వేణుకు వినతిపత్రం సమర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిరమిడ్ ముసుగులో హిందూ సాంప్రదాయాలు,ఆచార వ్యవహారాలకు భిన్నంగా అన్యమత ప్రచారం చేస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా విగ్రహారాధన చేయకూడదని, కుటుంబంలో ఎవరైనా వ్యక్తులు మరణిస్తే పితృ కర్మలు సైతం మానివేయాలని,అన్యమతస్తులు మత మార్పిడిలు ప్రోత్సహించడం వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక,ఆలయాల పరిరక్షణ కమిటీ సభ్యులు క్యాషనూరి మఠం జగదీశ్వర్,బూస గంగ



మల్లయ్య,సద్ది మహిపాల్,బేతి సత్యనారాయణ, దేశ వేని శ్రీనివాస్,శివనీతి కిష్టయ్య, పాలడుగు లింగారెడ్డి,రామన్న ,కొల్ల కృష్ణారెడ్డి,వట్టిమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల క్రికెట్ సీజన్ 4 టోర్నమెంట్ ప్రారంభం...

రాయికల్ మార్చి 12 (తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఇటిక్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల క్రికెట్ సీజన్ 4 టోర్నమెంట్ మాజీ ఎంపీపీ కాటి పెల్లి గంగారెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, టోర్నమెంటుకు సహకరించిన దాతలు అందరికీ మరియు ఈ టోర్నమెంట్ కు విన్నర్ రన్నర్ కు దాతలుగా నిలిచిన కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి లు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు దాతలుగా వేల్పుల లక్ష్మణ్, హరీష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు ,అభినందనలు తెలిపారు... ఈ కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో చైర్మన్ కాటిపల్లి నారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, కల్లెడ వేణు, ఆర్గనైజర్లుగా గోపిడి రాజు, జావుడం రాకేష్, మంత్రి వినయ్,



పెండం చంద్రశేఖర్, మరియు రాయికల్ మండల క్రికెట్ టీమ్స్, యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీ మైక్ తో తగ్గిన కోతుల, పక్షుల బెడద

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 12.కరీంనగర్ జిల్లా చొప్పదండికి చెందిన రాజన్నల తిరుపతి అనే రైతు బ్యాటరీ మైక్ పంట చేనులో అమర్చి తన పంటను కాపాడుకుంటున్నాడు. మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా.. కోతుల గుంపు, పక్షులు వచ్చి పాడు చేసేవి. చేతికందే దశలో పంట దెబ్బతింటుందనే ఉ ద్దేశంతో బ్యాటరీతో కూడిన మైక్ చేనులోని ఒక చెట్టుకు కట్టాడు. మైక్ లో కుక్కల అరుపులు రికార్డు చేసి ఉదయం నాలుగు గంటలు, సాయంత్రం నాలుగుగంటలు వినిపించేలా చేయడంతో కోతులు, పక్షుల బెడద తగ్గిందని రైతు తెలిపాడు.



## ప్రమాదవశత్తు వ్యక్తి మృతి...



వెల్గటూర్ మార్చి 12(తెలంగాణ పత్రిక ) వెల్గటూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సంగ శ్రీనివాస్ 46 సం "రాలు,అనునతనతడు సాయంత్రం 5:30 గంటలకు ఇంటి నుండి గ్రామశివారులో ఉన్న పొలానికి కెనాల్ ద్వారా నీళ్లు పెట్టుటకు తన యొక్క బైక్ పై వెళ్ళినాడు, తిరిగి రాత్రి అందదా 09:30 గంటలకు ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో కొండాపూర్ గ్రామశివారులో తొండం ఏరియాలో రోడ్డు పై బైక్ కు అడవి పందుల గుంపు వచ్చి తాగులగా ప్రమాదావాషత్తు మృతుడు రోడ్డు పై బోర్ల బొక్కల పడగ తలకు, ఇతర చోట్ల రక్త గాయాలు అయ్యి, ముక్కులోనుండి చెవుల్లో నుండి రక్తం కారి అక్కడికక్కడే చనిపోయినాడు అని , మృతుని కొడుకు సంగ విష్ణువర్ధన్ ఇచ్చిన పిర్యాదు పై స్థానిక ఎస్. ఐ. ఉమసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చొప్పదండి పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ

### - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్.

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 12.కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐ.పి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.









## పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్న రెవెన్యూ అధికారులు...



రాయికల్ మార్చి 12 (తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలము రామాజీపేట్ గ్రామం లో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నిలువచేసిన దాదాపు 24బస్తాలు 12 క్వింటాల్ పీడీఎస్ బియ్యం పట్టుకుని స్థానిక డీలర్ కు అప్పగించారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై డిటి వరప్రసాద్, ఎఫ్ .ఐ రాజేంద్ర ప్రసాద్ ,ఆర్ .ఐ పద్మయ ఉన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయం, పీ.హెచ్.సీ, టీ.జీ.ఆర్.ఎస్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ







### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
### - అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి
### - పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
### - విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

తంగళ్లపల్లి, మార్చి 12(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పిలుపు నిచ్చారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రజాపాలన కౌంటర్ ను పరిశీలించి, ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ ఫైబర్ సర్వర్ రూం ను పరిశీలించి, మండలంలో ఇంటి, ఇతర పన్నుల వసూలు పై ఆరా తీశారు. మండలంలో భూముల క్రమబద్ధీకరణకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? వాటి లో ఎన్ని అప్రూవ్ అయ్యాయని ఎంపీడీఓ లక్ష్మీనారాయణను ఆరా తీయగా, మొత్తం 2893 దరఖాస్తులు అప్రూవ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కలిపించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులకు పిలుపు ఇచ్చారు. ప్రతి దరఖాస్తుదారుడికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నేరుగా.. వారు అందుబాటులో లేకపోతే ఫోన్ ద్వారా సంప్రదించాలని అధికారులు, సిబ్బంది సూచించారు.ఇంటి, ఇతర పన్నులను సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ మీర్జా తదితరులు పాల్గొన్నారు.పరిసరాలు శుభ్రంగా ఉండాలితంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ,ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. మందులు ఇచ్చే గది, ల్యాబ్ తనిఖీ చేసి, మందులు, వ్యాక్సిన్ ల పై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్యురాలు చంద్రికా రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని టీజీఆర్ఎస్ (గర్ల్స్) విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు రాగి జావ ఇస్తుండగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాధను ఆరా తీయగా, బగార అన్నం, ఆలు గడ్డ కూర, టమాటా, ఉడికించిన గుడ్డు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.

## ఈ నెల 16న కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 12:కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం ఈనెల 16వ తేదీ ఆదివారం రోజున కరీంనగర్ లోని కలెక్టరేట్ ఎదురు గా వున్నా రెవెన్యూ గార్డెన్ లో ఉదయం 11 గంటలకు కలదని, ఈ సమావేశం కు కరీంనగర్ జగిత్యాల్ మధురానగర్ (గంగాధర ఎక్స్ రోడ్) లోని గౌరవ సభ్యులందరూ హాజరై బ్యాంక్ అభివృద్ధికి మీ సలహా సూచనలు ఇచ్చి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడలని కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి కోరారు.

# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు...

### - ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వేములవాడ, మార్చి ,12, తెలంగాణ పత్రిక.వేములవాడ బుధవారం మహాలక్ష్మి వీధి, గుమ్మి పుల్లయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశం దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, జాతీయ సమితి సభ్యులు భోయిని అశోక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జేరుపోతుల కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, ఇడుగురాళ్ల భూమేశ్వర్, నరేష్ ,దుర్గం రాజేందర్, శేఖర్, నరసయ్య తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్.మాట్లాడుతూ నేటికి, హెూటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారుకులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ,పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. జనాభా ప్రతిపాదికంగా దళితులకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయింపులు జరగాలని ఆయన కోరారు. సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయాలని ఆయన డిమాండ్. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్ బిల్లు కోసం కొరకు ఈ సమావేశంలో చర్చించి చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లా వైద్య అధికారి రజిత ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ




ముస్తాబాద్ మార్చ్ 12 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై మండల వైద్యాధికారిని డాక్టర్ గీతాంజలి వైద్య సిబ్బందితో సమీక్షించినారు. ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలు సాధించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ కొలువుపై గురి సాధించుకున్న యువకుడు

### - రాష్ట్రస్థాయిలో 235వ ర్యాంకుతో గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపికైన సంతోష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 12 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మెతుకు కళావతి రాములు వీరిది సాధారణ వ్యవసాయ కుటుంబం వీరికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు మెతుకు సంతోష్ మంగళవారం టీజీ పీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో 235 ర్యాంక్ సాధించాడు సర్కారీ కొలువులపైనే గురివేసి నెరవేర్చుకున్నాడు మల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన సంతోష్ అనంతరం ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల జూనియర్ కాలేజీలో ఇంటర్, గాయత్రి డిగ్రీ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశాడు చిన్నప్పటి నుండి ప్రభుత్వ కొలువు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న సంతోష్ పీజీ తర్వాత మొక్కవోని దీక్షతో సాధన చేసి పోటీ పరీక్షలకుసన్నద్ధమవ్వాలని నిర్ణయించుకున్నడు పోటీ పరీక్షలకు శిక్షణ నిచ్చే సంస్థలో చేరి అక్కడి నుంచి విరామం లేకుండా పట్టుదలతో చదివాడు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో అనేక ఒడిదుడుకులు సమస్యలు వచ్చినప్పటికీ మొక్కవోని దీక్షతో ముందుకు సాగాడు. ప్రభుత్వ ఉద్యోగ వేటలో నిమగ్నమైన సంతోష్ ,ఒకటి రెండు కాదు ఏకంగా వరుసగా నాలుగు ప్రభుత్వ కొలువులు సాధించి ఔరా అనిపించాడు. వరుసగా సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గా, ఎక్సైజ్ కానిస్టేబుల్, గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించాడు. సింగరేణి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే సమయంలో గ్రూప్ 4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం రావడంతో, సింగరేణి జూనియర్ అసిస్టెంట్ రిజైన్ చేసి, సిరిసిల్లలోని ట్రెజరీ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా చేరి, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విడుదలైన గ్రూప్ 2 ఉద్యోగ నియామకాల్లో రాష్ట్రస్థాయి 235 ర్యాంకుతో గ్రూప్ 2 ఉద్యోగానికీ ఎంపికయ్యాడు.ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించడంతో పలువురు కి సంతోష్ ఆదర్శంగా నిలవడంతో స్థానికులు అతన్ని అభినందిస్తూ కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని దానికి నిదర్శనమే సంతోష్ అని కొనియాడుతున్నారు



## కరాటే లో విద్యార్థుల ప్రతిభ



గంగాధర (తెలంగాణ పత్రిక మార్చి 12)గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శ్రీ సరస్వతి హై స్కూల్ 70 మంది విద్యార్థులు కరాటే ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్లు వివిధ రకాల బెల్టులు సాధించారు ఓకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు బుధవారం రోజున స్థానిక ఫంక్షన్ హాల్ కరాటే లోని వివిధ పరీక్షలను చీఫ్ ఎగ్జామినర్ కే,వసంత్ కుమార్ నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గంగాధర్ ఎస్సై నరేందర్ రెడ్డి బెల్టులు ప్రశంసా పత్రాలు అందిస్తూ విద్యార్థులను అభినందిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చదువుతోపాటు శారీరక దృఢత్వం తప్పక ఉండాలని దానికి కరాటే చాలా అవసరమని అమ్మాయిలు ఆత్మరక్షణకై తప్పకుండా కరాటే లాంటి యుద్ధ విద్యలు నేర్చుకోవాలని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని చెప్పారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్ ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవి కరాటే శిక్షకుడు పి శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సారగమ్మ విగ్రహం ప్రతిష్టాపన...



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 12) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామ బొడ్రాయి వద్ద సారగమ్మ విగ్రహము ప్రతిష్టాపన చేయడం జరుగుతుంది కొత్త విగ్రహం ఏర్పాటుకు అయ్యే ఖర్చు రెడ్డి సంఘం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## పాత బంగ్లాకు కొత్త నిర్మాణ అనుమతులు





మార్చ్ 12(తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండా మూడు అంతస్తుల భవనం నిర్మించారని దీనికి ఈ నెల మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారని చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు జిల్లా కలెక్టర్ కు బుధవారం ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు. ధర్మపురి రోడ్డులో 1వార్డులో సర్వే నెం. 62 లో ఏనుగుల రాజమల్లయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మునిసిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే 10సంవత్సరాల క్రితమే మూడు అంతస్తుల భవనాన్ని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించారని పేర్కొన్నారు. ఆనాటి నుంచి ఈ మూడు అంతస్తులో కుటుంబాలు, దుకాణాలు నడుస్తున్నాయని, ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల మార్చి 1 న నూతన భవన నిర్మాణ అనుమతులను జగిత్యాల మున్సిపల్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి, రోడ్డును ఆక్రమించిన రాజమల్లయ్య పై అవినీతి కి పాల్పడిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు.

# తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 30% నిధులు నియమించాలి..

**- తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించాలి**

**- ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ డిమాండ్**




సిరిసిల్ల, మార్చి 12,( తెలంగాణ పత్రిక) రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 30% నిధులు కేటాయించడంతో పాటు, విద్యాశాఖ మంత్రిని నియమించాల్సిన అవసరం ఉంది అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. సుభాష్ నగర్ లోని కార్మిక భవన్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమలు,భవిషత్తు కార్యాచరణపై చర్చించిన అనంతరం ఈ సందర్భంగా మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తైనా, ఇప్పటికీ విద్యా రంగ సమస్యలు పరిష్కారం కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానాలను కొనసాగిస్తూ, విద్యా రంగ సమస్యలను నిర్లక్ష్యం చేయడం నిరాశను కలిగిస్తోందన్నారు. శోభాయమానంగా మారిన విద్యా కమిటీలు ప్రభుత్వం నియమించే విద్యా కమిషన్లు, ఇతర కమిటీలు కేవలం షోకేస్‌లుగా మారాయని మండిపడ్డారు. విద్యా రంగంలో నాణ్యతను పెంపొందించేందుకు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు. విద్యా రంగానికి ప్రొఫెసర్ కొఠారి కమిషన్ సూచించిన విధంగా, కనీసం 20% నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలి. ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి సక్రమంగా నిధులు వెచ్చించకుండా, వాటిని ప్రైవేటీకరణ వైపు నడిపే ప్రయత్నాలు విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలాన్నారు. విద్యా రంగ సమస్యలు మరింత తీవ్రతరం కాకుండా ఉండాలంటే, విద్యాశాఖ మంత్రిని నియమించాలి. గత 15 నెలలుగా తెలంగాణకు విద్యాశాఖ మంత్రే లేకుండా ఉండటం విచారకరం. ఇది విద్యా రంగంలో పాలనాపరమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. మంత్రిని నియమించడం ద్వారా విద్యా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత దృష్టి సారించగలుగుతుందని అభిప్రాయపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికారిక గుర్తింపు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, అకాడమీలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఉన్నతాధికారులు పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి, విద్యార్థులను మోసం చేస్తున్న సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దశల వారీగా పోరాటం %-% విద్యార్థి సంఘాలతో ఐక్య ఉద్యమం. ఈ డిమాండ్లపై ఏఐఎస్ఎఫ్ పోరాటాన్ని దశల వారీగా కొనసాగించనుంది. ఇతర విద్యార్థి సంఘాలను ఐక్యపరిచి, విద్యా హక్కుల కోసం మరింత తీవ్రమైన ఉద్యమాన్ని చేపట్టనున్నట్టు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెండాల ఆదిత్య నాయకులు దొంతి అరుణ్ పాల్గొన్నారు

# వేములవాడలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చల్మెడ ఆసక్తికర వ్యాఖ్యలు

వేములవాడ, మార్చి, 12, తెలంగాణ పత్రిక. గత పదేళ్ళలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, గత 15నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృధి పనులను తెలపాలని. బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. ఈ మేరకు బుధవారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సాయంతో నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వాటి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చరిత్రలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై బి.ఆర్.ఎస్ పార్టీ అధికారం చేపట్టాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో జిల్లాలోని అప్పర్ మానేర్, మిడ్ మానేర్, లోయర్ మానర్ లను పునరుద్ధరించి ఒక్క ప్రాజెక్టు కింద లక్ష ఎకరాల నీరు అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 40కిలోమీటర్ల మానేర్, 27కిలో మీటర్ల మూలవాగులపై 24చెక్ డ్యాంలు కట్టి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు గుర్తు చేశారు. 2006లో ప్రారంభమైన మిడ్ మానేర్ ను కాంగ్రెస్ పార్టీ పెండింగ్ లో పెడితే కేసీఆర్ నాయకత్వంలో రూ. 1500కోట్ల పైచిలుకు నిధులతో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. తమపై అసత్య ప్రచారాలు మానుకొని నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి రంగంలోని కలికోట సూరమ్మ చెరువు, మల్కపేట రిజర్వాయర్, అప్పర్ మానేర్ ల పెండింగ్ పనుల్ని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, రాజన్న ఆలయ అభివృద్ధి చేయాలని, మిడ్ మానేర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లను కోరుతున్నట్లు తెలిపారు. చిల్లర రాజకీయాలు, బి.ఆర్.ఎస్ ను బదనం చేసే పనులు మానుకొని ప్రజల త్రాగునీరు, సాగునీటి సమస్యలు తీర్చితే తామే కాంగ్రెస్ నాయకులకు ఘనంగా సన్మానం చేస్తామని తేల్చి చెప్పారు. చెప్పిన పనులన్నీ కాగితాలకే పరిమితం చేయకుండా



పూర్తి చేసేలా శ్వేత పత్రం విడుదల చేయాలని, పనులన్నీ చేయకపోతే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల్లోకి వెళ్లి వారిలో చైతన్యం తీసుకువచ్చి ప్రశ్నించేలా చేస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్లో 30 శాతం నిధులు కెటాయించాలి...

**- ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిమచ్చ రమేష్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 12:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆద్వర్యంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా రంగానికి "30 శాతం" నిధులు కెటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగ ప్రాముఖ్యతను వివరించారు.సమాజం ముందుకు వెళ్ళాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం వుందని అన్నారు.ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ, విద్యారంగంలో చివరి స్థానంలో వుందని తెలిపారు. ప్రజా పాలకులమని అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలకుల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయోద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల నిలిపివేసి,మౌళిక సౌకర్యాలు పెంపొందించాలన్నారు.రానున్న బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కెటాయించి, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారావు వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి కేశ బోయిన రాము




యాదవ్, జిల్లా నాయకులు సురేష్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల సరిహద్దుల్లో భారీ బందోబస్తుతో కట్టడి చేసిన పోలీసులు



**- వేములవాడ రాజన్న దర్శనంకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు గట్టి బందోబస్తు**

%సిరిసిల్ల, మార్చి 12,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని బుధవారం రోజున హల్చల్ చేస్తున్న అఘోరీ రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు అయిన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామం వద్ద మరోసారి ప్రత్యక్షమైంది. అఘోరీ వేములవాడకు వస్తున్నట్లు సమాచారం




అందడంతో అప్రమత్తమైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు సిద్దిపేట నుండి సిరిసిల్ల వచ్చే రహదారి మధ్యలో జిల్లా సరిహద్దు ప్రాంతమైన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అఘోరీ సిద్దిపేట- సిరిసిల్ల మార్గంలోని జిల్లెల్ల వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు. సుమారు 50 మంది పోలీసులు సరిహద్దు జిల్లెల్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డుకోవడం పట్ల అఘోరీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అగ్నికి ఆహుతైన పశుగ్రాసం



రాయికల్ మార్చి 12 (తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని శివాలయం కు అతి సమీపంలో ఉన్న ఆవుల పోషణ నిమిత్తం దాతలు అందజేసిన పశుగ్రాసం ( గడ్డి కట్టలు) ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయిది.దాదాపు 50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది శివసేవకులుతెలిపారు .మరి ఇంత మంది దాతలు ముందుకు వచ్చి పశుగ్రాసాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు.వేసవికాలం సమీపిస్తున్న సమయంలో మరిన్ని అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు అగ్నిమాపక కేంద్రాని అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# 10 వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

## - అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 12 విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. సమయాభావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

# గట్టుబుత్కూర్ వర్క్ సైట్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



గంగాధర మార్చి 12 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టుబుత్కూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒరిస్సా రాష్ట్రం నుండి వలస వచ్చిన కూలీల పిల్లలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్క్ సైట్ పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేల సత్పతి బుధవారం సందర్శించారు. దాదాపుగా రెండు గంటలసేపు ఉల్లాసంగా వారితో గడిపారు. పిల్లలకు ఎలాంటి అవసరాలు వసతులు కావాలో వారి మాతృభాషలో అడిగి తెలుసుకొని అన్నిటిని సమకూరుస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆంగ్లము, గణితంలో ప్రాథమిక పట్టు వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులందరికీ బ్యాగులు షూలు ఇవ్వాలని డిఇఓ కి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ లు చేసి మందులు అందజేయాలని డెంటల్ చెకప్ లు చేయాలని పల్లె దవాఖాన డాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉన్నత పాఠశాలలోనీ ఆరవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయురాలిగా బోధన చేసారు. అనంతరం కిచెన్ గార్డెన్ ను సందర్శించి ప్రతి రోజు శుభ్రంగా ఉంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ జనార్దన్ రావు, ఎంపీడీవో, సత్య ప్రకాష్, ప్రభాకర్ రావు అశోక్ రెడ్డి, చంద్రకళ, డాక్టర్ శిరీష, ఉపాధ్యాయులు మరియు సిఆర్పి మధు పాల్గొన్నారు

# జిల్లా వైద్య అధికారి రజిత ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ



ముస్తాబాద్ మార్చ్ 12 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై మండల వైద్యాధికారిని డాక్టర్ గీతాంజలి వైద్య సిబ్బందితో సమీక్షించినారు. ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలు సాధించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగా శిక్షణ కార్యక్రమం







గంభీరావుపేట మార్చ్ 12 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం జాయిన్ అయినప్పటినుండి చివరి సంవత్సరం వరకు తెలంగాణా అకాడమీ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ద్వారా విద్యార్థులకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న కళాశాల అయినప్పటికీ పట్టణ ప్రాంత కళాశాలలకు దీటుగా విద్యార్థులకు ఉద్యోగానికి కావాల్సిన మెలకువలు రెస్యూమ్ ఎలా ప్రిపేర్ చేసుకోవాలి, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ను విద్యార్థులకు బోధిస్తున్నారు. విద్యార్థులకు ఈ శిక్షణ కార్యక్రమాలే కాకుండా ప్రతి సంవత్సరం నాలుగు నుంచి ఐదు వరకు జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాలో ముఖ్యంగా విప్రో, అమెజాన్ కాగ్నిజెంట్ అయినటువంటి కంపెనీలు మా కళాశాలకు విచ్చేసి ఇంటర్వ్యూ నిర్వహించి విద్యార్థులను సెలెక్ట్ చేసుకుంటున్నారు.వి విజయలక్ష్మి.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ : మా కళాశాలలో టాస్క్ లో ఇచ్చేటువంటి ప్రోగ్రాం లో భాగంగా సీనియర్స్ రిసోర్స్ పర్సన్స్ను ఆహ్వానించి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి సంవత్సరం 20 నుంచి 25 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. చివరి సంవత్సరం విద్యార్థులకు ముఖ్యంగా జాబ్ మేళాలో ప్రాధాన్యమిస్తున్న అని తెలిపారు. ఫ్రైడ్ మహేంద్ర వారిచే విద్యార్థులకు ఎఫెక్టివ్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్స్ సాల్వింగ్, మనీ మేనేజ్మెంట్ వంటి నైపుణ్యాలను. 21వ శతాబ్దపు నైపుణ్యాల ద్వారా గోల్ సెట్టింగ్, డిసియన్ మేకింగ్, టైం మేనేజ్మెంట్ వంటి కార్యక్రమాలను, కంపెటటివ్ ఎగ్జామ్లలో వచ్చే అపాటిట్యూడ్ రీసన్నింగ్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము.డాక్టర్ జె శ్రవణ్ కుమార్ టాస్క్ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ యొక్క ముఖ్య ఉద్దేశం మారుమూల ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులలో ఉద్యోగానికి సంబంధించినటువంటి అన్నీ రకాల శిక్షణ కార్యక్రమాలను నేర్పించి ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నాం. విద్యార్థులు ఇంటర్వ్యూ కీ వెళ్లినటువంటి సమయంలో ఎలాంటి భయం లేకుండా వారిని సంసిద్ధులను చేస్తున్నాము. మా కళాశాలలో ముఖ్యంగా డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉండగానే ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నాం. విద్యార్థిని భార్గవి చదువుకుంటూనే ఉద్యోగం సంపాదించే విధంగా మా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నో జాబ్ మేళ నిర్వహిస్తూ ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు సామాన్యులకు మంచి విద్యతోపాటు ఉద్యోగాన్ని కల్పిస్తున్న గంభీరావుపేట డిగ్రీ కళాశాల అధ్యాపకులకు నా యొక్క ధన్యవాదములు అన్నారు

# తూకం వేయడంలో వినియోగదారులను మోసం చేస్తున్న వర్తకురాలు

కొడిమ్యాల మార్చి 12. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజార్ లో గల పండ్ల వ్యాపారం చేస్తున్న వర్తకురాలు పండ్ల అమ్మకంలో తూకం వేయడంలో వినియోగదారులను మోసాగిస్తూ వివిధ రకాల పండ్లు అమ్మకం సాగిస్తుంది. 100 గ్రామ్స్ గల బిల్లా మరియు 50 గ్రామస్ గల ఒకటి మొత్తం 2 బిల్లాలను (150) కనబడకుండా వేసి వినియోగదారులను మోసాగిస్తుంది. ఒక వినియోగదారుడు చూసి అమ్మ ఇదేంటి అని ప్రశ్నిస్తే ఇలానే చేస్తాము ఎం చేసుకుంటావో చేసుకో అని ఎదురు మాటలు మాట్లాడుతుంది.ఇటు వంటి వారి వద్ద ఏమైనా కొంటె జాగ్రత్తగా చూసుకోండి. ఆ తర్వాత కొనండి అని బాధితులు వ్యాపారానికి సంబంధించిన ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని తగు న్యాయం చేయగలరని ఇకముందు ఇలా జరగకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బర్రెల షెడ్డు లో మంటలు చిలరేగి పాడి బర్రెలు గాయాలు





ముస్తాబాద్ మార్చ్ 12 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో పాడి రైతు కిరల్ల వెంకటేష్ . బర్రెల షెడ్డు లో ప్రమాదవశాత్తు మంటలు చిలరేగి షెడ్డులో మూడు పాడి బర్రెలు దొడ్డి సగం వరకు కాలడంతో రైతు తండ్రి రాజయ్య బర్రెల షెడ్డు వద్ద ఉండడంతో షెడ్డులో బర్రెలను కాపాడి చుట్టుపక్క రైతులు గ్రామస్తులు వచ్చి మంటలు ఆర్పగా అప్పటికే షెడ్డు పూర్తిగా కాలిపోయింది. కాలిన బర్రెలకు కరీంనగర్ డైరీ అత్యవసర వైద్య అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా కాలిన బర్రెలకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.సందర్భంగా రైతు వెంకటేష్ మాట్లాడుతూ ఉదయం షెడ్డు వద్దకు వచ్చి వాటికి నీళ్లు పెట్టి వెళ్లి వచ్చేసరికి బర్రెల షెడ్ పూర్తి కాలిపోయిందని దాంట్లో ఉన్న వస్తువులు మిషిన్లు దానా సంచులు సగం వరకు బర్రెలు గాయాలతో కాలాయని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అలాగే పాడి రైతులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# గౌరారం పాఠశలను సందర్శించిన ఎంఈఓ



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: పిట్లం మండలంలోని గౌరారం ప్రాథమికోన్నత పాఠశాలను పిట్లం మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ బుధవారం సందర్శించారు.పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న కనీస అభ్యాసన సామర్థ్యాల స్థాయి సర్వేను పరిశీలించారు.క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ పరిశీలించారు.ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు.పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు.అపార్ ఐడి జనరేట్ 100% అయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.హెల్ప్ లైన్ నంబర్లు పాఠశాల ఆవరణలో డిస్ ప్లే అయ్యే విధంగా చూడాలని,పాఠశాల సిబ్బంది సివిల్ లిస్ట్ కూడా ఫోటోలతో సహా ప్రదర్శించాలని సూచించారు.ఈకార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులుశంకర్, సిబ్బందికృష్ణారెడ్డి,ధనుంజయ్,ఎల్లయ్య,సంధ్యారాణి,ఎం,సంధ్య,మణి, ఇన్విజిలేటర్ జగదీష్,ఆ ప్రాంత క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గోపాల్ సింగ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

## - జిల్లా వైద్యాధికారి రజిత



ముస్తాబాద్ మార్చ్ 12 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ . రజిత ఆధ్వర్యంలో (పీసీపీ ఎన్ డి టి )గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అనే కార్యక్రమం పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో తిరుమల నర్సింగ్ హోమ్ స్కాన్ సెంటర్ ను, పీపుల్స్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగినది, తనిఖీలు గుర్తించబడిన లోపాలను రికార్డులను ఫామ్ ఎఫ్ ఆడిట్లను పరిశీలించి సరి చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు, రేడియాలజిస్టులకు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ ఇంచార్జ్ డాక్టర్ సంపత్ కుమార్, డిప్యూటీ డెమో రాజకుమార్, బాలయ్య, షీ టీం కానిస్టేబుల్ రమాదేవి, డిఇఓ మహేష్ పాల్గొన్నారు.

# వెల్ నెస్ సెంటర్ సేవలు అందుబాటులోకి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-12 ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల కోసం ఏర్పాటుచేసిన ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి, అదనపు గదులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు నిజామాబాద్ జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అదనపు గదులు కేటాయించేందుకు, లబ్ధిదారులకు ఎండాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్డును నిర్మించాలని కార్పొరేషన్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు సభ్యులు తెలిపారు. అదే విధంగా వెల్నెస్ సెంటర్ లో మందుల సరఫరా, ఇతర సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వెంటనే ఫార్మసిస్టులను నియమించాలని, విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన వెల్నెస్ కో-ఆర్డినేటర్ కృష్ణవేణికి సూచించారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్%డ%రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు, జిల్లా నాయకులు శిర్ప హనుమాన్ లు, ప్రసాదరావు, రాధకిషన్ తదితరులు ఉన్నారు

# గత సంవత్సరం వెంకటేశ్వర స్వామి గుడికి ఇచ్చిన మాట నేడు నెరవేర్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - వెనుగుమట్ల బొంకూర్ గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది

గొల్లపల్లి మార్చి 12 (తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం వెనుగుమట్ల బొంకూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సీసీ రోడ్డు ప్రభుత్వ విప్ గత సంవత్సరం మాట ఇచ్చి నేడు రోడ్డుకు భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు సీసీ రోడ్డు కొరకు సహకరించి నిధులు కేటాయించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వెనుగుమట్ల బొంకురు గ్రామ ప్రజల ఆలయ కమిటీ తరఫున ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుముస్కు నిశాంత్ రెడ్డి దేవస్థానం చైర్మన్ రామ్ గోపాల్ రెడ్డి, ధర్మకర్తలు ఎల్లలా లింగారెడ్డి, సతీష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అవునూరి శ్రీధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వూటూరి అనుష ,సతీష్ గౌడ్ రాజేశ్వర్ రావు, రామ్మోహన్ రెడ్డి ,ఎల్లలా శ్రీనివాస్ రెడ్డి, నేరేళ్ళ దేవేందర్ గౌడ్, ఎల్లలా విక్రమ్ రెడ్డి, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-12 నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్ పల్లి మండలం గాంధీనగర్ గ్రామంలో పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది. గాంధీనగర్ గ్రామంలో రవాణాకు సిద్ధంగా ఉన్న మహేంద్ర గూడ్స్ వాహనాన్ని పట్టుకోవడం జరిగింది. ఈ వాహనంలో మూడు టన్నుల బియ్యం ఉన్నట్లు గుర్తించి డ్రైవర్ ను,వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్ లో డ్రైవర్ ను, పిడిఎస్ బియ్యాన్ని అప్పగించారు.

## షార్ట్ సర్క్యూట్ తో వ్యాపార సముదాయాలు దగ్ధం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-12నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ బైపాస్ రోడ్డు సమీపంలో గల వ్యాపార సముదాయాలు షార్ట్ సర్క్యూట్ తో అగ్నికి హావుతాయి. తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కారణంగా హెూటల్, ఆటోమొబైల్, కిరాణా షాపుల్లో మంటలు చెలరేగాయి. విషయం గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేసింది. షార్ట్ సర్క్యూట్ తో 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిలిందని బాధితులు వాపోతున్నారు.

## పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి:-12అనుమతి లేకుండా ప్రవేశాలు చేపడుతున్న ప్రెసిడెన్సీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. బుధవారం డీఈవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఛాంబర్లో బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేకున్నా.. కనీసం భవన నిర్మాణం పూర్తి కాకున్నా 50శాతం ప్రవేశాలు చేపట్టారని ఆరోపించారు. ఈ విషయమై విద్యా శాఖ అధికారులు విచారణ చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినా డీఈవో స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ప్రధాన కార్యదర్శి రఘురాం తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కామారెడ్డి ఆర్డిఓ గా వీణ..



కామారెడ్డి, మార్చి 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)కామారెడ్డి ఆర్డీఓ గా వీణ బుధవారం విధుల్లో చేరుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందించారు.

# ఇటుక బట్టీల ఎమ్మెల్యే భూపతి రెడ్డి -బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-12నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి పేరు నియోజకవర్గంలో అందరూ మరిచిపోయారని ఆయనను ఇటుక బట్టీల ఎమ్మెల్యే గా పిలుస్తున్నారని ఏద్దేవా చేశారు..జవహర్ నవోదయ పాఠశాలను రూరల్ నియోజకవర్గం లోని కలిగోట్ లో ఏర్పాటుచేయమని ఎంపీ సూచించడంతో స్థానిక తహసీల్దార్ 30 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని రిపోర్ట్ పంపించారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జక్రాన్ పల్లి మండల కేంద్రంలోని నారాయణపేట రోడ్డులో గుట్టలు కొండలు ఉన్న స్థలాన్ని సూచించారాని దాన్ని అభివృద్ధి పరిచిందుకే కోట్లాది రూపాయలు అవసరం ఉంటుందన్నారు.కలిగొాట్ వద్ద ఉన్న స్థలం అందరికి అనువైన ప్రదేశమని జాతీయ రహదారి కేవలం ఒకటిన్నర కిలోమీటర్ల దూరం మాత్రమే ఉందన్నారు. జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నోసార్లు కేంద్ర మంత్రులని కలిసి జిల్లా అభివృద్ధి కి నిధులు తెచ్చారన్నారు.రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి రెంజల్ మండలంలో ఉన్న పరిచయస్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకోసం సిఫారుసు చేయగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడ్డుకున్నారన్నారు..జవహార్ నవోదయాలు ముస్లిం నవోదయలుగా మారుస్తున్నారని విమర్శించారు. జిల్లా యంత్రాంగం ఏ రాజకీయ పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా కలిగోట్ స్థలాన్ని ఎంపిక చేసి నవోదయ విద్యాలయ సంస్థకు పంపించారన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో బిజెపి ప్రభంజనం వల్లే ఓడిపోయానని నివేదిక ఇచ్చారన్నారు.గ్రామీణ నియోజకవర్గంలో గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆరు నెలల్లో నీళ్లు ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదాన్నారు. జిల్లా మాజీ మంత్రికి లెటర్ ప్యాడ్ లేదని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో చేరదని ఆరోపించారు. పసుపు రైతులను ఆదుకునేందుకు మీ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్న అని ప్రశ్నించారు.రైతు సమస్యలతో రాజకీయ లబ్ది పొందేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలకు కమిషన్లు ఇవ్వాల్సివస్తుందని కాంట్రాక్టర్లు భయపడుతున్నారన్నారు.తెలంగాణ యూనివర్సిటీ పేరును ఈశ్వరి యూనివర్సిటీ బాయి మారిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.జిల్లాలోని 250 తాండలకు నిధులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వేదిస్తుందాన్నారు. ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి మాట్లాడుతూ నీవు ఎంపీగా పనిచేసిన కాలంలో జిల్లాకు ఒక ఫ్లై ఓవర్ తెలేదని, పసుపు బోర్డు ను కూడా సాధించలేదన్నారు. వీటిని సాధించిన ఎంపీ అరవింద్ ని అభినందించాల్సింది పోయి విమర్శించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ చేత అసత్యాలు పలికించిన కాంగ్రెస్ - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ గుప్త

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-12 తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండిఅన్న అబ్దుల్ కలామ్ మాటలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మొద్దు నిద్రలో ఉంటు కలలు కనండి, కానీ మెలకువలో ఉండొద్దు. అనేలా పాలన సాగుతోంది! అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ చేత పచ్చి అబద్ధాలు ప్రస్థావించేలా చేయడం ఖండించదగిన చర్య. ప్రజలందరికీ మోసం, రైతులు, మహిళలు, యువత మోసపోయారు . కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే మిగిలింది. రైతు భరోసా హామీ ఎక్కడ ఎకరానికి 15,000 హామీ ఇచ్చి, కేవలం ₹12,000 చెప్పడంఇంకా వేల సంఖ్యలో రైతులు ఎదురుచూస్తున్నారు. రైతు కూలీలకు 12,000 ఇచ్చామనే ప్రకటన అయితే నిజంగా ఎంత మందికి ఇచ్చారు. మహాలక్ష్మి పథకం మహిళలకు మోసం కోటీశ్వరులు చేస్తామన్నారు %-% కానీ ఎవరికి ₹2,500 అందింది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఎంత మంది పెళ్లైన ఆడబిడ్డలకు బంగారం ఇచ్చారు. ఎలక్ట్రిక్ స్కూటీలు విద్యార్థినులకు ఇచ్చామంటే ఎంత మందికి నిజంగా అందాయి. నిరుద్యోగ భృతి %డ% ఉద్యోగ హామీలు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని నోటిఫికేషన్లు? ఎన్ని ఉద్యోగాలు? నిరుద్యోగ భృతి ₹4,000ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారు విద్యార్థులకు అన్యాయంఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంకా విడుదల కాలేదు, పేద విద్యార్థులు విద్యకు దూరం! ఇప్పటివరకు ఎన్ని కోట్లు విడుదల చేశారు. పారిశ్రామిక పెట్టుబడులు అండ్ అభివృద్ధి ఎక్కడ?తెలంగాణకు ఎన్ని పెట్టుబడులు తెచ్చారు ఎంత మంది యువతకు ఉద్యోగాలు కల్పించారు. ఎమ్మెల్యే ఫండ్ ఇవ్వని ప్రభుత్వం, అభివృద్ధిని ఎలా చేస్తుంది? కనీసం అభివృద్ధి చేయలేని



కాంగ్రెస్, అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ గారి చేత పచ్చి అబద్ధాలు పలికించడం దారుణం ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.

# శ్రీ వేద హైస్కూల్లో సైన్స్ విజ్ఞాన ప్రదర్శన...

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 12.విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయాలి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసికట్టుగా పనిచేయాలని కోటగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వేద హైస్కూల్లో సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆయన విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలల సైతం పుస్తకాలలో చదువుతోపాటు ఇతర అంశాలపై విద్యార్థులలో అవగాహన పెంపొందించాలన్నారు. నేటి సమాజంలో చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. పోటీ



ప్రపంచంలో విద్యార్థులు తట్టుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి అంటే చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక గణిత అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఎంతో బాగున్నాయని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ పేర్కొన్నారు. చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందిన రోజు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించగలుగుతారని ఆయన అన్నారు అనంతరం పాఠశాల యాజమాన్యం ఎంఈఓ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయులు రవీందర్ శ్రీ వేద హై స్కూల్ కరెస్పాండెంట్ తెల్ల అక్షర డైరెక్టర్ తెల్ల రవికుమార్ ఉపాధ్యాయ బృందం రేష్మ షామిలి నఫీజ్ నిర్మల సాయి పవన్ సాయినాథ్ భీమ్రావు చంద్రకళ హారతి నందిని మాధవి రమ సంధ్య సంగీత అనురాధ సునీత శిరీష ప్రవళిక పాల్గొన్నారు....

# ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ సోదాలు...

**- మీడియాను లోపలికి రాకుండా అడ్డుకున్న అధికారులు.**

నిజామాబాద్ జిల్లా ప్రతి నిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-12అక్రమ వసూళ్లకు అడ్డగా మారిన ఆర్టిఏ కార్యాలయం పైఏసీబీ అధికారులు దాడులు జరిపి సోదాలు చేస్తున్నారు.బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సోదాలునిర్వహిస్తున్నారు. అయితే మీడియాను లోపలికి రాకుండాఅడ్డుకున్నారు. బయట గేటు వద్దే అధికారుల ఆదేశాలతోసిబ్బందిని కాపలా ఉంచి ఎవరిని లోనికి రాకుండానియంత్రించారు. దీంతో లోపల ఏం జరుగుతుందో తెలియనిపరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా, ఆర్టీవో కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున వసూళ్లకుపాల్పడుతున్నట్లు ఏసీబీ అధికారులకు ఫిర్యాదులుఅందాయి. కార్యాలయం అధికారులే ఈ ప్రైవేట్ సైన్యాన్నిఏర్పాటు చేసుకొని ఒక్కో పనికి రేటు నిర్ణయించి బహిరంగవసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వ్యక్తంఅవుతున్నాయి. గత కొంతకాలంగా




ఈ వసూళ్ల దందామూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. అనేక ఫిర్యాదులు అందడంతో ఎట్టకేలకు ఏసిబి డి.ఎస్.పి శేఖర్ గౌడ్ నేతృత్వంలో ఈ దాడులు చేపట్టారు. అయితే బయటవేచి ఉన్న మీడియాకు మాత్రం లోపల ఏం జరుగుతుందోతెలియని పరిస్థితి ఏర్పడింది. పూర్తిస్థాయిసోదాల అనంతరం వివరాలు అందిస్తామని అప్పటివరకు మీడియాను అనుమతించేది లేదని అధికారులు చెప్పినట్లు కాపలాదారులు మీడియాకు వెల్లడించారు. దీంతో గంటల తరబడి మీడియా బయట వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది.

## రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-12నిజామాబాద్ నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని నుడా ఛైర్మన్ కేశ వేణు ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. వారితో కలిసి ఆయన బుధవారం నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ట్రాఫిక్ సీఐ పబ్బ ప్రసాద్ తదితరులున్నారు.ప్రమాదకరంగా యాక్సిడెంట్ స్పాట్ లు నగరంలోని పలు కూడళ్లు రోడ్డు ప్రమాదాలకు కేంద్రంగా మారాయి. పులాంగ్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా, కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా, ఆర్ఆర్ చౌరస్తా తదితర ప్రాంతాలు యాక్సిడెంట్ స్పాట్లుగ మారాయి. ఈ ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా.. బుధవారం ఉదయం పులాంగ్ చౌరస్తాలో లారీ, బైకు ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వరుస ఘటనల నేపథ్యంలో కేశ వేణు స్పందించారు. నగరంలో భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అభివృద్ధి పనులు చేపడుతామని ఆయన పేర్కొన్నారు.

# సీతారామ స్వామి ఏంటి మాకు ఈ కర్మ..?

## ప్రజా అవసరాలకు భూమినిస్తే పరిహారాన్ని మింగేసిన ఘనులు..?




**అశ్వరావుపేట మార్చి 12 (తెలంగాణ పత్రిక)**
అనగనగా అదొకగిరిజన గ్రామం ఆ గ్రామంలో నిరక్షరాశుల శాతం ఎక్కువే అయినా వ్యవసాయ రంగంపై ఆధారపడి తమకు ఉన్న పోడు భూముల లో అంతర పంటలు పండించుకుంటూ జీవనం కొనసాగిస్తూ ప్రపంచానికి దగ్గర అవుతున్న సమయంలో గత బీ.ఆర్. ఎస్. ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు రైట్ కెనాల్ పనులకు శ్రీకారం చుట్టింది. ఆయా గ్రామం వైపు నుండి రైట్ కెనాల్ కోసం భూ సర్వే నిర్వహించటం దీనికి ఆయా గ్రామానికి చెందిన సర్పంచి మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ఐలు మరియు అప్పటి గ్రామ రెవెన్యూ అధికారులు సైతం సర్వేలు నిర్వహించి బాధితులను గుర్తించి ఒక్కొక్క బాధితుడుకు ఎకరానికి సుమారు పది లక్షల మేరకు నష్టపరిహారాన్ని అందించి సీతారామ ప్రాజెక్టు రైతులను ప్రారంభించడం జరిగింది. దీనికి రైతులు ఎటువంటి అభ్యంతరాలు తెలపకుండానే ప్రభుత్వ పని అని ప్రజా అవసరాల నిమిత్తం సదా ఉద్దేశంతో ప్రాజెక్టుకి ప్రజలు సుముఖంగా సహకారాలు అందించడం జరిగింది. ఇంత వరకు బాగానే ఉన్నా గ్రామంలోని కొందరు మాత్రం భూ నిర్వాసితుల వివరాలు సేకరించి బ్యాంక్ అధికారులతో కుంభకై వారికి తెలియకుండానే రహస్యంగా వేరే ఖాతాలోకి లక్షల రూపాయలను జమ చేసుకోవటం తదుపరి అట్టి విషయంపై అసలు బాధితులు గమనించటం ఇదెక్కడ న్యాయం సీతారామ స్వామి అంటూ లబోదిబో అంటూ ఉరుకులు పరుగులు పెట్టుకుంటూ గిరిజనుల అధినేత అయిన ఐటీడీఈ పీవో ను సంప్రదించటం. అలాగే ప్రజావాణిలో దరఖాస్తులు పెట్టడంతో ఏ దేవుడు కరుణించాడో తెలియదు కానీ జిల్లా మేజిస్ట్రేట్ స్పందించి విచారణకు ఆదేశాలు ఇచ్చిన ఘటన అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డిపల్లి మండలంలో తొట్టి పంపు గ్రామంలోని సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటువంటి సందర్భంలో గ్రామానికి చెందిన ఓ ముగ్గురు వ్యక్తుల ఖాతా నుండి అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు వక్తుల బ్యాంకు కాథలకు లక్షల రూపా యలను బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై మింగేయటంతో ఏం చేయాలో పరిస్థితిలో తెలియక తెలంగాణ పత్రిక ప్రతినిధిని సంప్రధిన్చగ గ్రామాన్ని సందర్శించిన సందర్భంలో బిత్తర బోయే సంఘటనలు ఆశ్చర్యకరాన్ని గురిచేసింది.

**గ్రామంలోని సుమారు 21 లక్షల రూపాయలు మింగేసిన ఘనులు**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని తొట్టి పంపు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు రైట్ కెనాల్ కోసం ఆ గ్రామంలోని సున్నం గంగులు, వెల్కమ్ రాములు ,నాగేశ్వరరావు, తానంపెద్దులు. భూముల నష్టపరిహారం కోసం అదే గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (అప్పట్లోఎపిజివిబి ని ఇప్పుడూ టిజిబి మార్చారు) నందు సుమారు
21. లక్ష రూపాయలను నష్టపరిహారాన్ని తమ ఖాతాలో జమ చేయడం జరిగింది ఇటువంటి నష్టపరిహారంపై అదే గ్రామానికి చెందిన వూకే వసంతరావు. సున్నం పెద్దిరాజు అనే ఇరువురు బాధితుల మిగిలిన భూమిలో బోరు బావులు వేయించాలని అలాగే పట్టా పుస్తకాలను మంజూరు చేయించుట కొరకు నగదును చెల్లించే ఏసులుబాటు ఉందని వారిని నమ్మబలికి వారి చేత బ్యాంకులకు సంబంధించిన పేపర్లపై సంతకాలు పెట్టించి బ్యాంక్ మేనేజర్ తో కుంభకై
21 లక్ష రూపాయలను వసంతరావు పెద్దిరాజు ఖాతాలోకి జమ చేసుకోవడం జరగటం తదుపరి ప్రాజెక్టు రైట్ కెనాల్ నిర్వాసితులకు మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం జమకాలేదని కొంత సమయం వేచి వుండలని లేనియెడల న్యాయస్థానాన్ని సంప్రదించాలని వారికి కల్లబొళ్ళు మాటలు వివరించి మాయ చెప్పి కాలయాపన చేయటంతో అనుమానం వచ్చిన బాధితులు ఐటిడిఈ పిఓను మరియు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో దరఖాస్తు చేయటంతో దొంగలు గుట్టు రట్టయింది.

**దొంగల ముఠాకు సహకారాలు అందించిన బ్యాంక్ మేనేజర్**

ప్రస్తుతం బ్యాంక్ లావాదేవులు సమయాలలో డిపాజిట్లు చేసిన వ్యక్తులే బ్యాంక్ మేనేజర్లను సంప్రదింపులు చేస్తేనే బ్యాంక్ లావాదేవులు కొనసాగుతాయి దీనితోపాటు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆధార్ కార్డు ను సైతం బ్యాంక్ మేనేజర్లు పరిశీలన చేసిన పిమ్మట డిపాజిట్ దారుల హామీ పత్రాల పై సంతకాల స్వీకరణ జరిపిన పిమ్మటే నగదు బదిలీ కార్యక్రమాలు కొనసాగిస్తారు కానీ తొట్టిపంపు గ్రామంలోని సీతారామ ప్రాజెక్టు రైట్ కెనాల్ నిర్వాసితుల సొమ్ము దొంగులించేందుకు వూకే వసంతరావు, సున్నం పెద్దిరాజు అనే ఇరువురు కు బ్యాంక్ మేనేజర్ సైతం సహకరించడం ఇరవై ఒక్క లక్ష రూపాయలను వీరు ఖాతాలోకి జమ చేయడం ఇటువంటి పనులు చక చక జరగటం నిర్వాస్తులు నష్టపరిహారం కోసం కార్యాలయాలు చుట్టూ తిరిగిన సందర్భంలో అధికార యంత్రాంగం తమ ఖాతాలో జమాయిని అని చెప్పటం అట్టి విషయం బ్యాంకు మేనేజర్లను నిర్వాసితులు కలవడం మీకు ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం రాలేదని చెప్పటం ఇటువంటి సంఘటనలు కాస్త ఆలస్యం కావడం దొంగలకు కలిసి వచ్చిన వరంగా మారింది.

**మా పైసలు ఇప్పించండి మహాప్రభో అంటూ కలెక్టర్ ను కలిసిన నిర్వాసితులు**

సీతారామ ప్రాజెక్టు రైట్ కెనాల్ పనులు కొనసాగించి సుమారు మూడు సంవత్సరాలు పూర్తి అవటం అందరికి తెలిసిన విషయమే ఇటువంటి కెనాల్ కు సంబంధించిన భూనిర్వాస్తులు నేటికీ నష్టపరిహారం అందలేదని ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సంఘటనలు లేకపోలేదు. అన్నపరెడ్డిపల్లి మండల పరిధిలోని తొట్టి పంపు గ్రామంలో నలుగురు గిరిజన రైతుల
నష్టపరిహారాన్ని దొంగిలించిన ఇరువురు గిరిజనలు తమను మోసం చేశారని తమ పైసలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో దరఖాస్తు పెట్టుకోవడం ఎస్పీ అధికారికి ఆదేశాలు జారీ చేయడం తదుపరి ఎస్పై కి ఆదేశించడంతో విచారణ కొనసాగించడంతో గుట్టు రట్టు అయిందని మండలం అంతా సంచలనం సృష్టిస్తుంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు పూర్తి విచారణ కొనసాగించి సీతారామ ప్రాజెక్టు రైట్ కెనాల్ లో భూ నిర్వాహస్థలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేందుకు ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని సహకరించిన బ్యాంక్ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.



# జగిత్యాల లో మెటా ఫండ్ భాదితుల ఆందోళన



**తెలంగాణ పత్రిక,జగిత్యాల ప్రతినిధి,మార్చి 12: లక్షల్లో లాభ లోస్తాయని ఆశ చూపి మెటా ఫండ్ యాప్‌లో డబ్బులు పెట్టిం చిన కీలక వ్యక్తి ఇంటి ఎదుటమెటా ఫండ్ భాదితులు బుధవారం ఆందోళన కు దిగారు. జగిత్యాల లోని మెజారిటీ ప్రజలకు వివిధ యాప్ లను పరిచయం చేసిన జగిత్యాల పట్టణానికి చెందిన కస్తూరి రాకేష్ అనే వ్యక్తి మెటా ఫండ్ పేరిట మరో యాప్ ను పరిచయం చేశాడు.** **పెట్టిన పెట్టుబడికి రెండింతలు లాభాలోస్తాయని ఆశ చూపిపెట్టుబడులు పెట్టించు కొన్న రెండు నెలలకే యాప్ మూత పడగా డబ్బుల గురించి భాదితులు అడుగగా తిరిగి స్టార్ట్ అవుతుందని నమ్మబలుకుతూ కాలం గడుపుతూ వస్తున్నాడని భాదితులు అంటున్నారు. చివరకు విసిగి పోయిన కొడిమ్యాల కు చెందిన భాదితులు బుధవారం కస్తూరి రాకేష్ ఇంటి ముందు ఆందోళనకు దిగారు. భాదితుల అవేశాన్ని చూసిన కస్తూరి రాకేష్ డయల్ 100 కు ఫోన్ చేయడం తో పోలీసులు రంగంలోకి దిగారు.**

**పోలీసులకు రాకేష్ పై ఎందుకంత ప్రెమో...**

లక్షల రూపాయలు కోల్పోయి భాదితులు ఆందోళన కు దిగితే నష్టం చేసిన రాకేష్ ను స్టేషన్ తీసుకొని పోకుండా సమస్యను పరిష్కరించు కోవాలంటూ వచ్చిన పోలీసులు సూచించడంతోనే కస్తూరి రాకేష్ పై పోలీసులకుఎందుకంత ప్రేమ అనే చర్చ అక్కడ మొదలయింది. అటు తిరిగి ఇటు తిరిగి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనుచరుడని పోలీసులు పట్టించుకోవడం లేదా అన్నఅభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. పోలీసు లు నష్టపోయిన వారి పక్షాన వుంటారా నష్ట పరిచిన వారికి అండగా వుంటారాఅన్న ప్రచారంతో పోలీస్ శాఖపై ప్రజలు నిప్పులు చేరుగుతు న్నారు.యాప్‌లతో మోసగిస్తే ఫిర్యాదు చేయాలని జగిత్యాలజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గతంలోనే ప్రకటన జరిచేశారు. కస్తూరి రాకేష్ కు వంత పాడిన వారిపై చర్యలు ఎలా వుంటాయో చూడాలి.

### ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో

# స్పీకర్‌కు సుప్రీంకోర్టు డెడ్‌లైన్

## రాష్ట్రంలో ఉప ఎన్నికలు తప్పవా..?

(తెలంగాణ పత్రిక బ్యూరో ) మార్చ్ 12 ఢిల్లీ రాష్ట్రంలో ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ కాకరేపుతోంది.వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ మంకు పట్టు పట్టింది.ఇదే విషయంలో హైకోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్, అక్కడి నుంచి సుప్రీంకోర్టుకు కూడా చేరింది. కాగా ఈ విషయంలో సుప్రీంకోర్టు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసింది.తాజాగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు మరోసారి నోటీసులు ఇచ్చింది. వాటితో పాటు డెడ్‌లైన్ కూడా పెట్టడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఫిరాయింపులను సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకోవడంతో పార్టీ మారిన సదరు నేతల పరిస్థితి అగమ్యగోచారంగా మారింది. ఫిరాయింపు నేతలపై అనర్హతవేటు తప్పదా? పది నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ చెప్తున్నట్లు ఉపఎన్నిక వస్తుందా? అన్న అంశాలపై తీవ్ర చర్చ నడుస్తోంది.అయితే ఫిరాయింపు నేతల విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలి? అన్న అంశంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు తమ నోటీసుల్లో పేర్కొంది.



ఈ మేరకు వివరణను మార్చి 25లోపు ఇవ్వాలని సూచించింది. మరి దీనిపై స్పీకర్ ఎలా స్పందిస్తారనేది ప్రస్తుతం కీలకంగా మారింది.అయితే సుప్రీంకోర్టు నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో గుబులు పుట్టిందని,వారి పరిస్థితి ప్రస్తుతం రెంటికి చెడ్డ రేవడిలా మారిందని విశ్లేషకులు చెప్తున్నారు.

# జలసేద్యం.. ఆరోగ్య భాగ్యం

మిర్యాలగూడ: అతనో సాధారణ రైతు కుటుంబంలో జన్మించాడు. డిగ్రీ వరకు చదివినప్పటికీ వ్యవసాయంపై మక్కువతో తమకున్న భూమిలో పలు రకాల పంటలు సాగిస్తున్నాడు. అందరిలా కాకుండా.. వినూత్నంగా, ఆరోగ్యకరంగా ఆకుకూరలు పండించాలని సంకల్పించి.. ఇది వరకే సాగు చేస్తున్న వారి సలహాలతో జలసేద్యాన్ని ప్రారంభించాడు. ఇటీవలే పంట వినియోగానికి సైతం వచ్చింది. జలసేద్యం కోసం మిర్యాలగూడలోని బైపాస్ రహదారి పక్కన పది గుంటల స్థలంలో సుమారు రూ.50లక్షల వ్యయంతో ప్రత్యేకంగా పాలీ హౌస్ ఏర్పాటు చేశాను. వీటి ప్రత్యేకత ఏంటంటే కాలమేదైనా వాతావరణం మారకుండా చూసుకుంటాయి. దీంట్లో భాగంగా తొలుత ఆకుకూరల విత్తనాలను చిన్న చిన్న ట్రేలలో కోకోపిట్(కొబ్బరి పీచు పొడి)లో 15 రోజుల పాటు ఉంచుతాం. అనంతరం ఆ మొక్కలను పైపు ఛాంబర్లలోకి మార్చుతాం. ఇందులో ఎటువంటి మట్టి, కోకోపిట్ ఉండదు. వీటికి పైపుల ద్వారానే కావాల్సిన పోషకాలు అందిస్తాం. మొత్తం మూసి ఉంచడం వల్ల ఎటువంటి పురుగులు, దోమలు లోపలికి రావు. మరీ అవసరమైతే వేప నూనె మాత్రం కొడతాం. నిరంతరం 30డిగ్రీల సెల్సియస్ లోపు ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాం. సాధారణ పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో అధిక శాతం వృథాగా పోతుంది. జలసేద్య పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో ఎటువంటి వృథా ఉండక పోగా.. కాడలు సైతం తినొచ్చు. ఆరోగ్యంతో పాటు రుచిలో ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం పాలకూర, తోటకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, చెర్రీ టమాట వంటి పంటలు సాగు చేస్తున్నాం. నా పేరు పడిగపాటి వెంకట్‌రెడ్డి. మాది దామరచర్ల మండలం



బొత్తలపాలెం గ్రామం. నాకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టం. దీంతో కొన్నేళ్లుగా వ్యవసాయంలో వినూత్న పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నాను. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆకుకూరలు అందించాలనే లక్ష్యంతో అన్వేషిస్తుండగా.. యూట్యూబ్‌లో హన్మకొండకు చెందిన రవికిరణ్‌రెడ్డి వీడియోలు చూసి వారి సలహాలతో జలసేద్య పద్ధతిలో
ఆకుకూరలు సాగు చేయడం ప్రారంభించాను. ప్రస్తుతం మేము ఇటీవలే ప్రారంభించిన హెూటల్ విహార్‌లో ఈ ఆకుకూరలు, కూరగాయలు వినియోగిస్తున్నాం. దీంతో పాటు ఇక్కడికి వచ్చిన వినియోగదారులకు సైతం ఆకుకూరలు విక్రయిస్తున్నాం. ప్రతి 25 రోజులకోసారి పంట వస్తుంది. త్వరలోనే ఆన్‌లైన్‌లో విక్రయాలు ప్రారంభించి.. డోర్ డెలివరీ సైతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

# ఈఎస్ఐ మందులు పక్కదారి..?



ఈఎస్ఐ ఆస్పత్రిలో రోగులకు ఇవ్వాల్సిన మందులను అక్రమంగా కరీంనగర్‌లోని ఓ మెడికల్ దుకాణంలో విక్రయిస్తుండగా అధికారులు ప ట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆసిఫాబాద్ కుమురం భీం జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రి ఉ ద్యోగి ఈ అక్రమానికి పాల్పడ్డారు. ఈయన వాహనంలో రూ.4.87లక్షల విలు వైన అయిదు రకాల మందులను మూడు రోజుల కిందట కరీంనగర్‌కు తీసుకొచ్చారు. రహస్యంగా కరీంనగర్ ఉస్మాన్‌పురలో ఉన్న ఓ మెడికల్ దుకాణంలో విక్రయిస్తుండగా ఔషధ నియంత్రణాధికారులు పట్టుకున్నారు. కొనుగోలు చేస్తున్న వ్యాపారిపై కేసు నమోదు చేశారు. వాహనంతోపాటు దొడ్డిదారిన విక్రయిస్తున్న ఔషధాలను స్వాధీనం చేసుకుని న్యాయస్థానానికి అప్పగించారు. వీటిని విక్రయిస్తున్న ఉద్యోగిపైచర్యలు తీసుకోవాలని కోరు తూ ఈఎస్ఐ సంయుక్త సంచాలకుడికి ఔషధ నియంత్రణ శాఖ డీజీ లి ఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలతో ఆయనపై చర్యలు ఉండేఅవకాశముంది. ఇంత పెద్ద మొత్తంలో ఔషధాలు పట్టుపడిన తీరుని అధికారులు సవాలుగా తీసుకుంటు న్నారు.గతంలోనూ ఇదే విధంగా పలుచోట్ల విక్రయించి ఉంటారనే అను మానంతో ఈ సంఘటనపై మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. ప ట్టుబడిన వ్యక్తుల నుంచి వాంగ్మూలాలు తీసుకోవడంతోపా టు వీరికి వచ్చిన సమాచారం ఆధారంగా పలుదుకాణాలపైకూడా నిఘాపెట్టినట్లు తెలుస్తోంది.కరీంనగర్ ఔషధ నియంత్రణశాఖ సహాయ సంచాలకులు ఎం.శ్రీనివాసులునేతృత్వంలోని సిబ్బంది ఈఅక్రమరవాణాపై కొన్ని రోజులు గానిఘా పెట్టినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో సి ర్పూర్ కాగజ్‌నగర్ నుంచి కరీంనగర్ వాహనాన్ని రహస్యంగా అనుసరిస్తూ ఫార్మసిస్టు సహా కొనుగోలుదారును పట్టుకున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# విద్యుత్ షాక్ తో రైతు మృతి


కామారెడ్డి, మార్చి 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో విద్యుత్ షాక్ తో రైతు వద్ద మంగళవారం తెల్లవారుజాము మృతి చెందారు. గ్రామస్తుల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన వ్యక్తిగాడి రామ్ చంద్రం మంగళవారం ఉదయం గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో నీరు పాటించడానికి బోర్ స్టాటర్ స్టార్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు ఎంతసేపైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ప్రమాదవశాత్తు బోరు మోటార్ వద్ద విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు మృతునికి కూతురికి పెళ్లి కాగా కుమారుడు ఉన్నారు ఫిర్యాదు మేరకు కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజంపేట ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

# షబ్బీర్ అలీకి తగిన ప్రాధాన్యం కల్పించాలి

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



కామారెడ్డి,మార్చి12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, సీనియర్ నేత షబ్బీర్ అలీకి కాంగ్రెస్ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో గెలిచి మంత్రి పదవులు చేపట్టి ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు అండగా ఎనలేని సేవలు ,నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పరంగా అహర్నిశలు కృషి చేసిన ఘనత షబ్బీర్ అలీకే దక్కిందన్నారు పదవిలో లేకున్నా ఎల్లప్పుడు ప్రజా సంక్షేమమే కోరుకోవడంతో పాటు నియోజకవర్గంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఆలయాలకు, పేద ప్రజలకు సొంత నిధులతో తన వంతు సహకారం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత 44 ఏళ్లుగా కొనసాగడమే కాకుండా పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం కార్యకర్తల్లో, నాయకుల్లో మనోధైర్యం నింపుతూ ఇప్పటికీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా బలమైన క్యాడర్ తో తిరుగులేని నాయకుడిగా ఉన్న అపర భగీరధుడన్నారు ప్రస్తుత ఎమ్మెల్సీ స్థానాల్లో ఆయనకు అవకాశం ఇస్తారని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఆశించారని ఎమ్మెల్సీ రాకపోవడంతో నియోజకవర్గ ప్రజల ఆశలు ఆవిరయ్యాయన్నారు ప్రజానాయకుడైన షబ్బీర్ అలీకి మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి మంత్రివర్గంలో సముచిత స్థానం ఇచ్చి ఆయన సేవలు ప్రభుత్వంలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు కాంగ్రెస్ కార్యకర్తగా విన్నవిస్తు నియోజకవర్గ ప్రజల పక్షాన కోరుతూన్న మన్నారు.

# కంటి చూపు మందగించిన విద్యార్థినిలకు కళ్ళద్దాలు ఇస్తాం





**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చి 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కంటి చూపు సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి కళ్ల జోళ్లు అందించడం జరుగుతున్నదని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం భిక్నూర్ మండలం జంగంపల్లి మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో దృష్టి లోపం కలిగిన విద్యార్థినులకు కళ్ల జోళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగిందని. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమం క్రింద జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుచున్నదని, దృష్టి లోపం కలిగిన విద్యార్థులకు కళ్ల జోళ్ల ను ఉచితంగా అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కళ్ల స్క్రీనింగ్ నిర్వహించడంతో పాటు అవసరమైన కళ్లద్దాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలల్లో 77 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ లోని కిచెన్, స్టోర్ రూం లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం జారీ చేసిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడుతూ, ఈ నెల 21 నుండి ప్రారంభం అయ్యే వార్షిక పరీక్షలో మంచి ప్రతిభ కనబరచి, ఉత్తమ మార్కులను పొందాలని, హార్డ్ వర్క్ చేయాలని తెలిపారు. స్కూల్ లో ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఆప్తమాలిస్ట్ డాక్టర్ రవీందర్, ఆర్బ ఎస్కే డాక్టర్ మనోజ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి, ప్రిన్సిపాల్ విమలా దేవి, తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి..



**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చ్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్యం, పంచాయతీ, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వేసవి కాలంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురయిన వాటిని వెంటనే ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, జనరల్ ఆసుపత్రులలో అవసరమైన మందులు, ముఖ్యంగా ఒ.ఆర్.ఎస్. పాకెట్ లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేసవి కాలంలో చేయకూడనివి, చేయదలచినవి ప్రజలకు వివరించి విధంగా కరపత్రాలను ప్రచురించి పంపిణీ చేయాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో, ముఖ్యంగా ప్రజల రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలు ఏర్పాటుచేయాలని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిరంతర నీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి సిబ్బందికి ఫైర్ సేఫ్టీ పై శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లోనే కాకుండా బాన్సువాడ లో సదరం క్యాంపు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, %ణజనూ% విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, %ు+వీ×ణజ%, పొల్యూషన్, మున్సిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ చరిత్ర గల ఉప్పగడ్డను కాపాడుకుందాం

**- జిల్లా ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

కామారెడ్డి, మార్చి 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ద్వారా ఉపగడ్డ పరిరక్షణకు ఇచ్చిన అనుమతి ప్రకారం పనులు ఎంత వరకు జరిగినాయి అని అదనపు కలక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి పరిశీలనకు రావడం జరిగింది, ఈ ఉపగడ్డ ఇక చారిత్రాత్మక వారసత్వ సంపద అని దీనిని పరిరక్షించుకొనే భాద్యత మన అందరిది , ఈ భూభాగం పంచాయతీ పరిధిలోనిది కాబట్టి పంచాయతీ వారు ఇచ్చిన అనుమతులను తక్షణమే అమలు పరచమని మండల అధికారి గారికి తెలియచేయడం అయినది. మండల అధికారి శ్రీ ప్రవీణ్ కుమార్ గారు, పంచాయతీ మరియు గ్రామసభ తీర్మానము ప్రకారం జరిగినాయి అని తద్వారా జిల్లా పంచాయతీ అధికారి మరియు కలెక్టర్ గారి ఆదేశాల మేరకే పంచాయితీ వారు సంభందిత



ఆదేశాలు జారీ చేయడం అయినదని తెలియ చేశారు. మండల అధికారి మరియు పంచాయతీ కార్యదర్శి మరో మారు చర్చించి ఉపగడ్డ పరిరక్షణ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలియ చేసినారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని దండేపల్లి మాల మహానాడు సంఘ సభ్యుల డిమాండ్

తెలంగాణ పత్రిక మార్చి 12 దండేపల్లి దండేపల్లి జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునుర్ గ్రామాములో అంబెడ్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయటం నిరసిస్తూ దండేపల్లి మండలం కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నిరసన వ్యక్త పరచడం జరిగింది. సంఘ ప్రెసిడెంట్ మేడ దయాకర్ మాట్లాడుతూ దోషులు ఎవరైనా కఠినంగా శిక్షించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో లక్షెట్టిపేట మార్కెట్ చైర్మన్ దాసరి ప్రేంచంద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ రాకేష్ జైభీమ్ సైనిక్ దళ్ ప్రెసిడెంట్ పర్శ మోహన్ దాస్ తీగల వెంకటేష్ రాపెల్లి వసంత్ కొండ పెద్దయ్య



బొడ్డు సూరయ్య నిరటి స్వస్తిక్ మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ పంపిణీ

మందమర్రి టౌన్ మార్చి 12 (తెలంగాణ పత్రిక)సందెల మహిర పుట్టినరోజు సందర్భంగాప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సేవలు యువతకు ఆదర్శం ఎస్సై రాజశేఖర్..మందమర్రి జడ్పీ బాయ్స్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకుని మందమర్రి ఎస్సై రాజశేఖర్ చేతుల మీదుగా పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ చేయడం జరిగిందిఅనంతరం వారు మాట్లాడుతూలిపిల్లలందరూ 10వ తరగతి పిల్లలందరూ మంచి మార్కులతో సాధించాలని ఆశిస్తున్నాం. ఎవరు కూడా చెడు మార్గంలో పోకుండా ఉన్నత శిఖరానికి పోవాలని సూచించారు..ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులను వారు అభినందనలు తెలియజేశారు.మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మావంతు సహాయం చేయాలనే దృక్పథంతో దాతలను సంప్రదిస్తే వారి సహాయం చేయాలనే హృదయానికి ఇవే మా కృతజ్ఞతలు. ఇంకా దాతలు ఎవరైనా ఇలాంటి సహాయం చేయాలనే ఆలోచన ఉంటే మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సమాచారం ఇస్తే వారి దయార్ద హృదయానికి తగు న్యాయం చేస్తుందని ప్రజాసేవ



వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ తెలిపారు.అలాగే ఇంతటి మహా కార్యక్రమానికి సహకరించిన సందెల మహీర కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో.. ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్ మందమర్రి పట్టణ అధ్యక్షుడు నంది పాటరాజు, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, దాడి రాజు,ఎండీ జావిద్ పాషా ,రవీందర్,నాగరాజు, చరణ్. పాల్గొన్నారు.

# వింత వ్యాధులతో శునకాలు భయపడుతున్న పట్టణవాసులు

మందమర్రి టౌన్ మార్చి12 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలో వింత వ్యాధితో కాలనీలలో బీభత్సం సృష్టిస్తున్నటువంటి శునకాలను అదుపులో తీసుకొని వాటిని సుదూర ప్రాంతాలకు తరలించాలని సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గౌరవ మందమర్రి కమిషనర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదా సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగి సంతోష్ మరియు యాకోబులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ డే సందర్భంగా భైంసా పట్టణంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 11:- ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి బుధవారం భైంసా పట్టణంలో ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ రోజు భైంసా ఎస్పి క్యాంప్ కార్యాలయంలో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వెనువెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఏ.ఎస్పి భైంసా, భైంసా గ్రామీణ సర్కిల్ ఇనస్పెక్టర్ నైలు, ఎస్ఐ అశోక్ మరియు క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రూప్ 2లో 77వ ర్యాంక్ సాధించిన బొడ్డు తిరుపతి

మందమరి టౌన్ మార్చి12 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన బొడ్డు భూమయ్య మరియు పోషక్క దంపతుల కుమారుడైన బొడ్డు తిరుపతి నిన్న ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో 77వ ర్యాంకు సాధించి మందమర్రి పేరును రాష్ట్ర స్థాయిలో తీసుకువెళ్లాడు. బొడ్డు తిరుపతి ఇంతకు పూర్వం కూడా సింగరేణి యాజమాన్యం నిర్వహించిన



జే ఎం ఈ టి పరీక్షలలో 2వ ర్యాంకు సాధించి సింగరేణిలో జేఎం ఈ టి గా తన ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. ఆ తర్వాత గ్రూప్ 4 మంచి ర్యాంకు సాధించి క్యాతనపల్లి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. నిన్న ప్రకటించిన గ్రూప్2 ఫలితాలలో 77వ ర్యాంకు రావడంతో అతడి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు మిత్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# దివ్యాంగ పిల్లలకి సపర్యలు చేసే తల్లిదండ్రులకి.. ఒక తల్లిగా నా వందనం

**-కలెక్టర్ అభిలాష అభినవ్**
**- ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 12:- ప్రభుత్వం నూతన పథకాలను ప్రవేశపెట్టి దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సమగ్ర శిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ ద్వారా వారికీ స్వయం సమృద్ధి కల్పించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వీటి ద్వారా దివ్యాంగులు తమ దైనందిన జీవితాన్ని సులభతరం చేసుకోవచ్చునన్నారు. భవిత సెంటర్ ద్వారా దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆలింకో సంస్థ సహకారంతో జిల్లాలో అర్హులుగా గుర్తించిన 91 మంది దివ్యాంగులకు సుమారు 7 లక్షల 70 వేల రూపాయల విలువగల 133 ఉపకరణాలు వీల్ చైర్లు, శ్రవణ, దృశ్య, తదితర పరికరాలను కలెక్టర్ అందించారు. ఈ ఉపకరణాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, దివ్యాంగులు నిత్యజీవితంలో అధైర్య పడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులతో మాట్లాడుతూ వారి బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి అందజేసిన పరికరాలను సరిగ్గా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. రామారావు, ఎంఈఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, దివ్యాంగులు, పోషకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో మరోసారి సింగరేణి కార్మికుల కోసం గళం విప్పిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మందమర్రి టౌన్ మార్చి12 (తెలంగాణ పత్రిక)సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. 35 ఏళ్ల క్రితం కాకా వెంకటస్వామి గారు ప్రవేశపెట్టిన పింఛన్ స్కీమ్ కింద ప్రస్తుతం కార్మికులు కేవలం ₹1500 మాత్రమే పొందుతున్నారని , ఇది పూర్తిగా అన్యాయమని ఆయన పేర్కొన్నారు. జీవితాంతం దేశానికి వెలుతురు అందించిన కార్మికులు, రిటైర్మెంట్ తర్వాత తగిన గౌరవంతో జీవించాలంటే, వారి పింఛన్ తక్షణమే ₹10,000 కు పెంచాలని కేంద్రాన్ని కోరారు పింఛన్ పెంపుతో కార్మికులు గౌరవంగా, ఆర్థిక భద్రతతో జీవించగలరని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, వారి త్యాగానికి సరైన గౌరవం ఇవ్వాల్సిన సమయం వచ్చిందని ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు.

# ఉమ్మడి జిల్లా క్రీడా పాఠశాల ఎంపిక పోటీలను జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి



కొమురంభీమ్ ఆసిఫాబాద్ మార్చి 12,తెలంగాణ పత్రిక2025–26 విద్యా సంవత్సరం కొరకు ఆసిఫాబాద్ గిరిజన క్రీడ పాఠశాల ప్రవేశ ఎంపిక పోటీలు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి క్రీడ పరీక్ష పోటీలను నిర్వహించారు, ఇందులో నాలుగు జిల్లాల నుండి 60, మంది నాలుగో తరగతి 80 మంది 5, 6,7,8,వ తరగతి బ్యాక్ లాగ్ కోసం బాలికలు పాల్గొన్నారు. కాగా 40 పిఈటిస్, 20 పేరెంట్స్ హాజరయ్యా రు.ఈ క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు 9 అంశాలలో నిర్వహించడం జరిగింది అత్యంత ప్రతిభ కనబరిచిన , 40 మంది విద్యార్థినీలను అసిఫాబాద్లోని గిరిజన క్రీడా పాఠశాలకు ఎంపిక చేయబడుతుందని గిరిజన క్రీడా అధికారి బండమీనారెడ్డి తెలిపారు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఏకైక బాలికల క్రీడా పాఠశాల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, అమ్మాయిలు విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని వారు కొరరు, ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఆసిఫాబాద్ క్రీడా పాఠశాల మొదటి స్థానంలో ఉందని, ముందు ముందు క్రీడా పాఠశాల నుండి, అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతారని వారు తెలిపారు, అట్లాగే మంచిర్యాల లో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో తిర్యాని గిరిజన ఆశ్రమ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు గుండం లక్ష్మణ్ మిస్టర్ అదిలాబాద్ టైటిల్ ని సొంతం చేసుకున్నందుకు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి గారు మరియు వ్యాయము ఉపాధ్యాయులు సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఏసీఎం ఓ పి ఉద్దవ్ , ఎ టీ డి ఓ చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు జంగు, మంచిర్యాల జిల్లా క్రీడల అధికారి బండ జీవ రత్నం , పేట సెక్రెటరీ కృష్ణమూర్తి, వ్యాయామా ఉపాధ్యాయుడు మధుసూదన్, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్ ,తిరుమల్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు , షేకు, గుండం లక్ష్మణ్, వెంకటేష్ రాజేంద్ర ప్రసాద్, సుందర్ సింగ్, అరవింద్, సంగీత, గంగ భవాని, రాజ్ కుమార్, సంగీత, హీరాబాయ్ సుజాత, ఎం రవీందర్, తదితరులు పాల్గొన్నారు,

# రంగారెడ్డి జిల్లా టీయుడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా సురేపల్లి మధుసూదన్ ఎన్నిక



రంగారెడ్డి మార్చ్ 12 (తెలంగాణ పత్రిక):– తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు అనుబంధం టీయుడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా కోశాధికారిగా సురేపల్లి మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని శంకర్ పల్లి మండలం,ప్రొద్దుటూరు గ్రామం ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన రెండవ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ,జిల్లా అధ్యక్షులు సలీం లు ప్రకటించారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా %జ%5 రిపోర్టర్ గా పని చేస్తూ రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జాయింట్ సెక్రటరీగా పనిచేసి ఇప్పుడు రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా ఎన్నికయ్యాను అన్నారు.జిల్లాలోని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నాడు.తనపై నమ్మకంతో ఈ పదవి కేటాయించినందుకు రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్



రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 12,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ఇతర సమస్యలు అసెంబ్లీ లో చర్చించాలని కోరుతూ బుధవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ కు మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ కు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారి సమస్యల పరిష్కార దిశగా పోరాడుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సామాజిక సేవలో పోలీసుల పాత్ర అభినందనీయం..

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జైనూర్ మార్చి 12,తెలంగాణ పత్రిక శాంతి భద్రతల పరిరక్షణలో రాత్రింబవళ్ళు ఎల్లపుడూ ముందు ఉండే పోలీసులు..పేద ప్రజల కోసం అనునిత్యం పరితపిస్తూ తమ వంతుగా గ్రామీణ ప్రాంతాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ అన్నారు. పోలీసులు మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా జైనూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ సౌజన్యంతో పోలీస్ స్టేషన్ ఎదుట క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రావ్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఆదివాసీ గ్రామాల్లో పోలీసులు మీ కోసం పేరిట అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజలకు మేమున్నామంటూ ముందుకు రావడం శుభపరిణామమని కొనియాడారు,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో ప్రతిమ హాస్పిటల్ వారితో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయించడం గర్వించదగ్గ విషయమని అన్నారు,ఉచిత వైద్య శిబిరం సేవలను ప్రజలు సద్వినియోగం చేయాలని సూచించారు,అనంతరం ఎస్పీ గారి తో కలిసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన సంచార వైద్య వాహనం లోని స్కానింగ్ యంత్రాలను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ కొడప హన్ను పటేల్, జైనూర్ సీఐ రమేష్ , సిర్పూర్ యు, లింగాపూర్ ఎస్ఐ లు రామకృష్ణ , గంగన్న , ప్రతిమ హాస్పిటల్ ఫౌండేషన్ ప్రతినిధి కౌశిక్ , వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ , నాయకులు మెస్రం అంబాజి, ఆత్రం భీంరావ్, మాజీ జడ్పీటీసీ కొడప విశ్వంబర్ రావు, నరేందర్, ఆసిఫ్ ,తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...

**- హాజరైన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 12 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.డివిజన్ లోని లక్ష్మారెడ్డి కాలనీ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటకి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో మేకల హనుమంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ అనల హనుమంత్ రెడ్డి,శామీర్పేట్ ధర్మ రెడ్డి శామీర్పేట్ యది రెడ్డి,స్వరూప,మేకల రజినీ,కె మంజుల,మేకల సుశీల మందుముల అంజి రెడ్డి ,మేకల వెంకట్ రెడ్డి,గోనె ప్రేమ్ సాగర్ , వెంకటయ్య గౌడ్,జగన్ మోహన్ రెడ్డి సల్ల మల్ల రెడ్డి,బొంగు రమేష్ లాలాపేట్ నర్సింహా రెడ్డి,నారాయణ గౌడ్,లింగ రెడ్డి ,మేకల దయాసాగర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,వీరేశం గుప్తా ,లక్ష్మి నర్సింహా పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆరుట్ల అభివృద్ధికి కృషి...

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**
**-ఆరుట్లలో మహారాజ్ యూత్ భవన నిర్మాణానికి శంకుస్థాపన**



మంచాల మర్చ్ 12 (తెలంగాణ పత్రిక):–ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆరుట్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న మహారాజ్ యూత్ భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మంచాల పిఏసీఎస్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా,బుట్టి కృష్ణ,కోరె బాబు,కంబాలపల్లి బుగ్గరాములు,మార లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్,నాయకులు కావలి బుగ్గరాములు,గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపల్ సమగ్ర అభివృద్ధి కల్పననే నా లక్ష్యం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 12,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నార్సింగి మున్సిపాలిటీ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్డు నెట్వర్కు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయుట కాలనీలలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించుటనే తన లక్ష్యమని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం నాడు ఆయన నార్సింగ్ మున్సిపల్ కార్యాలయంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ 81 కోట్ల రూపాయలతో మున్సిపల్ లో ఆవశ్యకమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేయుటకు ఆదేశించినట్లు తెలిపారు.20 కోట్లతో కోకాపేట్ విజేత సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న బ్రిడ్జి నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్డు అభివృద్ధి సుందరీకరణ,11.50 కోట్ల తో రాయల్ ఫంక్షన్ హాల్ నుండి నార్సింగ్ జంక్షన్ వరకు ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డు వెడల్పు , ఫుట్ పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం,13 కోట్లతో కోకాపేట్ సర్కిల్ నుండి గండిపేట్ సాయిబాబా గుడి వరకు బీటీ రోడ్డు వెడల్పు ఫుట్పాత్ నిర్మాణం డివైడర్ నిర్మాణం,10. కోట్లతో మంచిర్యాల బాలాజీ నగర్ యందు మెయిన్ రోడ్డు కల్వర్టు నుండి మూసీ నది వరకు బాక్స్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసి రానున్న రోజుల్లో ఇంకా ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్...



రాజేంద్రనగర్ ప్రతినిధి, మార్చి 12,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి ఆర్బి నగర్ లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గన్ మేన్ రవి నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, కె. చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, నీరటి రాజు , కోనమల్ల శ్రీనివాస్, ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# మీడియాలో సృజన స్వేచ్ఛ, సభ్యతా విలువలు

ఎ.పి, తెలంగాణ రాష్ట్రాలలో సోషల్ మీడియా ద్వారా వివిధ పార్టీల ప్రతినిధులు, నాయకులు చేసిన వ్యాఖ్యానాలు, ప్రయోగించిన బూతు పురాణాలపై ఎడతెగని వివాదాలు నడుస్తున్నాయి. కేసులూ అరెస్టులూ ఎలా వున్నా ఆ ధోరణులు మాత్రం మారడం లేదు. సినీ మీడియా రంగాల్లో ఎప్పుడూ ముందుండే వాళ్లు సోషల్ మీడియాను కూడా వ్యాపార మార్గంలో మళ్లించి అనేక అవాంఛనీయ ధోరణులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో అసలు మీడియా, సోషల్ మీడియా ప్రయోజనాలు ప్రజా కోణం మరుగున పడిపోతున్నాయి. జాతీయ స్థాయిలో మీడియా స్వేచ్ఛ గురించిన పోరాటంతో సంబంధం లేని రాజకీయ తగాదాగా ఇది మారిపోయినట్టు కనిపిస్తుంది గానీ నిజానికి అదే కీలకమైన కోణం. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా మీకు ప్రాథమిక హక్కులంటే ఏమిటో తలకెక్కలేదని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓకా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసిందంటే ఇదెంత తీవ్రమైన పోరాటంగా వుందో అర్థమవుతుంది.ఇమ్రాన్ ప్రతాప్ గర్హి రాజ్యసభ సభ్యుడు. కాంగ్రెస్ తరపున ఎన్నికైన ఈయన ఉర్దూ భాషా కవి, అవార్డు గ్రహీత కూడా. కాంగ్రెస్‌లో చేరిన కొద్ది కాలంలోనే ఆయనను ప్రమోట్ చేసి ఎంపీగానూ మైనార్టీ సెల్ చైర్మన్‌గానూ నియమించారు. కవి సమ్మేళనాల్లో ఆయన కవితలు బాగా ఆకర్షిస్తుంటాయట. ఇటీవల ఆయన జామ్ నగర్‌లో సామూహిక వివాహాలకు హాజరైన సందర్భంలో చదివిన కవిత వీడియో పోస్ట్ చేశాడు. 'ఏ ఖూన్‌కే ప్యాసే బాత్ సునో..' అంటూ. రక్త పిపాసులారా ఈ మాట వినండి అని దాని అర్థం. ఈ 46 సెకండ్ల పోస్టుకు బాగా స్పందన రావడమే గాక కింద ఇది మత రాజకీయాలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్య అన్నట్టు స్పందనలు కనిపించాయి. వెంటనే జామ్‌నగర్ పోలీసులు ఇది భిన్న మతాల మధ్య విద్వేషాలు పెంచేవిధంగా వుందంటూ కిషన్ నందా అనే వ్యక్తి నుంచి ఫిర్యాదు వచ్చిందని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రతాప్ గర్హి ఇది నిజానికి ప్రేమను పెంచేందుకు ఉద్దేశించిందని వివరిస్తూ తనపై కేసు కొట్టేయాలని అహ్మదాబాద్ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. ప్రఖ్యాత కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్‌దో లేక హమీబ్ జలీద్‌తో కావచ్చని చాట్ జిపిటతో సహా చెబుతున్నాయని సమాధానంలో తెలియజేశారు (వాస్తవానికి ఇది ఫైజ్ పాటగా సినిమాల్లో కూడా వాడారు). ఈ పాట ద్వారా తాను ప్రేమ, అహింస సందేశం ఇవ్వడానికి ప్రయత్నించానని కూడా పేర్కొన్నారు. తాను ఏదో నేరం చేసినట్టు ఎఫ్ఐఆర్ కూడా చెప్పడం లేదని ఆయన వాదించారు. అయితే ఈ పాటలో పదాలు వింటే రాజ్యాన్ని ఎదుర్కోమని చెప్పడం స్పష్టంగా అర్థమవుతుందని ప్రాసిక్యూషన్ వాదించింది. విచారణకు నిందితుడు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు వంత పలికింది. మొత్తానికి అహ్మదాబాద్ హైకోర్టు ఎఫ్ఐఆర్ కొట్టివేయడానికి తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టుల ప్రభావం ఎంతటిదో తెలుసుగనక ఒక ఎంపీగా ప్రతాప్ గర్హి బాధ్యతగా వ్యవహరించాలని ఆయనకే సలహాలు ఇచ్చింది.ఈ దశలో తనపై పోలీసులు చర్య తీసుకోకుండా ఆపాలంటూ ప్రతాప్ గర్హి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కపిల్ సిబాల్ ఆయన తరపున వాదించగా జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఆయనపై కేసులో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గుజరాత్ పోలీసులను ఆదేశించింది. అంతకంటే కీలకంగా జస్టిస్ ఓకా చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఈ పాట మతానికి గానీ జాతికి గానీ వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. నిజానికి ఇది అహింసను బోధిస్తున్నది. మతంతో ఏ సంబంధం లేదు. ఏ విధంగానూ జాతి వ్యతిరేక చర్య కానేరదని పేర్కొంది. జస్టిస్ ఓకా మరో అడుగు ముందుకేసి కవిత్వాన్ని అర్థం చేసుకోలేకపోవడం పట్ల ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇదే సమస్య. ఎవరికీ సృజనాత్మకత పట్ల గౌరవం లేదు. మీరు అన్యాయానికి గురైనా ప్రేమతో తట్టుకోండని ఆ పాట చెబుతుంది. రక్తదాహం తీరని వారు మా మాట వినాలని అంటున్నది. మేము న్యాయం కోసం చేసే పోరాటంపై మీరు అన్యాయంగా దాడి చేసినా మేము ప్రేమతోనే ఎదర్కొంటామని ప్రకటిస్తున్నది" అని ఆయన వివరించారు. హైకోర్టు ఈ అంశాలను గమనంలోకి తీసుకోకపోవడం బట్టి చూస్తే దేశం ఎటు పోతుందో తెలియడం లేదని కపిల్ సిబాల్ వ్యాఖ్యానించారు. దీనిపై కోపగించుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మనం హైకోర్టు మీద వ్యాఖ్యలు చేయొద్దని అడ్డుతగిలారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు హైకోర్టుపై స్పందించకుండానే పోలీసులకు మాత్రం చురకలు వేశారు. 'పోలీసులు కూడా కొంతైనా సున్నితత్వం చూపించాలి, చదివి అర్థం చేసుకోవాలి. రాజ్యాంగం ఆమోదించిన 75 ఏళ్ల తర్వాత కూడా మీ పోలీసులు భావప్రకటనా రీతులు, వ్యక్తీకరణలు తెలుసుకోవాలని హితం చెప్పారు. ఇది కూడా తుషార్ మెహతాకు నచ్చలేదు. పోలీసులు కవిత్వం ఆస్వాదించాలనడం మరీ అతిశయంగా వుంటుందని వ్యాఖ్యానించారు. ఇది ఫైజ్‌ది కాదు రోడ్డు పక్క చెట్టు కింద కవిత లాంటిదేనని దెప్పి పొడిచారు. అంతకుముందు న్యాయమూర్తి మాటల్లో మహాత్మా గాంధీ కూడా అన్యాయాన్ని ప్రేమతో ఎదుర్కోవాలన్నారని చెప్పినప్పుడు ఈ కవితను మరీ మహాత్ముడితో పోల్చవద్దని అభ్యంతరం చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీం కోర్టు తీర్పు వాయిదా వేసింది గానీ పోలీసులు పెట్టిన కేసు, హైకోర్టు సమర్థన, తుషార్ మెహతా అదే వాదించడం పరిస్థితికి అద్దం పడుతుంది.సరిగ్గా ఈ కేసు విచారణ రోజునే సుప్రీంకోర్టులో యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ కీలక సూచనలు చేశారు. ఇవి నాణేనికి మరో వైపును కూడా చూపించాయి. అనేక సామాజిక అంశాలు చర్చకు పెట్టే అల్హాబాదియా ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు దుమారం రేపాయి. మీ తల్లిదండ్రుల శృంగారం పిల్లలు చూడటం దానిపై వారి భావనల గురించి రణవీర్ ఇటీవల ఒక షో లో అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైన తర్వాత ఆయన కార్యక్రమాలను నిలిపేస్తూ ఫిబ్రవరి 18న సుప్రీం కోర్టు ఉత్తర్వులిచ్చింది. దానిపై రణవీర్ అరెస్టు చేయొద్దంటూనే ఆయన కార్యక్రమాలను నిలిపేసింది. ఈ నిలిపివేతను తొలగించాలంటూ ఆయన తరపున న్యాయవాది అభినవ్ చంద్రచూడ్ పిటిషన్ వేశారు.తన క్లయింట్ పైన 280 మంది ఆధారపడి వున్నారనీ, అతనేదో అపహాస్యం కోసం కావాలని అలా మాట్లాడలేదని సంజాయిషీ ఇచ్చారు. దానిపై జస్టిస్ సూర్యకాంత్ నిలిపివేత ఉత్తర్వులను సవరిస్తూ రణవీర్ షో కొనసాగించడానికి అనుమతించారు. అదే సమయంలో నైతికత హుందాతనం పాటించాలనీ..భారతీయ సమాజంలో సువ్యవస్థితమైన నైతిక ప్రమాణాలకు అనుగుణంగా నడుచుకోవలని హితవు పలికారు.

# చిలకనగర్ ఉప్పల్ డివిజనుల బిఆర్ఎస్ – బిజెపి అధ్యక్ష పదవులు ఎప్పుడు?

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 12 ( తెలంగాణ పత్రిక ) కార్యకర్తల ఎదురుచూపులు అధ్యక్ష పదవిపై ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత పార్టీ పటిష్టతకు అధ్యక్ష పదవిపై ఆరాటం కార్యకర్తలలో పట్టు సడలింపు ఇరు పార్టీల కార్యక్రమాలలో సరిగా పనిచేయలేని కార్యకర్తలు,నాయకులు సైతం వెనుక వరుసలో ఉప్పల్ చిలుక నగర్, డివిజన్లో బి జె పి బి ఆర్ ఎస్ పార్టీలకు డివిజన్ల అధ్యక్షులు పదవులకు ఎదురుచూపులు చూస్తున్న పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రస్తుత ప్రభుత్వం పై ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ను గుర్తించి ఇరు పార్టీలు అధికారం చేతికించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి, అందులో భాగంగా ఇప్పటివరకు బిజెపి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష పదవులను ఏర్పాటు చేయలేకపోయాయి, కార్యకర్తలు నాయకులు పూర్తిస్థాయిలో నిచేయలేకపోతున్నారనేది వాస్తవం పదవి ఆశించే ఆశావహులు వారు వెంట ఉన్న కార్యకర్తలు నాయకులు మాకు పదవి వస్తుందో లేదో అనే ఉత్సాహంతో పనిచేయలేక పోతున్నాం అనేది పలు కార్యకర్తలు వాదన, దీనికి తోడు వర్గ పోరు, గత పది సంవత్సరాల నుండి దెనికి వెనకాడకుండా పార్టీ పటిష్టత కోసం పనిచేసి పలువురు నాయకులను గెలిపించి కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించి ఏ కష్టం వచ్చినా కార్యకర్తకు నేనున్నానని ముందుకు నడిచిన నాయకులు సైతం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిచేయకపోవడం కార్యకర్తలకు సరి అయిన న్యాయం జరగడం లేదు అని వాపోతున్నారు, ముఖ్యంగా బీజేపీ పార్టీలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిపించి అత్యధిక ఓట్లు గెలుచుకున్న నాయకులకు సైతం పదవి దక్కకపోవడం గమనహరం, కార్యకర్తలు ఎందరో ఉన్నా నాయకత్వ లోపమే కారణమని కొందరి వాదన, టిఆర్ఎస్ పార్టీలోనూ ఎందరో నాయకులు పార్టీ పెద్దలను నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలు ప్రస్తుత పరిస్థితిని చూసి సరిగా పనిచేయలేక అవుతున్నారనేది వాస్తవం, పదవి ఆశించిన నాయకులు సైతం మమ్మల్ని నమ్ముకున్న కార్యకర్తలకు కూడా న్యాయం చేయలేకపోతున్నాం అనేది వారి వాదన పనులు చేసుకోవాలన్న అధికార పార్టీ నాయకులకె అధికారులు సైతం పనిచేస్తుంన్నారని వారి వాదన, ఇప్పటికైనా పార్టీలు గుర్తించి అధికారంలో ఉన్న పార్టీ వై ప్రజలలో ఉన్న తీవ్ర వ్యతిరేకతను గుర్తించి పార్టీ అధ్యక్ష పదవులను ఏర్పాటు చేస్తే కార్యకర్తలు పూర్తిస్థాయిలో పనిచేస్తారని పనిచేసే వారికి అధ్యక్ష పదవులు దక్కాలని ఏ కార్యక్రమాలకైనా పార్టీలకు కార్యకర్తలే ముఖ్యమని కార్యకర్తలను పట్టించుకోకుండా ముందుకెళ్తే పార్టీలు బలహీన పడతాయని సరియైన కార్యకర్తలను నాయకులను గుర్తించి పార్టీలో ఉన్నత పదవులు ఇచ్చి పార్టీలను ముందుకు నడిచే విధంగా నాయకులు పార్టీ పెద్దలు ఇట్టి విషయాన్ని గ్రహించాలని ఇరు పార్టీల కార్యకర్తలు అంటున్నారు,

# మీ గత పాలనలోని చీకటి రోజులనే మళ్లీ తీసుకువచ్చారు: చంద్రబాబుపై జగన్ విమర్శలు...

- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలపై విద్యార్థుల నిరసన
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో పేద విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందన్న జగన్
- నిరుద్యోగ భృతి హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని విమర్శలు
- ప్రజల పక్షాన వైసీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టీకరణ



చంద్రబాబు గారూ పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే మీ కుట్రపై వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా 'యువత పోరు' ద్వారా గళమెత్తిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులపై పోలీసుల దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. పలుచోట్ల పోలీసులతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి ఈ సంవత్సర కాలంగా మీ ప్రభుత్వం పెడుతున్న కష్టాలపై విద్యార్థులు నిలదీశారని వెల్లడించారు. "చంద్రబాబు గారూ... నిరుద్యోగులు, విద్యార్థులు మీకు పంపిన తొలి హెచ్చరిక ఇది. పేదరికం వల్ల పెద్ద చదువులకు ఎవ్వరూ దూరం కాకూడదన్న దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం విద్యాదీవెన ద్వారా సంపూర్ణ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, వసతి దీవెన ద్వారా హాస్టల్, మెస్ ఛార్జీలను నేరుగా వారి తల్లులు, ఆ పిల్లల ఖాతాలకే జమచేస్తూ, అమలు చేసిన ఈ పథకాలను మీ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చింది. చంద్రబాబుగారూ... మీ గత పాలనలోని ఆ చీకటి రోజులనే మళ్లీ మీరు తీసుకువచ్చారు. 2024 జనవరి – మార్చి త్రైమాసికానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును ఏప్రిల్‌లో వెరిఫై చేసి, మేలో చెల్లించాల్సి ఉంది. అక్కడ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రతి త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున ఏడాదికి రూ.2,800 కోట్లు ఇవ్వాలి. వసతి దీవెన కింద హాస్టల్ ఖర్చులకు మరో రూ.1,100 కోట్లు ఇవ్వాలి. ప్రతి ఏడాదికి ఈ రెండు పథకాలకు రూ.3,900 కోట్లు ఖర్చు చేయాలి. కానీ చంద్రబాబుగారూ, మీరిచ్చింది కేవలం రూ. 700 కోట్లు. అదికూడా ఇప్పటికీ పూర్తిగా పిల్లలందరికీ చేరలేదు. దీని అర్థం పేద విద్యార్థుల చదువులు, వారి బాధ్యత విషయంలో మీరు తప్పించుకుంటున్నట్టే కదా? ఆ పిల్లల జీవితాలను అంధకారంలోకి నెడుతున్నట్టే కదా? చదువుకుంటున్న పిల్లలకు మీరు చేస్తున్న ద్రోహం కాదా? విద్యార్థులను ఇంతగా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు చంద్రబాబుగారూ?అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు లేదా అందాక నెలకు రూ.3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలంటే ప్రతి ఏటా రూ.7,200 కోట్లు ఖర్చు చేయాలి. కాని, గత ఏడాది బడ్జెట్లో ఒక్కపైసా కేటాయింపూ లేదు. ఈ ఏడాదికి కూడా ఒక్కపైసా కేటాయించలేదు. ఈ రెండేళ్లలోనే ప్రతి నిరుద్యోగికీ రూ.72 వేల చొప్పున బకాయి పడ్డారు. అలాగే వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తూ, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందనీయకుండా అడ్డుకోవడమే కాదు, పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదికూడా కాకముందే మిమ్మల్ని ప్రశ్నిస్తూ, నిరుద్యోగులు, ఇంతమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కడం ఎప్పుడైనా చూశారా చంద్రబాబుగారూ? ప్రజల పక్షాన నిలుస్తూ, విద్యార్థుల సమస్యలపై, వారికోసం చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ 'యువత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పిల్లలు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలందర్నీ అభినందిస్తున్నాను. అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థుల సహా అన్నివర్గాలకూ పార్టీ ఎప్పుడూ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నాను" అని జగన్ పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారు: రేవంత్ రెడ్డి

- నిరుద్యోగ సమస్య ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందన్న రేవంత్ రెడ్డి
- కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్న



తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ సమస్య అంశం తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ముఖ్యమంత్రి అన్నారు.గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను గతంలోనే చెప్పానని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేలకు పైగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లను విప్పుతూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో సంతలో సరకులా ప్రశ్నాపత్రాలను అమ్మారని ఆరోపించారు.30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ. 25 వేల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 1 లక్ష వరకు ఖర్చవుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని సూచించారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు ప్రాధాన్యత ఇచ్చామని, అందుకే రూ.21,650 కోట్లు కేటాయించామని చెప్పారు.

# రేవంత్ రెడ్డి... చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యారు: హరీశ్ రావు

- గవర్నర్ ప్రసంగంలో దశ, దిశ లేదన్న హరీశ్ రావు
- చేయనివి చెప్పినట్లు, ఇవ్వనివి ఇచ్చినట్లు అబద్ధాలు చెప్పారని మండిపాటు
- అబద్ధాలను నమ్మించడానికి గవర్నర్‌ను వాడుకోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు.గవర్నర్ ప్రసంగంలో దశ, దిశ లేదని అన్నారు. గత ఏడాది గవర్నర్ ప్రసంగానికి, ఈసారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏమీ లేదని పేర్కొన్నారు. గవర్నర్లు మారారు తప్పితే, ప్రసంగాలు మాత్రం మారలేదని ఎద్దేవా చేశారు. చేయనివి చేసినట్లు, ఇవ్వనివి ఇచ్చినట్లు, అబద్ధాలతో కూడిన ప్రసంగాన్ని ప్రభుత్వం గవర్నర్‌తో చెప్పించిందని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనమని అన్నారు. అబద్ధాల ప్రచారాన్ని నమ్మించడానికి గవర్నర్ ప్రసంగాన్ని వాడుకోవడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు."నిన్ను నువ్వు కనుగొనడానికి అత్యుత్తమ మార్గం ఇతరుల సేవలో నిమగ్నమవ్వడమే" అని మహాత్మాగాంధీ చెప్పిన మాటలతో గవర్నర్ 32 పేజీల ప్రసంగాన్ని మొదలు పెట్టారని అన్నారు. అయితే, నిజానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం కోసం ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పాలనలో జీవితాలు మారుతున్నాయని గవర్నర్ ప్రసంగంలో చెప్పారని, ఎవరి జీవితాలను మార్చారని ప్రశ్నించారు. లగచర్ల, న్యాలకల్, అశోక్ నగర్‌లో రైతులను, నిరుద్యోగులను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం...

## ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి





కల్లూరు మార్చి 12 (తెలంగాణ పత్రిక):కల్లూరు పట్టణం లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, పట్టణం మరియు కల్లూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు గురుకుల పాఠశాలలోని సుమారు 355 మంది 10 వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సత్తుపల్లి ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్ లు అందజేశారు. ఆశా స్వచ్ఛంగా సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నసేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు.. డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాల మరియు గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 10 వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్యాడ్ గిఫ్ట్ ను మీకు అందియడం జరుగుతుంది అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎందరో ఈ దేశంలో గొప్ప గొప్ప స్థాయికి ఎదిగారని మీరు కూడా ముందు ముందు మంచి భవిష్యత్తులో నిలబడాలని కోరుకుంటూ నా భార్య మీ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , నేను ఈ ప్యాడ్లు అందిస్తున్నాం అన్నారు. మేము గెలిచిన తర్వాత ఈ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రైతు అనే నినాదంతో ముందుకు సాగటం జరుగుతుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ మెస్ చార్జీలు పెంచడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థుల కు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కు ధన్యవాదాలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శన, ఉపాధ్యాయుల పాటలతో కార్యక్రమం ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎం ఈ ఓ , గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, కల్లూరు ఎఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, లక్కినేని కృష్ణ , కల్లూరు మండల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, కల్లూరు మండలం, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిత్యావసర సరుకులు అందజేత

కల్లూరు మార్చి 12 (తెలంగాణ పత్రిక):కల్లూరు అంబేద్కర్ నగర్ కాలనీ నందు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులు, ఒంటరి మహిళలల 21 కుటుంబాలకు బుధవారం కల్లూరు ఆర్డీవో రాజేంద్ర కుమార్ గౌడ్ ద్వారా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ మాట్లాడుతూ ఎక్కడో అమెరికా దేశంలో ఉండి ఎలాంటి పరిచయం లేని ఇక్కడ వ్యక్తులకు ఇంతటి గొప్ప సహాయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు ద్వారా అందిచటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ప్రకృతి మనకు ఏమి ఆశించకుండా స్వచ్ఛమైన గాలి, నీరు ఇస్తుందో అలాగే మనము కూడా సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలి అది మనిషిగా మన బాధ్యత అని ప్రతిఒక్కరు భావించాలి, ఎలాంటి పరిచయం లేనటువంటి కల్లూరు ప్రాంత పేద విద్యార్థులు మెడిసిన్, బీటెక్, ఫార్మసీ, నర్సింగ్ చదువుకునే వారికి సుమారు 36 లక్షలు అందించటం చాలా గొప్ప విషయం అన్నారు. అందులో బాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న మీల్స్ మరియు దుప్పట్లు పంపిణీ, ఎంపిపిఎస్ స్కూల్ కి సాయంత్రం స్నాక్స్ అందజేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి పిలిచినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది, పేద వారికి నావంతు పనిగా అర్హులుకు పెన్షన్ మరియు ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తెస్తే వెంటనే




సమస్యను పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు మాట్లాడుతూ సమస్య అని వచ్చిన విద్యార్థులు అర్జీలు పెట్టిన లబ్ధిదారులు అందరికి వెంటనే ఆర్థిక సహాయం అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ కి సభాముకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలు జరగటానికి సహకరించిన వంట వారు, వాలంటీర్లను ఆర్డీవో సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జేఎల్ ఉబ్బన నాగరాజు , పసుపులేటి వీర రాఘవులు, ఫౌండేషన్ వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను

# పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు



సుజాతనగర్ మండలం మార్చి 12 (తెలంగాణ పత్రిక) సుజాతనగర్ 19 న పాల్వంచలోని జగన్నాధపురం లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ము త్యాల విశ్వనాథం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు బుధవారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్లో రైతు సంఘం నాయకులు కార్యకర్తలు లతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రైతాంగ సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు పూర్తిగా రుణమాఫీ కాలేదని సాగునీరు పంట రుణాలను అందించడం లో ప్రభుత్వాలు విఫలమ య్యా రు అన్నారు అనంతరం సుజాతనగర్ రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు ఏఐకేఎస్ మండల సహాయ కార్యదర్శిగా కాట్రవుల రాములు ఉపాధ్యక్షులుగా కత్తి వెంకన్న ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొర్ర లక్ష్మణ్ గడ్డం రామారావు గౌరవ సలహాదారులు తాళ్లూరి పాపారావు భాగం శాసన భూషణం కుమారి హనుమంతరావు కుల్సోత్ శంకర్ ఎన్నుకున్నారు మండల కౌలురైతు సంఘం అధ్యక్షులు గా కత్తి వెంకన్న భూక్య ప్రతాప్ సింగ్ రైతు సంఘం మండల కౌన్సిల్ సభ్యులుగా 20 మంది ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు సిపిఐ నాయకులు భాగం శేషభూషణం బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ ముక్కెర మురళి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలి..!

## - సిద్దిపేట అంబేడ్కర్ సర్కిల్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు డిబిఎఫ్ పాదయాత్ర-

### - డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 12 ( తెలంగాణ పత్రిక ): రాష్ట్ర బడ్జెట్లో విద్యకు15 శాతం నిధులు కెటాయించాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో బుధవారం నాడు పట్టణంలో ని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్ బుధవారం పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎఒ అబ్దుల్ రెహమాన్ కు వినతిపత్రం అందజేశారు. ప్రారంభించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 6.3 శాతం నిధులు కేటాయించి హామీని తుంగలో తొక్కిందన్నారు ప్రారంభ మైన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని చెప్పారు.అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు.ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన, సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు.పొన్నాల చౌరస్తకు చేరుకున్న పాదయాత్రకు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎగొండ, జిల్లా ఉపాధ్యాక్షులు భీమ్ శేఖర్, పోతరాజు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, బెజ్జెంకి తిరుపతి, దశరథం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే

# వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 12 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు.ముందుగా గత నెలలో వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు.అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.రాబోయే నెలలో జరగనున్న భద్రాచలం శ్రీరామనవమి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో




నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షీటీమ్స్, భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని ట్వలిపారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పి భాను,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఐటీ సెల్ సీఐ నాగరాజు రెడ్డి మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తుడుం దెబ్బా ఆధ్వర్యంలో ఆదివాసి కమ్యూనిటీ హాల్ సాధనకై

## అన్ని ఆదివాసి సంఘాల సమన్వయంతో దమ్మపేటలో

# మార్చ్ 15తేదిన చేర్చా వేదిక (రౌండ్ టేబుల్ సమావేశం)

### ఓ ఆదివాసి రా...కదిలి రా

### మన హక్కుల సాధనకై

దమ్మపేట తెలంగాణ పత్రిక మార్చి 12 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో ఆదివాసి కమ్యూనిటీ హాల్ సాధనకై మార్చి 15వ తేదీన సమస్త ఆదివాసి పెద్దలు,యువత,అక్కలు,చెల్లెలు మరియు అన్ని ఆదివాసీ సంఘాల సహకారంతో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో దమ్మపేట కమ్యూనిటీ హాల్ స్థలం దగ్గర చేర్చా వేదిక (రౌండ్ టేబుల్ సమావేశం)అనే కార్యక్రమం జరపబడును,కావున మార్చి 15 ఉదయం 9 గంటలకి దమ్మపేట ఎమ్మార్వో ఆఫీస్ పక్కన మన ఆదివాసి కమ్యూనిటీ హాల్ స్థలం... కొమరం భీమ్,సోయం గంగుల విగ్రహాల దగ్గరికి ఆదివాసీలు అందరు రాగలరు,పార్టీలకు అతీతంగా, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ఆదివాసిల సంఘాల సమన్వయంతో,సమస్త



ఆదివాసిల సహకారంతో కమ్యూనిటీ హాలు సాధనకై చేర్చా వేదిక నిర్వహించడం జరుగుతుంది, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి ఇచ్చి అలిసిపోయాం...ఇక కార్యచరణ మొదలుపెడదాం? రా కదిలి రా... జై ఆదివాసి.. జై జై ఆదివాసి.. జై కొమరం భీమ్ మీ..బండారు సూర్యనారాయణ తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు

## ఎస్పీ ని ఆహ్వానించిన ఆరోగ్య మిత్రులు.

# ఈనెల 23న ప్రకృతి- ఆరోగ్య మహాసభ



కొత్తగూడెం ఆర్సి మార్చి 12 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ఈనెల 23వ తేదీన, కొత్తగూడెంలో జరిగే ప్రకృతి 'ఆరోగ్య-మహాసభలకు' హాజరుకావాలని ఆరోగ్య మిత్రులు ఎస్పీని కోరారు.బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఎస్పీ బి రోహిత్ రాజు ఐ.పీ.ఎస్. ని, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.23వ తేదీ, ఆదివారం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో, ప్రకృతి ఆరోగ్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభలలో శారీరక ఆరోగ్యం- మానసిక ఆరోగ్యం -సామాజిక ఆరోగ్యం, ల తో పాటు ప్రకృతి పర్యావరణ పరిరక్షణపై ప్రముఖ ప్రకృతి కవి డా. జి. జయరాజు, ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్, డా. ప్రత్యూష సుబ్బారావు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రమేష్ బాబు, జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు, నల్లగొండలో సహజ అడవి సృష్టికర్త, దుశర్ల సత్యనారాయణ లు పాల్గొని ప్రసంగిస్తారని నిర్వాహకులు తెలిపారు. మీరు కూడా ఈ సభలలో పాల్గొని సందేశం అందించాల్సిందిగా నిర్వాహకులు ఎస్పీ ని కోరారు.దీనికి ఎస్పీ స్పందిస్తూ.. అన్ని రకాల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందియమన్నారు. వారందరూ ఈ సభలకు హాజరై వివిధ రకాల ఆరోగ్యాలపై అవగాహనను పెంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎస్పీ ని కలిసిన సభ వారిలో కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, కో-ఆర్డినేటర్ జి. సుగుణారావు, బంగారి శంకర్ లు ఉన్నారు.

## ప్రధాన రహదారి విస్తరణ కోసం

# సీపీఎం సంతకాల సేకరణ

వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్ 12, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి నుండి జిల్లా కేంద్రం వరకు ప్రధాన రహదారి విస్తరణ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ రెండవ రోజు కొనసాగుతుంది. బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ప్రజల, ఆటో యూనియన్ నుండి సంతకాలు సేకరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు రోడ్లు వెడల్పు అయ్యాయని, వెల్దుర్తిలో మాత్రం రోడ్డు వెడల్పుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 19వ తేదీ లోపు ప్రభుత్వం రోడ్డు వెడల్పుపై ఒక ప్రకటన చేయాలని లేని పక్షంలో వెల్దుర్తి మండల కేంద్రం నుండి మెదక్ జిల్లా కేంద్రం వరకు సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతకాల సేకరణలో జిల్లా కార్యదర్శి మల్లేశం, మండలకర్యదర్శి, గౌరీ, పార్టీ సభ్యులు, బాబు, వెంకటి, సత్యం, సాయిలు, లక్షమ, శ్రీను, బాబు, బాలయ్య, ప్రశాంత్, నర్సింలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి

## మార్చి 15లోగా వంద శాతం ఆస్తి పన్ను వసూలు చెయ్యాలి.

## అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 12 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఉపాధి హామీ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అతను విద్యాచందన తో కలిసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ వారిగా పని దినాలు చేపడుతున్న పనులు, ఆస్తి పన్ను వసూలు పురోగతి, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ఎల్ ఆర్ ఎస్ పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలపై జిల్లాలోని తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం గల పనులు పై దృష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ఫారం పాండ్స్, ఫీడర్ ఛానల్ పనులు, రోడ్డు ఫార్మేషన్,ట్రెంచ్ వర్కులు, బౌండరీలు తదితర పనులకు సంబంధించి అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు. క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబలైజేషన్ ఎక్కువగా ఉండాలని, వారికి పని దినాలు కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో ఫారం పాండ్స్ కచ్చితంగా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో బోరు పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల వివరాల జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం పౌండ్స్ తవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, పందిరి సాగు, చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాలను పెంచడం కోసం, ఆనంద కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ప్రతి రైతు కచ్చితంగా ఫారం పౌండ్ లు ఏర్పాటు చేయవలసిందే అని ఆయన స్పష్టం చేశారు. మార్చి 31 వ తారీకు లోపల ఉపాధి హామీ పనులన్నీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా గ్రామాల అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసేలా, రేపు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఒకచోట ఇంకుడు గుంతలు తవ్వకాలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులన్నీటిని ఉపాధి హామీ పథకంలో కాకుండా గ్రామాల్లోని అందరి సమన్వయంతో నిర్వహించాలని దానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రహదారుల పక్కన ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపట్టిన నిర్మాణాలు అన్నింటి నీ జల సంచేయ్ జన్ భగీదారి ప్రోగ్రాంలో అప్లోడ్ చేయాలని, దాని ద్వారా దేశంలోని జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణాల్లో మొదటి నిలిచేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 15 తేదీలోగా జిల్లాలోని అన్ని ఆస్తి పన్నుల బకాయిలు 100% వసూలు చేయాలని పంచాయతీ సెక్రటరీలను కలెక్టర్ ఆదేశించారు. మార్చి 15 తరువాత ఎవరైతే బకాయిలు చెల్లించలేదో వారి వివరాలను ఫ్లెక్సీల ద్వారా గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని, లేదా ఇంటిముందు డప్పులు వాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్నులు ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ధరణి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో సమస్యలను సత్వరమే పరిష్కరించి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎల్ వన్ జాబితాను శనివారంలోగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీరాజ్ ఈ ఈ కాశయ్య, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, నలిని, డి ఎల్ పి ఓ సుధీర్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చంద్రుపట్ల హైస్కూల్లో పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణి



సత్తుపల్లి మార్చి 12(తెలంగాణ పత్రిక):సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు చంద్రుపట్ల హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎగ్జామ్ పాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, కల్లూరు ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూము నరసింహారావు, రాయి నాగేశ్వరరావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు, కొమ్మినేని శ్రీను ఆముదాల శ్రీను, భారతి రాజా , లింగనబోయిన నాగేశ్వరరావు, నెల్లూరు జగదీష్ , లింగనబోయిన వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మద్దిశెట్టి సామేలు ఇంటికి బీజేపీ జాతీయ నాయకులు డా. చినా రాము రాక



సత్తుపల్లి మార్చి 12(తెలంగాణ పత్రిక)బీజేపీ ఎస్సీ మోర్చాఎక్స్ నేషనల్ జనరల్ సెక్రటరీ మరియు అల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డా. చి నా రాము, అల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ జాతీయ మీడియా కన్వీనర్ ఎన్. శివ కుమార్, డి-నోటిఫైడ్ సంచార మరియు పాక్షిక సంచార కమ్యూనిటీల కోసం అభివృద్ధి మరియు సంక్షేమ బోర్డు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం తురక నరసింహ తదితరులు నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలోని అల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ నేషనల్ జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామేలు రావడం జరుగుతుందని అల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ నేషనల్ మీడియా కన్వీనర్ నీరకల్లు శివ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్కినేని శాంతమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు మార్చి 12 (తెలంగాణ పత్రిక)కల్లూరు పట్టణంలో యుపిఎస్ రోడ్ లో బుధవారం జరిగిన కీ.శే లక్కినేని శాంతమ్మ దశ దిన కర్మ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గోని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండలం, కల్లూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు..

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఎస్సై రమణారెడ్డి

కొత్తగూడెం ఆర్సి మార్చి 12 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.లక్ష్మీదేవిపల్లి- మండల పరిధిలోని. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లుగా లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. ఎస్ఐ పూర్తి కథనం ప్రకారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి గ్రామం లోని ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం రోజు ఉదయం మాటువేసి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లుగా ఎస్సై తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ పై కేసు నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు. మండలంలో అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ముర్రేడు వాగు నుంచి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే తనకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు.



## దొంగతనం కేసును చేదించిన సుజాతనగర్ పోలీసులు

### - దొంగతనం కేసులో ముగ్గురి నిందితుల రిమాండ్- 7,19,000 /-, అర తులం బంగారం, సాంసంగ్ మొబైల్ ఫోన్ స్వాధీనం

సుజాతనగర్ మండలం మార్చి 12( తెలంగాణ పత్రిక) సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో తేది 08.03.2025 నాడు సర్వారం గ్రామపంచాయతీ హలావత్ తండాలో జర్పల కిషన్ 49 సం "లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అనే వ్యక్తి యొక్క ఇంటిలో తలుపులు మరియు బీరువా పగలగొట్టి 5,20,000 రూపాయలు మరియు అర తులం బంగారపు వస్తువులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఈ క్రమంలో బుధవరం ఉదయం 07:30 గంటలకు సుజాతనగర్ ఎస్సై ఎం. రమాదేవి తన సిబ్బందితో వేపలగడ్డ రైల్వే బ్రిడ్జి వైపు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానస్పదంగా పోలీసు వెహికల్ ని చూసి పారిపోతుండగా అతనిని పట్టుకొని పంచుల్ని సేకరించి ఇంటరాగేట్ చేయగా అతను తన పేరు జరుపల నరేష్ అని చెప్పి తను తన సొంత బాబాయి అయిన జరుపులా కిషన్ వాళ్ళ ఇంట్లో వాళ్లు హైదరాబాద్ వెళ్లడం చూసి ఎవరూ లేని టైంలో తేది 07.01.2025 నాడు తెల్లవారుజామున నాలుగు గంటలకు తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బులు మరియు బంగారంతో పారిపోయి ఖమ్మం వెళ్లి అదే రోజు ఆ డబ్బులలో 20,000 పెట్టి ఒక మొబైల్ ఫోన్ కొన్నానని తెలిపి , అదేవిధంగా తను గతంలో సుజాతనగర్ చంద్రుగొండ జూలూరుపాడు కొత్తగూడెం ఏరియాలలో ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపరు వైరును దొంగలించాననీ ఆ కాపర్ వైరును కొత్తగూడెంలోని బెల్లంకొండ ఈశ్వర్ రావు అనే స్క్రాప్ షాప్ వ్యక్తికి అమ్మానని కూడా ఒప్పుకున్నాడు. అనంతరం సుజాతనగర్ ఎస్ఐ కొత్తగూడెంలోని మధుర బస్తికి వెళ్లి బెల్లంకొండ ఈశ్వరరావును పట్టుకుని విచారించగా అతను నరేష్ దొంగలించి తెచ్చి ఇచ్చిన కాపర్ వైరును కొన్నానని ఒప్పుకుని అట్టి కాపుర వైర్ ను అతను ఎక్కువ రేటుకు పాల్వంచలోని కొంచాడా సత్యం అని వ్యక్తి యొక్క స్క్రాప్ షాప్ లో వేసేవాడని ఒప్పుకున్నాడు. అనంతరం సుజాతనగర్ ఎస్ఐ పాల్వంచ వెళ్లి నారాయణమ్మ ట్రేడర్స్ అనే స్క్రాప్ షాప్ లో కొంచెం సత్యం అనే



వ్యక్తిని పట్టుకుని విచారించగా అతను కూడా బెల్లంకొండ ఈశ్వరరావు నుండి నరేష్ దొంగలించి తెచ్చి ఇచ్చిన కాపర్ వైర్ ను ఈశ్వరరావు అమ్మగా కొన్నానని ఒప్పుకున్నాడు.

నిందితుల వివరాలు:

ఏ -1) జర్పుల నరేష్ తండ్రి/ మంగిలాల్(లేట్), 34 సంవత్సరాలు, కులం: లంబాడ, వృత్తి: హమాలి కూలీ హలావాత్ తండ, సర్వారం గ్రామపంచాయతి, సుజాతనగర్ మండలం.

(ఇతని వద్దనుండి %=ం%.5,00,000 నెట్ కాష్ , ఒక మొబైల్ ఫోన్ మరియు అర తులం బంగారపు వస్తువులు సీజ్ చేయడం జరిగింది)

ఏ 2) బెల్లంకొండ ఈశ్వరరావు / తండ్రి: నారాయణ, 40 సం " కులం కమ్మ, పాత ఇనుప సామన్ల బిజినెస్, 9-4-50, నియర్ పోస్ట్ ఆఫీస్, మధుర బస్తీ, కొత్తగూడెం (ఇతని వద్దనుండి %=ం%.19,000 నెట్ కాష్ సీజ్ చేయడం జరిగింది) 3) కొంచాడ సత్యం తండ్రి/ ఆంజనేయులు, 52 %ఎతీం%, కులం: నాయుడు, స్క్రాప్ బిజినెస్ ఇం:నెం 21-1-206, నెహ్రూ నగర్, పాల్వంచ (ఇతని వద్దనుండి 2,00,000 నెట్ కాష్ సీజ్ చేయడం జరిగింది) ఈ పత్రిక మీడియా సమావేశంలో కొత్తగూడెం డి.ఎస్.పి రెహమాన్ , చుంచుపల్లి సిఐ ఆర్.వెంకటేశ్వర్లు , సుజాతనగర్ ఎస్సై ఎమ్. రమాదేవి , మరియు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసీ చెక్కును అందించిన ఎమ్మెల్యే గండ్ర



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,12(తెలంగాణ ప్రతినిధి): జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గోపగాని వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువ చ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రి, సెక్రటేరియట్ అధికారులతో మాట్లాడారు. గంటల వ్యవధిలోనే ప్రభుత్వం నుండి రూ.1,30,000/- ల విలువైన చెక్కును మంజూరు చేపించి, బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం సాయంత్రం సెక్రటేరియట్ లో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన వైద్య సాయం అందించేందుకు ఎల్వోసీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు



వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 12 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎల్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి కింది తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన కల్పించడం కోసమే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు వీరేందర్ అశ్విని పాల్గొన్నారు

## కొమ్మాల జాతర సైకిల్ స్టాండ్ రూ. 2.62 లక్షలు అధిక రేట్లు వసూల్ చేస్తే టెండర్ రద్దు చేస్తాం


### పంచాయితీ కార్యదర్శి శంకర్ రావు


వరంగల్ జిల్లా మార్చి12,తెలంగాణ పత్రిక:వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మి నరసింహస్వామి జాతర ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో వందలాది వాహనాల రాకతో కుమార్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో (టోల్ గేట్) సైకిల్ స్టాండ్ టెండర్ నిర్వహణ పట్ల బుధవారం కొమ్మాల గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి శంకర్ రావు వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకు గాను అదే గ్రామానికి చెందిన ఈర్ల ప్రవీణ్ రూపాయలు 2 లక్షల 62 వేలకు వేలంపాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ సైకిల్ కు రూపాయల 20 ద్విచక్ర వాహనానికి 30 రూపాయలు 3 వీలర్ వాహనానికి 50 రూపాయలు కారు ఆపై ఫోర్ వీలర్ వాహనానికి 100 రూపాయల చొప్పున వసూలు చేసుకోవాలని



టెండర్ దక్కించుకున్న ప్రవీణ్ కు ఆదేశించినట్లు తెలిపారు. టోల్ గేటు సైకిల్ స్టాండ్ నిర్వహణ ఈ నెల 12 నుండి 27 వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.(టోల్ గేటు) సైకిల్ స్టాండ్ వద్ద గ్రామపంచాయతీ నిర్ణయించిన ధరల కంటే అదనంగా వసూలు చేస్తే టెండర్ రద్దు చేస్తామని పంచాయతీ కార్యదర్శి హెచ్చరించారు. ఈ వేలం పాట కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మ్మాల జాతరలో పూర్తికానున్న ఏర్పాట్లు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్..





వరంగల్ జిల్లా మార్చి 12,తెలంగాణ పత్రిక:వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరను పునస్కరించుకొని ఈ నెల 14 న ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తుల కోసం సౌకర్యాల బండ్లు తిరుగుటకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతు పూర్తికానున్నాయని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభ బండ్లు తిరుగుటకు రోడ్లు వెడల్పు సదను చేయడంతో పాటు భక్తులకు మంచినీటి కోసం బోర్లు రిపేర్లు, స్థాన ఘట్టాలు కట్టడం అదేవిధంగా ఎలక్ట్రిసిటీ లైటింగ్, సీసీ కెమెరాలు పనులు వేగంగా పూర్తవుతున్నాయని వివరించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక నాయకులు కడారి రాజు, వీరాటి రవీందర్ రెడ్డిలతో కలిసి ఎప్పటికప్పుడు పరిశీలన చేపట్టి అధికారులతో సమన్వయం చేస్తున్నట్లు ప్రభాకర్ పేర్కొన్నారు. జాతర సందర్భంగా మరిన్ని సౌకర్యాలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. జాతర పనుల పట్ల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని సాయిలి ప్రభాకర్ వివరించారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ రూరల్, మార్చి 12,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లకు మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి శంకుస్థాపనలు చేశారు. జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలోని సీసీ రోడ్లకు, ములుగు మండలంలో ని అచ్చాయిపల్లి గ్రామంలోని సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వడదెబ్బపై కూలీలకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు)మార్చి12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రస్తుత వేసేవి కాలంలో పలు రకాల కూలీ పనులకు వెళ్తున్న కూలీలకు, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వడ దెబ్బ పై అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి జిల్లా వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, మండల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని పనికి ఆహార పథకం వెళుతున్న కూలీలకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించడమే కాకుండా వారు పనిచేస్తున్న చోట్ల త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని, అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలాలలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డ్రాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వేసవి కాలం ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను తనకు అందజేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కూలీలు ప్రతిరోజు 11 గంటల లోపే పనులను ముగించుకోవాలని, వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచనలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్, డి ఈ ఓ పాణిని, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందికి రూ. 7,700 జరిమానా




గజ్వేల్ ప్రతినిధి, మార్చి 12, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందికి రూ. 7,700 వేల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 12 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొన్నట్లు తెలిపారు. వారిని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి రూ. 7,700 జరిమాన విధించారని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ఎస్సీలకు 18% రిజర్వేషన్లు కల్పించండి

## ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేకు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీకృష్ణ ఎస్సీ నేతలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 12)రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీలకు 18 శాతం ఫండ్స్ కేటాయించేలా చొరవ చూపాలని ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గేను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కోరారు ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో పలువురు ఎస్సీ నేతలతో కలిసి ఖర్గేకు వినతిపత్రం అందజేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఇచ్చిన మేరకు చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ను అమలు చేయాలని ఖర్గేను వివేక్ వంశీకృష్ణ కోరారు రాష్ట్రంలో ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే వారికి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో మాల మహానాడు స్టేట్ జనరల్ సెక్రటరీ దుబ్బాక నవీన్ మహర్ తెలంగాణ స్టేట్ ఆర్ పి ఐ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్ స్టేట్ మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్ చేతన్ కుమార్ నర్సింగ్ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్ ఆకాష్ ఎర్రగడ్డ చంద్రశేఖర్ లాలపేట సమతా సైనిక్ దళ్ కోహిర్ మండల్ ప్రెసిడెంట్ బేగరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రావూస్ పాఠశాలను సీజ్ చేయాలి..!

## - విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన వివిధ విద్యార్థి సంఘాలు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 12 (తెలంగాణ పత్రిక): నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న రావూస్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలనీ, పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ పీ.డీ.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ, డి.ఎస్.యు, డీబీఎఫ్ సంఘాల నాయకులు సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారికి మరియు ఎంఈవో లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ డ్రైవర్ నిర్లక్ష్యం మరియు పరిమితికి నుంచి విద్యార్థులను తరలిస్తుండగా ఇటీవల చిన్నకోడూరు వద్ద రావు ప్రైవేటు పాఠశాల బస్సు బోల్తా పడిందని, ఈ ఘటనలో ఐదు మంది విద్యార్థులు గాయాలపాలయ్యారని అన్నారు. ఆర్టిఓ, విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే తరచు ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న జరిగిన ఘటనలో ఒక పాఠశాల బస్సులో మరొక పాఠశాలకు చెందిన విద్యార్థులను ఎక్కించుకుని తరలించారు.ఈ విధంగా చేయడం ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధమన్నారు.అదే విధంగా బురుజు వద్ద కమర్షియల్ బిల్డింగ్ లో రావూస్ పాఠశాల నిర్వహిస్తున్నారని గతంలో ఎన్నోసార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీస చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు బురుజు వద్ద నిర్వహిస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని ఎంఈవో ప్రభాకర్ రెడ్డిని కోరారు.ఇట్టి విషయం పై ఆర్టీవో అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్,ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను,అముదాల రంజిత్ రెడ్డి, ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కాసర్ల యాదగిరి, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకి విశేష స్పందన

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నిక్కత్ అంజుమ్




గజ్వేల్ టౌన్, మార్చి12,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్) లో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాబ్ మేళాలను స్థానిక నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల టిఎస్కెసి, ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ముతూట్ ఫైనాన్స్ కంపెనీ వారు పాల్గొనడం జరిగిందని, ఇందులో గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు 73 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ మినీజాబ్ మేళాలో 16 స్థానిక నిరుద్యోగ అభ్యర్థులు సంస్థలోని వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముతూట్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు గంగాధర్,శంకర్, టిఎస్కెసి కోఆర్డినేటర్ డా.కవిత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి.వెంకటేష్, ప్లేస్ మెన్ట్ అధికారి డా. విజయ భాస్కర్ రెడ్డి, టిఎస్కెసి మెంటర్ జబ్బర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ కింద చేపట్టిన పనులను నెలనెలలో పూర్తి చెయ్యాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి12 (తెలంగాణ పత్రిక): జిల్లాలో ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులను ఈ నెల చివరకల్లా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న పనులపైన పంచాయతీ రాజ్, డిఆర్డిఓ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ మరియు పాఠశాల లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్ పనులు గుర్తించివి త్వరగా ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఇది వరకు పూర్తనా పనులకు ఎఫ్ టి ఓ జెనరేట్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే డిఆర్డిఓ అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ మరియు పాఠశాల లో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలి. పనుల్లో వెనుకబడిన మండలంలో వేగవంతం చేయాలని పంచాయతీలకు డిఈ లకు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన పోరాడుతున్న సంస్థ భారతీయ కిసాన్ సంఘ్



నార్సింగి మార్చ్ 12 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శేరిపల్లి, శంకాపూర్,జప్తి శివనూర్ గ్రామాలలో భారతీయ కిసాన్ సంగ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కిసాన్ సంగ్ సభ్యులు మాట్లాడుతు రైతు సమస్యల పరిష్కార కోసం రైతుల పక్షాన నిలబడి పోరాడుతున్న సమస్త భారతీయ కిసాన్ సంఘ్ అని రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా భారతీయ కిసాన్ సంగ్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అని, విద్యుత్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మరియు మొదలగు సమస్యలు పరిష్కరించడంలో కిసాన్ సంగ్ ముఖ్య పాత్ర పోషిస్తుందిని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలకు బీమా సదుపాయం కల్పించాలని రైతుల పండించే పంటకు గిట్టుబాటు ధర రైతుల ప్రకటించే విధంగా అమల్లోకి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మకర్ నాగోజి, గణపురం స్వామి రెడ్డి, యెన్నం రామచంద్రారెడ్డి, కొన్యాల బుచ్చిరెడ్డి, సత్యపాల్ రెడ్డి, నరేష్, సోమరాజు, రమేష్, గజవెల్లి రాములు, ఇండ్ల బిక్షపతి, అంజయ్య, పండరి గౌడ్, రాములు, కిష్టయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# మనుషుల దాహార్తి తీర్చే చలివేంద్రం ఏర్పాటు ఎంతో అభినందనీయం



మెదక్ జిల్లాతెలంగాణ పత్రిక మార్చ్ 12 చిన్న శంకరంపేట వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని స్థానిక తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. ఎన్నారై దాత ప్రముఖ సంఘ సేవకుడు శంకరంపేట నివాసి కంజర్ల చంద్రశేఖర్ స్థానిక బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో గొప్ప విషయమని మునుముందు అనేక కార్యక్రమాలు చేసి ప్రజల దీవెనలు పొందాలని తాసిల్దార్ అబ్దుల్ మనం సూచించారు ఈ కార్యక్రమంలో కోడూరు నరేష్, ఉడుత శ్రీమన్, కుమ్మరి లింగం, ఉర్ద సత్యనారాయణ తదితరులు ఉన్నారు

# పండగ శుభాకాంక్షలు తెలిపుతూ సంతోషంగా హోలీ జరుపుకోవాలి

## - మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్, 12, (తెలంగాణ పత్రిక):ప్రజలు ఒకరి కొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. జిల్లా పోలీసు కార్యలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపుతూ అందరు ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా సంతోషంగా హోలీ పండగ జరుపుకోవాలని అన్నారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడపి జరిమానాలకు, రోడ్డు ప్రమాదలకు కారకులై జైలు పలు కావద్దని అన్నారు. హోలీ పండగ వేళ మన తోటి ఆడపడుచులపట్ల గౌరవప్రదంగా నడుచుకోవాలని, పండగ వేళ అనవసరంగా కొత్త చిక్కులు కొని తెచ్చుకోవద్దని అన్నారు. గొడవలకు పాల్పడితే అస్సలు ఉపేక్షించేది లేదని, చర్యలు తీవ్రంగా ఉంటాయి అని అన్నారు. గతంలో పండగ వేళ మద్యం మత్తులో చెరువులు, కుంటల వద్ద స్నానాలకు వెళ్ళి ప్రమాదాలకు గురి అయి ఎన్నో కుటుంబాలకు విషాదాన్ని మిగిల్చారని అన్నారు. మద్యం మత్తులో ఎవరు కూడా చెరువులు కుంటల వద్దకు వెళ్ళి ప్రమాదాలకు గురి కావద్దని అన్నారు. చిన్న పిల్లలు తమ తల్లి తండ్రుల సమక్షంలోనే స్నానాలకు వెళ్లాలని, అతి ఉత్సాహంతో ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు భాధ్యతగా దృష్టి పెట్టాలని, మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలోనే ఉంటుందని అన్నారు.మన ఆనందం శాశ్వతం కావాలి, కానీ క్షణికానందం కోసం హోలీ పండగ వేళ తప్పులు చేసినా, ప్రమాదాల బారినపడినా, మీ అజాగ్రత్త వల్ల మరొకరు ప్రమాదానికి గురైనా మీ కుటుంబం మొత్తానికి హోలీ పండగ ఓ చేదుజ్ఞాపకంగా మిగిలి పోతుందని అన్నారు.మద్యాహ్నం 12 గంటల వరకు జరుపుకొని తరవాత ఎవరు రోడ్ల పైకి రాకుండా ఎవరి ఇంటి వద్ద వారు సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ హోలీ పండగ మీ జీవితాన్ని రంగులమయం చేయాలని కోరుకుంటూ అందరికి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, బండ్ల స్వామి



గజ్వేల్ టౌన్, మార్చి 12,(తెలంగాణ పత్రిక):మల్లన్న సాగర్ ముంపు గ్రామం అయిన ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన నాయిని మల్లేశం తండ్రి కిష్టయ్య గత 20సంవత్సరాలుగా గజ్వేల్ ప్రాంతంలో చిరు వ్యాపారం నడుపుకుంటూ దాబా మల్లేశంగా గుర్తింపు పొందారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న భూమిని కోల్పోయి, ప్రాజెక్టుకు సంబందించిన నష్ట పరిహారం, ప్యాకేజిలు రాకపోవడంతో అప్పుల పాలై, మనోవేదనకు గురై, ఆరోగ్యం క్షిణించి మరణించాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం నుండి రావాల్సిన నష్ట పరిహారం ఇప్పించే దిశగా చర్యలు తీస్కుంటానని హామీ ఇచ్చారు. సిఐటియు నాయకులు బండ్ల స్వామి మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## పలువురికి సిఎంఆరెఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే



గజ్వేల్ టౌన్, మార్చి 12,(తెలంగాణ పత్రిక):సిఎం సహాయనిధి పేదలకు వరమని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన మొహమ్మద్ ఆబిద్ కు 60,000రూపాయలు, ఏడెల్లి శ్రీనివాస్ కు 50,000 రూపాయలు, రెడ్డిగారి మల్లా రెడ్డి కు 60,000 రూపాయలు, బండి శ్రీకాంత్ కు 60,000రూపాయల చెక్కులను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి బాధితులకు అందజేశారు.

## పరీక్షా ప్యాడ్స్ ను పంపిణీ చేసిన రణం



దుబ్బాక ప్రతినిధి, మార్చి12(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్స్ ను బుదవారం రణం శ్రీనివాస్ గౌడ్ అందించారు.ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు, చదువుకొని మంచి మార్కులు తీసుకురావాలని పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా, భావించి చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సర్వుగారి యాదవరెడ్డి, యాదగిరి మాజీ ఎంపిటిసిలు తిరుపతి, దేవేందర్, నాయకులు న్యాలపల్లి లక్ష్మన్, వైకుంఠం రవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం....



నంగునూరు, మార్చి 12 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని సిద్ధన్నపేట నుండి రాంపూర్ వరకు రూ. 3.07 కోట్లతో బి. టి. రోడ్డు మంజూరు చేయించినందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చిత్రపటాలకు రైతులు బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా సిద్ధన్నపేట రాంపూర్ రహదారిని నిర్మించాలని కోరుతున్న తమ కోరికను నెరవేర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తుల జనార్దన్ రెడ్డి, వంగర మల్లారెడ్డి, పూలగూర్ల కనకారెడ్డి, బెదురు మల్లేశం, గజ్జల సతీష్ రెడ్డి, గజ్జల ప్రతాపరెడ్డి, తిరుపతి రెడ్డి, డాకూరి వెంకట్ రెడ్డి, రాముల పేట తిరుమల రెడ్డి, డాకూరి కోటేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గజ్జల రాజిరెడ్డి, రణదీప్ రెడ్డి, సాయి, సందీప్, ప్రభాకర్ రెడ్డి, మధు రెడ్డి, నాగరాజు రెడ్డి, అజయ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం




నంగునూరు, మార్చి 12 (తెలంగాణ పత్రిక):సిద్దిపేటకు చెందిన శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 220 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు దంత వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు, టూత్ పేస్టులు అందించారు. దంతాల సంరక్షణపై సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర లావణ్య, కరస్పాండెంట్ అంజయ్య, డాక్టర్ సాహితీ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మకు అధనపు కలెక్టర్ చే సత్కారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 12 రాజాపేట మండలం నమిల అంగన్వాడి టీచర్ గిరెడ్డి పద్మను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపిక చేయగా బుధవారం అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ చేతుల మీదుగా సత్కారం పొందారు.జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గిరెడ్డి పద్మను శాలువాతో సత్కరించి,ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్,పిడి నరసింహారావు, సిడిపిఓ స్వరాజ్యం,సూపర్వైజర్ రమణ,తోటి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఆగిపోయిన రోడ్డు పనులకు అనుమతులు... ఫలించిన హరీష్ రావు కృషి

### - సిద్దిపేట నియోజకవర్గంలో 18 బిటి రోడ్లు.. రూ.45.15 కోట్ల పనులకు అనుమతులు.-మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 12 (తెలంగాణ పత్రిక): ఆగిపోయిన రోడ్లు పునర్నిర్మాణం చేపట్టి ప్రజలకు సౌకర్యవంతంగా రోడ్డు పనులు పూర్తి చేయాలని పలుమార్లు లేఖలు వ్రాసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లన హరీష్ రావు తను చేసిన ప్రయత్నం ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మం జూరు అయిన బిటి రోడ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆపనులను రద్దు చేసారని.. రద్దు అయి ఆగిపోయిన పనులకు ప్రారంభించాలని ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గత ప్రభుత్వంలో మంజూరు అయిన పనులు కక్ష పూరితంగా రద్దు చేసి పనులు అపారని... నియోజకవర్గంలో గత ప్రభుత్వం లో బిటి రోడ్ల నిర్మాణాలకు రూ.45.15 కోట్లు మంజూరు చేసామని ఈ ప్రభుత్వం రాగానే అ రోడ్ల పనులు రద్దు చేశారన్నారు. రద్దు చేసిన పనులకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ఈ సందర్భంగా రద్దైన పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వేంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన 18 బిటి రోడ్ల పనులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రజల పక్షాన సంబంధిత మంత్రికి, ఉన్నతాధికారులకు పలుమార్లు లేఖలు పంపారు, వారి దృష్టి కి తీసుకెళ్లారు.. హరీష్ రావు గారి చొరవ కృషి ఫలితంగా నేడు రద్దు అయిన పనులకు అనుమతులు లభించాయి. రామంచ – చంద్లాపూర్ పిఆర్ రోడ్డు నుండి సిరిసిల్ల కు అనుసంధానం చేసే రోడ్డు వరకు బిటి రోడ్డు మరియు డ్రెయిన్ నిర్మాణం. రూ. 1కోటి 97 లక్షలు... పెద్దకోడూర్ గ్రామం నుండి చిన్నకోడూర్ గ్రామం వరకు రాజీవ్ రహదారి ని కలిపే రోడ్డు రూ. 1కోటి 52 లక్షలు...కిష్టాపూర్ గ్రామం ఎస్సీ కాలనీ నుండి గుండారం వరకు రోడ్డు మీద బిటి రోడ్డు నిర్మాణం రూ. 2కోట్ల 65 లక్షలు...సిద్దిపేట హుస్నాబాద్ రోడ్డు నుండి మిట్టపల్లి – మందపల్లి రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణం రూ. 4కోట్లు లక్షలు...బక్రిచెప్యాల గ్రామం నుండి దర్గా దుద్దెడ వరకు రోడ్డు మీద బిటి రోడ్ నిర్మాణం రూ. 3కోట్ల 43 లక్షలు...గట్లమల్యాల రోడ్డు నుండి ఆరేపల్లి మీదుగా కొండంరాజపల్లి వరకు బిటి రోడ్డును నిర్మాణం – రూ. 4కోట్లు లక్షలు...రంగాయపల్లి గ్రామం నుండి తెనుగువానిపల్లి వరకు రోడ్డు మీద బిటి నిర్మాణం %–% రూ. 2కోట్ల 66 లక్షలు..మాచాపూర్ – రంగాయపల్లి పిఆర్ రోడ్ నుండి జంతు హాస్టల్ ద్వారా బిటి రోడ్ నిర్మాణం –రూ. 1కోటి 23 లక్షలు..రాజీవ్ రహదారి నుండి పొన్నాల పిఆర్ రోడ్డు వరకు జంతు హాస్టల్ ద్వారా బిటి రోడ్ నిర్మాణం రూ. 2కోట్ల 44 లక్షలు... చిన్నగుండవెల్లి గ్రామం నుండి రాంపూర్ గ్రామానికి రోడ్డు మీద బిటి నిర్మాణం %–%రూ. 2 కోట్ల 25 లక్షలు...సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామం నుంచి ఇర్కోడ్‌కు వెళ్లే రోడ్డులో బి.టి రోడ్ నిర్మాణం %–% రూ. 4కోట్లు లక్షలు...సిద్దన్నపేట గ్రామం నుండి రాంపూర్ కు రోడ్డు నిర్మాణం రూ. 3 కోట్ల 7 లక్షలు... సికింద్లాపూర్ గ్రామం నుండి శివునిపల్లి మీదుగా చెర్లంకిరెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం %–% రూ. 3కోట్ల 60 లక్షలు... కస్తూరిపల్లి గ్రామం నుండి దర్గపల్లి గ్రామానికి రోడ్డు %–% రూ. 2కోట్ల 3 లక్షలు...జక్కాపూర్ గ్రామం 2బిహెచ్కే వద్ద ఆర్ మరియు బి రోడ్డు నుండి కోడివారి కాలనీ మీదుగా జక్కాపూర్ విట్టలాపూర్ పిఆర్ రహదారి వరకు బిటి రోడ్డు నిర్మాణం %–% 2కోట్ల 88 లక్షలు...కాచీర్‌పల్లి నుండి పిట్టలవాడ గంగాపూర్ గ్రామం వరకు రహ దారి నిర్మాణం %–% 1కోటి 67 లక్షలు...నాగరాజుపల్లి గ్రామం నుండి మాచిరెడ్డిపల్లి వరకు రోడ్డు నిర్మాణం %–% 1 కోటి...వెంకటాపూర్ గ్రామం నుండి అప్పలయచెరువు వరకు రోడ్డు నిర్మాణం %–% 75 లక్షలు... మొత్తం: 4515 (45 కోట్ల 15 లక్షల రూపాయలు పనులకు అనుమతులు వచ్చాయని తెలిపారు)

## పూర్తిస్థాయిలో....రుణమాఫీ కాలేదు.. రైతు భరోసా రాలేదు...

### - గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం చెప్పినవి అర్ధసత్యాలు

### - గడీల భైరవరెడ్డి, తెలంగాణ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు

నంగునూరు, మార్చి 12 (తెలంగాణ పత్రిక): రైతు భరోసా, రైతు రుణమాఫీ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ చేత తప్పుడు సంకేతాలు వచ్చునట్లు అసెంబ్లీలో మాట్లాడించడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గడీల భైరవ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీ రూ. 25 వేల కోట్లు మాఫీ చేసి, రైతు భరోసా ఇచ్చామని, వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చినట్లు ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో చెప్పించిందన్నారు. నిజానికి ప్రతి గ్రామములో సగం రైతులకు రుణమాఫీ మాఫీ కాలేదని వాపోయారు. మూడు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని గత సంవత్సరం నవంబర్ లో ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో ఉన్న రైతుల ఖాతాలో నేటికీ డబ్బులు పడలేదన్నారు. రైతు భరోసా మూడు ఎకరాలకు ఇచ్చినట్లు ప్రకటించినా ఆర్.ఎస్.ఆర్. ప్రకారము రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా రాలేదన్నారు. సన్న ధాన్యానికి రూ. 500ల బోనస్ ఇచ్చి, మొత్తం ధాన్యానికి ఇచ్చినట్లు గవర్నర్ చేత మాట్లాడించడం మంచి సాంప్రదాయం కాదన్నారు.

రుణ మాఫీ పూర్తి కాక, రైతు భరోసా పూర్తిగా రాక, రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయము, రైతు ఏడ్చిన రాజ్యం మంచిది కాదని పేర్కొన్నారు. రుణ మాఫీ కానీ రైతులకు మాఫీ చేయాలని, ఆర్.ఎస్.ఆర్. ప్రకారం కాకుండా అందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ కు సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 12 రాజపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను బుధవారం పలువురు ఆయన నివాస గృహంలో పుష్పగుచ్చము శాలువాతో సత్కరించి అభినందించారు.ఏబీవీపీ మాజీ మండలాధ్యక్షులు గుజ్జుక వెంకటేష్,ఉపాధ్యక్షులు నారెడ్డి శేఖర్ రెడ్డి,నర్సాపురం గ్రామ శాఖ మాజీ బిజెపి అధ్యక్షులు బాల్ద సతీష్ తదితరులున్నారు.

## మెదక్ జిల్లాలోలియంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చారిత్రాత్మకమైంది



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక మార్చ్ 12 చిన్న శంకరం పేట మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో హలవత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ ఒక్కటే రోజున 11 వేల కోట్ల రూపాయల విడుదల చేయడం మెదక్ నియోజకవర్గ మైనంపల్లి రోహిత్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 200 కోట్లతో 25 ఎకరాలలో రామాయంపేటలో నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తెలంగాణ మానవ వనరులు ప్రపంచంతో పోటీపడేలా కావలసిన నిధులు కేటాయించి విద్యపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడుతున్నందున ఒకటే రోజున 55 అసెంబ్లీ నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఒక్కో క్యాంపస్ నిర్మాణానికి రూ. 200 కోట్లు చొప్పున మొత్తం 11 వేల కోట్ల రూపాయలు కేటాయించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ముక్యంగా మెదక్ మైనంపల్లి రోహిత్ గారు ప్రత్యేక చొరవతో 119 నియోజకవర్గ లలో మెదక్ నియోజకవర్గంను ముందుచి నిధులు తేవడం హర్షించదగ్గ విషయం మెదక్ నియోజకవర్గం ఆదర్శనంగా ఉంచాలని నిధుల వరద పారిస్తున్నారు మరియు మెదక్ ను విద్యా హాబ్ గా తీర్చిదిద్దాలని లక్ష్యం తో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీతోపాటు, నవోదయ స్కూల్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కళాశాలను మెదక్ నియోజకవర్గం లో నెలకొల్పడం ఇవి కేవలం ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలలోనే మంజూరి చేఇంచిన మెదక్ %మీూా% యాంగ్ అండ్ డైనమిక్ మైనంపల్లి రోహిత్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో హలవత్ మోహన్ నాయక్, శంభుని రాజ్ కుమార్, సింగమొల్ల ఉదయ్ కుమార్ గార్లు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించినఆలయ ట్రస్ట్ సభ్యులకు సత్కారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 12 రాజపేట మండలం రేణికుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రధమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరు రోజులపాటు ఘనంగా సాంప్రదాయంగా నిర్వహించిన ట్రస్ట్ సభ్యులను రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు సత్కరించి అభినందనలు తెలిపారు. మొదటగా ఆలయంలోని సకల దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్ట సభ్యులు వట్టం రాఘవేందర్,కూర బద్రీనాథ్,నాగిరెడ్డి,ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్,నంగునూరు రాజు,పెద్ది సంతోష్,ఉప్పల రమేష్,నంగునూరు సోమయ్య తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

### - పెండింగ్ బిల్లలు విడుదల చేసే వరకు ఉద్యమిస్తూనే ఉంటాం- శీరంగాపూర్ మండల మాజీ సర్పంచులు




శ్రీరంగాపూర్ మండల్ మార్చి 12 తెలంగాణ పత్రిక: మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్ మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులకై అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు మాజీ సర్పంచ్లను ముందస్తుగా అరెస్టు చేసి శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది నాగరాల మాజీ సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ నాగసానిపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు తాటిపాముల మాజీ సర్పంచ్ ఎ.సత్యనారాయణ యాదవ్ ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదు, మా పెండింగ్ బిల్లలు విడుదల చేసే వరకు ఉద్యమిస్తూనే ఉంటాం అని అన్నారు.

## సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అరెస్ట్



యాదాద్రిభువనగిరి జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక) మార్చి12 రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని బుధవారం వేకువ జామున రాజపేట పోలీసులు అరెస్టు చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ముట్టడికి బయలుదేరకుండా గుంటి మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని అరెస్టు వల్ల సమస్యలు పరిష్కారం కావని అన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



మునగాల – ప్రతినిధి మార్చి 12, (తెలంగాణ పత్రిక) మునగాల మండల పరిధిలోని, తాడ్వాయి, ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు. చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు మునగాల ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఈ.రామ్మూర్తి, సీఆర్పీ కామల్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తూరి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరాం నాగార్జున, పాఠశాల ఓఎస్ రవి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు

మునగాల – ప్రతినిధి, మార్చి 12, (తెలంగాణ పత్రిక) ఆటో డ్రైవర్లు పరిమితి మించి కూలీలను ఆటోలో తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న 5 ఆటోలను మండల కేంద్ర శివారులో పట్టుకొని బుధవారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆటోలకు నిబంధనల ప్రకారం చాలన్ విధించారు. అనంతరం ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెషన్ ఎస్ఐ గోపాల్ రెడ్డితో కలిసి ఆటో డ్రైవర్లకు కూలీలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటోచోదకులు డ్రైవింగ్ సీట్ కిరువైపులా కూలీలను కూర్చోబెట్టుకోవటం గాని, పరిమితికి మించి కూలీలు ఎక్కించుకున్న చర్యలు తప్పవన్నారు. ఆటో చోదకుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోకు ఆర్సి పొల్యూషన్ క్లియరెన్స్ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్వింనింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

### ప్రయోగాలపై ఆసక్తి కనబరిచిన విద్యార్థులు





శ్రీరంగాపూర్ మార్చి 12 తెలంగాణ పత్రిక: ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా నేడు శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్ పాఠశాలను సందర్శించారు. ఉదయం ప్రార్ధన సమయం మొదలుకొని సాయంత్రం పాఠశాల సమయం ముగిసే వరకు పాఠశాలలోనే ఉండి ఆ పాఠశాలలలోని వివిధ రకాల ప్రయోగశాలలు, తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాలలోని పలు ప్రయోగశాలను సందర్శించి ప్రయోగ నిర్వహణ పద్ధతులను తెలుసుకున్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్లో వివిధ సైన్స్ ప్రాజెక్టుల తయారు చేయడానికి కావలసిన పరికరాల గురించి తెలుసుకున్నారు. భౌతిక, రసాయన, జీవ శాస్త్రానికి సంబంధించిన ప్రయోగాశాలలను పరిశీలించి ప్రయోగాల నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్ ని సందర్శించి కంప్యూటర్ యొక్క విడి భాగాల గురించి, వివిధ సాఫ్ట్వేర్ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. డిజిటల్ ల్యాబ్ లో పాఠ్యాంశాలను దృశ్య మాధ్యమంలో తిలకించారు. స్పోర్ట్స్ గదిని పరిశీలించి వివిధ ఆటల పరికరాలు, ట్రోఫీలను పరిశీలించారు. ట్విన్నింగ్ కార్యక్రమం మంచి కార్యక్రమమని, ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో బడి మానకుండా ఉన్నత చదువులు చదివి గొప్ప స్థానాలు అలంకరించి దేశ సేవలో పాల్గొంటామని విద్యార్థులు పేర్కొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ నరేష్, వివిధ విషయాలమీద ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రయోగాల గురించి చక్కగా వివరించారు. విద్యార్థులకు సహకరించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.రవీందర్ రెడ్డి, జి.మోహన్ రాజు, వసంతపురం రాజు, కె. దావోదర్ బాబు, బీసీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే

# పరిశీలన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు మార్చి12(తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండలం కంచిరావు పల్లిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ బుకింగ్ పంటల నమోదుసర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. వేసిన పంటల వివరాలను రైతులను అడిగి తెలుసుకు న్నారు. పంటలకు వాడిన ఎరువులు ఇతర వివరాలను అడిగారు.క్రాప్ బుకింగ్ సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఎండిన పంటలకు ముప్పై వేల నష్టపరిహారం అందించాలి



మునగాల-ప్రతినిధి, మార్చి 12, (తెలంగాణ పత్రిక) ఎండిన పంటలకు ముప్పై వేల నష్టపరిహారం అందించాలని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా అన్నారు. బుధవారం రేపాల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఎండిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. శ్రీరాంసాగర్ ద్వారా రైతాంగానికి నీరందించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విధానాలతో రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి విడుదల షెడ్యుల్ ను నమ్మి రైతులు బోరు బావుల కింద వరి వేశారని తెలిపారు. వేసంగిలో పంటలు సాగు చేసిన రైతులు నిలువునా మునిగారని చెప్పారు. కాల్వకు సరిపడా నీటిని విడుదల చేయకపోవడం విడ్డూరంగా వుందన్నారు. పంటలు ఎండిపోవడంతో రైతులు అప్పుల పాలైయ్యారని చెప్పారు. తీరా పొట్ట దశలో పొలాలు ఎండి పోతున్నా పట్టించుకునే దిక్కేలేదన్నారు. ఇప్పటికే 30వేల రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు అప్పుల పాలైయ్యారని తెలిపారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా ఐదు వందల బోనస్పూర్తిస్థాయిలో అందలేదన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. ఆరు గ్యారెంటీ లు అమలుకు నోచుకోలేదన్నారు. అమలు కాని హామీలిచ్చి ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలోకలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనచేపడతామని హెచ్చరించారు. ఈ పోరుబాట కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులుతుమ్మ సతీష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు పేర్ల వెంకన్న, పార్టీ శాఖా కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు, గుండు వీరయ్య, గంట వెంకటేశ్వర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందు తుంది

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 12 మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంది మహిళా సాధికారతకు తోడ్పడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ,ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు, ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు.ఒక్కాపుడు మహిళలు కంటే ఇప్పుడు మహిళలు అన్ని రంగాలల్లో ముందు ఉంటున్నారన్నారు.మహిళా సంక్షేమం కోసం మహిళ స్త్రీ సంక్షేమ శాఖ ద్వారా అమలు అవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. మహిళా సంఘాల ద్వారా జిల్లాలోని మహిళలు ఆర్థికంగా ఎదగలన్నారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తీ మాట్లాడుతూ అమ్మను పూజించాలి ,భార్యను గౌరవించాలి అన్ని విధాలుగా మహిళలను అన్ని రంగాల్లో ముందుకు పోవాలన్నారు.మహిళలు కోటీశ్వరులు కావాలనే ఉద్దేశం మన ముఖ్యమంత్రి ది అని అందుకు ప్రభుత్వం మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభ రాణి , జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సఖి కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, జిల్లా ట్రెజరీ అధికారికి సంపూర్ణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ, సీడీపీఓలు.జ్యోత్స్న.శైలజ.స్వరాజ్యం. రమ. శశికళ.జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది..మహిళా సాధికారత టీం.మరియు.అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సంబంధిత అధికారులు, మహిళలు పాల్గొన్నారు

# ఆర్టీఐ ఏఎఫ్ మండల అధ్యక్షుడిగా మిడిసినమెట్ల సతీష్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 12 సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ నేరేడుచర్ల మండలం అధ్యక్షులు గా మిడిసినమెట్ల సతీష్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ,ప్రధాన కార్యదర్శి జానకిరామ్ సూచనల మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని, సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆక్రమణకు గురైన

# ప్రభుత్వ భూమిని విడిపించండి

### - టీపన్ సహాయంతో రీసర్వే చేయించండి - రేవల్లి నక్ష బాటను పునరుద్ధరణ చేయాలి - తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన గ్రామ ప్రజలు





ఊరుకొండ మార్చి12 ( తెలంగాణ పత్రిక ) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రీసర్వే నిర్వహించి వాటిని సంరక్షించాలని బుధవారం ఊరుకొండ గ్రామస్తులు మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు అలాగే మండల తహసీల్దార్ కి ఈ సమస్య పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఊరుకొండ గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఊరుకొండ మండల పరిధిలోని జడ్చర్ల కల్వకుర్తి జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి ప్రభుత్వ భూములైన సర్వేనెంబర్ 400, 310 భూములకు అనుకుని ఉన్న కొత్తగా ఏర్పాటు చేసిన వెంచర్ల నిర్వాహకులు ప్రభుత్వ భూములను సైతం అక్రమంగా కబ్జా చేశారని ఆరోపించారు.

అప్పట్లో సర్వేనెంబర్ 400లో మైనారిటీలకు స్మశాన వాటికకు కేటాయించిన స్థలాన్ని సైతం కబ్జా చేశారని అట్టి స్థలాన్ని రీసర్వే నిర్వహించి హద్దులు చూపించి మైనార్టీల స్మశాన వాటికకు కేటాయించాలని తెలిపారు.అదే విధంగా మండల కేంద్రంలోని సర్వేనెంబర్లు 403,400 లో ఊరుకొండ గేటు జాతీయ రహదారి నుండి రేవల్లి గ్రామానికి పోయే నక్షబాట (డొంకబాట) సైతం వెంచర్ నిర్వాహకుల ఆక్రమణకు గురైనదని ఇట్టి నక్ష బాటను పునరుద్ధరించి రీసర్వే నిర్వహించి రైతుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరుకొండ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 401, 402, 403, 410 లలో వెంచర్లు ఏర్పాటు చేసిన వెంచర్ నిర్వాహకులు తమ వెంచర్ కు అనుకొని ఉన్న సర్వేనెంబర్ 400,310 ప్రభుత్వ భూములను సైతం కొంతమేర ఆక్రమించుకొని అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు.అప్పట్లో ఇట్టి సర్వే నెంబర్ లపై సర్వే నిర్వహించిన అధికారులు టిపన్ సర్వే నిర్వహించకుండా టిపన్ ఉన్నా లేదని కేవలం వెంచర్ నిర్వాహకుల లబ్ధి కోసం గ్రామ నక్ష(గ్రామ కంఠం) సర్వే నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని అధికారులను ప్రశ్నించారు. ఇట్టి సర్వే నెంబర్ లను టీపన్ ద్వారా రీసర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను, ఈ సర్వే నెంబర్లకు అనుకుని ఉన్న దేవాలయ భూములను కాపాడాలని లేని యెడల రానున్న రోజుల్లో ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తూ ఉద్యమాలు చేపడుతామని అధికారులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 404 లో 2008వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన వెంచర్లో ఇందిరమ్మ అవాస్ యోజన పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇచ్చిన ఇండ్లకు రోడ్డు మార్గాన్ని సైతం కబ్జా చేశారని సర్వే నిర్వహించి

ఆక్రమనకు గురైన రోడ్డును సైతం పునరుద్ధరణ చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడిన మండలం కావున మండల కేంద్రంలో కొత్త భవనాల కట్టడానికి ప్రభుత్వ భూములు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత మండల రెవెన్యూ అధికారులకు ఉన్నదని ఇప్పటికైనా ఇట్టి భూములను టిపన్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను మరియు, నక్షబాటలను గుర్తించి హద్దులు నిర్వహించాలని మండల రెవెన్యూ అధికారి తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ గ్రామస్తులు ఆరిఫ్,మ్యాకల శివ, ఆదినారాయణ సంతోష్ రెడ్డి, విజయుడు దయాకర్, రఫీక్,యాదయ్య, షబ్బీర్,గణేష్, భాస్కర్, గ్రామ ముఖ్య నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రేఖల రాందాస్ కు మండల నాయకులు ఘన నివాళి. హాజరైన వివిధ పార్టీల నాయకులు. అభిమానులు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 12.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. మాజీ సర్పంచ్ మరియు రిటైర్డ్ టీచర్ రేఖల రాందాస్ గౌడ్ దశదినకర్మ బుధవారం మండల పరిధిలోని టేకులసోమవారం ప్రక్కన ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో వారి కుమారులు కలసి ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు హాజరై రేఖల రాందాస్ గౌడ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రేఖల బాలరాజ్ పిఎసిఎస్ చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్ రమేష్ రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వివిధ పార్టీల నాయకులు బంధువులు పాల్గొని ఆయన చేసిన సేవా కార్యక్రమాలను స్మరించుకున్నారు.

# శ్రీ వెంకటేశ్వర నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంఎన్నిక. గౌరవ అధ్యక్షులు: వాకిటి అనంత రెడ్డి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 12. అధ్యక్షులు భీమిడి యాదిరెడ్డి ఉపాధ్యక్షులు కొవ్వాకుల సాయిలు ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్కో శాధికారి మారోజు పోషణాచారి కార్యవర్గ సభ్యులు 1.బత్తిని పాండు 2.ఎడ్ల నవీన్ రెడ్డి ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు భీమిడి యాదిరెడ్డి మాట్లాడుతూ నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులందరికీ పూర్వ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని, కాలనీ లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని, ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మారోజు విష్ణుమూర్తి, జెల్ల నందయ్య , చిలుముల మల్లారెడ్డి,కనతాల అశోక్ రెడ్డి,బత్తిని పాండు, మారోజు అనిల్ కుమార్, వేముల వెంకటేష్, కౌకుంట్ల బాల్ రెడ్డి, అర్రూరు నరసింహ తదితరులు పాల్గొన్నారు




# గ్రామీణ వైద్యులు పరిమితికి మించి వైద్యం చేయకూడదు

మునగాల – ప్రతినిధి, మార్చి 12, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలోని దిమునగాల పబ్లిక్ స్కూల్ ఆవరణంలో తెలంగాణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన గ్రామీణ వైద్యుల కమిటీ సమావేశం నిర్వహించారు. మునగాల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెలది వెంకటప్పా చారి పాల్గొని గ్రామీణ వైద్యులకుసలహాలు సూచనలు అందించి, వారు మాట్లాడుతూ పరిమితికి మించి వైద్యం చేయకూడదని రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. రాబోయే సీజన్ వ్యాధులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అర్ధాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగు క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండలంలోని ఇబ్బందులు ఉన్న ఆర్ఎంపి, పిఎంపీ లకు మన సంఘం తరఫున వారిని ఆదుకుంటూ వచ్చాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి యార్లగడ్డ బిక్షం, కార్యదర్శి మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిరాంబాబు,ఉపాధ్యక్షులు చంద్రమౌళి, గౌరవాధ్యక్షులు కాజా మొహిద్దిన్ జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ, నాగరాజు, మునగాల కార్యదర్శి లింగయ్య, రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల లక్ష్మీ నరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంతరం బ్రహ్మం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంజే, లక్ష్మణరావు గణపవరం బుర్రి శ్రీను, వివిధ మండలంలోని అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.




# కందల వారి గూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్వ పరిపాలన దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 12సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కందులవారిగూడెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందమల్ల వెంకన్న ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి అలివేలమ్మ ఆయమ్మ బంగారమ్మ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాలకు మహర్దశ : ఆదూరి కిషోర్ రెడ్డి

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి మార్చి 12 (తెలంగాణ పత్రిక) మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాల రోడ్లకు మహర్ధశ సంతరించుకుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి అన్నారు మఠంపల్లి మండల కేంద్రంలో వివిధ వార్డులలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు (25 లక్షలు)తో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఉత్తమ్ అని గ్రామంలో మునుపెన్నడూ జరగని అభివృద్ధి ఇప్పుడు మంత్రి హయంలో జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గాదె లుర్దు మర్రెడ్డి కొత్తపల్లి కృపానందాం, వల్లపు దాస్ మహేష్ గౌడ్,హనుమంత్ గౌడ్ , కర్న్ వెంకటేశ్వర్లు,కొత్తపల్లి శౌరి,కటికల నర్సయ్య, దైద రాయులు,గోపు ఆనంద్ రెడ్డి,తిరుమల రెడ్డి బాలారెడ్డి,మల్లె బోయిన



గోపయ్య,కంటు లక్ష్మయ్య భాషం వీరబాబు, యర్ర మల్ల హుస్సేన్,తవిడ బోయిన కృష్ణ,బొమ్మకంటి నాగేశ్వర్ రావు, సత్యనారాయణ,సుబ్బారావు, పుల్లయ్య శాస్త్రి,నందిపాటి రవి,మంగళ పల్లి జొజి, కంటూ కోటయ్య,చింతల గురవయ్య, చింతల వీరబాబు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాబార్డ్ వాటార్ షేడ్ కమిటీ చైర్మన్గా పాంగల బాలకృష్ణ ఎన్నిక



తుర్కపల్లి,మార్చ్ 12 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం పల్లెపహాడ్, మోతిరామ్ తండా గ్రామాల నాబార్డ్ వాటర్ షెడ్ కమిటీ చైర్మన్గా పాంగల బాలకృష్ణ, వైస్ చైర్మన్ గా దాసరి గురు శ్రీశైలం యాదవ్ను వాటర్ షెడ్ కమిటీ సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నూతన చైర్మన్ పాంగల బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వాటర్షెడ్ కమిటీ చైర్మన్గా ఎన్నుకోవడం కమిటీ సభ్యులకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాగిల్లపురం రాజయ్య, వాటర్షెడ్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ గా నియామక పత్రం అందుకున్న రఘునాథపురం వాసి గందె తేజశ్రీ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 12 రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన గందె శంకర్ గీత ల కుమార్తె గందె తేజశ్రీ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ గా ఎంపికై నియామక పత్రం అందుకున్నారు. హైదరాబాదులో జరిగిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపాల్గొనగా జూనియర్ లెక్చరర్లుగా ఎంపికైన వారినిద్దేశించి మాట్లాడి నియామక పత్రాలు అందజేశారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గణిత లెక్చరర్ గా నియమిస్తూ ఉత్తర్వుల కాపీని తేజశ్రీకి అందజేసి అభినందించారు. ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గందె తేజశ్రీ లెక్చరర్ గా ఎంపిక కావడం పట్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, రఘునాథపురం పట్టణ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగంలు ఇతర ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా అభినందించారు.



# ఆమనగల్లు టెంపుల్ శక్తివంతమైన దేవాలయం

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ - గత శతాబ్దాల చరిత్రకు ఆనవాళ్లు ఆమనగల్లు జాతర క్రీడా పోటీలను ప్రారంభించిన.. సబ్ కలెక్టర్

### - మత సామరస్యానికి ప్రతీక ఆమనగల్లు జాతర....ఎస్సై డి.వెంకటేశ్వర్లు





తెలంగాణ పత్రిక మిర్యాలగూడ మార్చి 12: శక్తివంతమైన దేవాలయం గత శతాబ్దాల చరిత్రకు ఆనవాళ్లు ఆమనగల్లు జాతర అని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. బుధవారం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ఘనమైన గత చరిత్ర ఉందని అన్నారు. భక్తులకు వేసవికాలం త్రాగునీరు కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసిన దేవాలయ చైర్మన్ ను అభినందించారు. దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందిస్తామని తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ జాతరలు మతసామరస్యానికి, ఆనాటి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అన్నారు హోలీ పండుగకు ముందు మూడు రోజులపాటు నిర్వహించే జాతరను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల తాసిల్దార్ పుష్పలత, మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్,దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, తాజా మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్, బంటు చొక్కయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మేక జయరాజ్,గంట కృష్ణయ్య, మెరుగు జానీ, పటేల్ వెంకన్న,బిక్ష మాచారి, వీరేందర్, పెరుమాళ్ళ రమేష్, ధర్మకర్తలు జోజి, బిక్షం, కలమ్మ, యుగంధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల్లో ఆన్లైన్ చెల్లింపులు

కొయ్యలగూడెం:పోలవరం మండలంలోని ఓ గ్రామంలో రెండు నెలల కిందట పొదుపు సంఘం మహిళలు కట్టమని ఇచ్చిన రుణ వాయిదాలను సక్రమంగా చెల్లించకుండా సంబంధిత ప్రతినిధులు దుర్వినియోగం చేశారన్న అనుమానంతో ఆ సభ్యులు ఆందోళన చేయాల్సి వచ్చింది. రెండేళ్ల కిందట కొయ్యలగూడెం మండలంలోని ఓ గ్రామంలో అదే తరహాఆరోపణలొచ్చాయి. ఇకపై ఇటువంటి అక్రమాలకు చోటు లేకుండా సభ్యుల ఖాతాల నుంచే రుణ వాయిదాలు చెల్లించేలా డీఆర్డీఏ చర్యలు చేపట్టింది. స్త్రీనిధి రుణాలకు సంబంధించి వాయిదాల చెల్లింపుల కోసం డీఆర్డీఏ యంత్రాంగం పొదుపు సంఘాల మహిళలకు పేటీఎం యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తోంది.

తద్వారా రుణ గ్రహీతలు చెల్లించిన సొమ్ములు పక్కదారి పట్టకుండా అక్రమాలను నిరోధించవచ్చని భావిస్తోంది. ఏలూరు జిల్లాలో ప్రయోగాత్మక పరిశీలన కోసం ఒక్కో మండలానికి అయిదారు చొప్పున మొత్తం 90 యంత్రా లను అధికారులు సరఫరా చేశారు. క్షేత్ర స్థాయిలో జరిగే సమావేశాల్లో ఏపీఎంలు, సీసీలు పొదుపు సంఘాల మహిళలకు పేటీఎం యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. పొదుపు సంఘాల మహిళల రుణ వాయిదాలను నేరుగా బ్యాంకు ఖాతాలకు చెల్లించకుండా వీవోఏలకు కట్టడం పరిపాటిగా వస్తోంది.

ఈ క్రమంలో కొన్నిచోట్ల వీవోఏలు ఆ సొమ్ములను సక్రమంగా చెల్లించకుండా చేతివాటం చూపుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి అవకతవక లకు అడ్డుకట్ట వేసేందుకు సభ్యులు తమ ఖాతాల ద్వారానే ఆన్లైన్ చెల్లింపులు జరిపేలా పేటీఎం యంత్రాలు ఉపయోగపడనున్నాయి. అంతేకాకుండా రసీదు పొందడం,



ఇంకా ఎంత బాకీ ఉందో తెలుసు కునే వెసులుబాటు కూడా ఉంటుందని డ్వాక్రా కొయ్యలగూడెం ఏపీ ఎం సుబ్రహ్మణ్యం తెలిపారు. జిల్లాలో సుమారు 45 వేల వరకు పొదుపు సంఘాలున్నాయి. 2024-25ఆర్థిక సంవత్సరానికి స్త్రీనిధి ద్వారా రూ.168 కోట్ల రుణాలు మంజూరులక్ష్యం కాగా.. ఇప్పటి వరకు 1657 సంఘాలకు రూ.60 కోట్లు ఇచ్చినట్లు డీఆర్డీఏ ఏజీఎం శశికుమార్ తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీల అభివృద్ధికై

# గ్రామ కమిటీలు: భార్గవ్ సైదులు.

### బోడలదిన్నె గ్రామ శాఖ అధ్యక్షులుగా కొత్తపల్లి జానయ్య.



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 12 రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుక్కల నాగరాజు ఆదేశానుసారంతో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి సూచనల మేరకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీల అభివృద్ధికై ఈ గ్రామ కమిటీలు నిర్వహించడం జరుగుతుందని మండల పరిధిలోని అన్ని గ్రామల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మండల పరిధిలోని బోడలదిన్నె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొత్తపల్లి జానయ్య మరియు ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి సైదులు ను నియమిస్తూ అట్టి నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు మరియు మండల ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండా వెంకన్న , మరియు ముకుందాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ , చిల్లపల్లి మాజీ సర్పంచ్ కోడిద మనోజ్ , చిల్లపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చమ్మయ్య , ఇరుగు రవి , మాతంగి సైదులు , నన్నెపంగ శ్రీను ఇరుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన గిరిజన తేజం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 12 సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బూరుగుల తండ గ్రామానికి చెందిన మాలోతు తేజ రామ్లు, వయస్సు 29, గారికి 11/03/2025 నాడు ప్రకటించిన గ్రూపు 2 జనరల్ ర్యాంక్ లిస్ట్ లో 512వ ర్యాంక్ సాధించారు, ఎస్టి కేటగిరిలో లో చూసుకొంటే 20వ ర్యాంక్ లో ఉన్నారు. కాబట్టి మంచి సర్వీసులో ఉద్యోగం వస్తుందని ఆశిస్తున్నారు. గతంలో రైల్వే లో 2 ఉద్యోగాలు సాధించి ఒక ఉద్యోగం లో జాయిన్ అయ్యి ప్రస్తుతం ఎస్ఎస్సి సిజిఎల్ లో ఉద్యోగం చేస్తున్న అతనికి గ్రూప్ 2 లో మంచి ర్యాంక్ రావడం తోటి గ్రామ ప్రజలు అందరూ అభినందనలు తెలుపుతున్నారు.

# మెనూ ప్రకారం ఆహారం అందించాలి

### నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి: జిల్లా కలెక్టర్ హనుమంత రావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 12 మెనూ ప్రకారం ఆహారం అందించాలని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం భువనగిరి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావుఅకస్మిక తనిఖీ చేసినారు .ఈ సందర్భంగా కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని అడిగి, విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. వంట గదిని శుభ్రంగా ఉంచుకోనని సూచించారు. వంట సామగ్రిని పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. హాస్టల్ లో కొన్ని పోటీ పరీక్షల చదువుకోవడానికి విద్యార్థినిలకు సంబంధించిన పుస్తకాలు అందించారు. లైబ్రరీ నిర్వాహకులు గా చంద్రిక , నందిని ,సోనీక నియమించిన విద్యార్థినిలు. తెలుగు టు ఇంగ్లీష్ డిక్షనరీలు కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు అందచేసారు.

ప్రతిరోజూ 5 వర్డ్స్ చదివి గుర్తు ఉంచుకోవాలని మళ్లీ వారం తరువాత వస్తానని క్విజ్ పోటీ నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో ఏ హాస్టల్ లో అయినా మెనూ పాటించక పోయినా, నాణ్యమైన శుచికరమైన భోజనాని పెట్టక పోయినా సంబంధిత అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ కి సంబంధించిన 100 బుక్స్ ఇస్తూ సమ్మర్ లో కూడా హాస్టల్ లో ఉన్నటయితే అన్ని వసతులతో ప్రిపేర్ కావొచ్చని తెలిపారు. పుస్తకాలు చదివే అలవాటు పెంచుకోవాలని గ్యాడ్జెట్స్ కి దూరంగా ఉండాలని సూచించారు. అమ్మాయిలు పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చేనేత పొదుపు పై నీలినీడలు?



యాదాద్రి భువనగిరి,: నేత కార్మికులకు ఉన్న ఒకగానొక చేనేత పొదుపు పథకం కొనసాగుతుందా? కార్మికులకు ఆసరాగా నిలిచే స్కీమ్ను కాంగ్రెస్ సరారు ఏంచేస్తుంది? అనే సందేహాలతో నేతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. చేనేత కార్మికుల కోసం బీఆర్ఎస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్తీసుకొచ్చి సమర్ధవంతంగా అమలు చేసిన త్రిఫ్ట్ సీమ్పై ప్రస్తుతంనీలినీడలు కమ్ముకున్నాయి. పథకం గడువు ముగిసిన నాలుగు నెలలు కావస్తున్నా కొనసాగింపు ఊసు లేకపోవడవే ఇందుకు కారణం. నేతన్నలను బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటూ అండగానిలిచింది. ఉపాధి లేక వలసలు వెళ్లిన కార్మికులకు చేయూతని చ్చింది. నేతన్నల సామాజిక భద్రత కోసం అప్పటి సీఎం కేసీఆర్ చేనేత పొదుపు పథకానికి శ్రీకారం చుట్టారు. నేత కార్మికుల నెలవారీ ఆదాయంలో 8శాతం ఆర్డీ1లో జమచేసిన తర్వాత..ప్రభుత్వం ఆర్డీ2 లో 15 శాతాన్ని నేరుగా జమ చేసేది. ఆ మొత్తం నగదును వడ్డీ సహా మూడేండ్ల తర్వాత కార్మికులను అందించేది. అంతకుముందు 2018-2021లోఒక దఫాఈ విధంగా లబ్ధిదారులు సాయం పొందారు. 2021 -2024 సంవత్సరానికి గానూ ఆగస్టు 31న పథకం గడువు ముగిసింది.

2021-2024 సంవత్సరానికి గానూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 వేల మంది కార్మికులు నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక డబ్బులు జమ చేయడంలో ఆలస్యం చేసింది. సుమారు 11 నెలల పాటు నెలనెలా డబ్బులు చెల్లించడం నిలిపేసింది. దాంతో రూ.25 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయాయి. కార్మికులు మాత్రం తమ వాటాను క్రమం తప్పకుండా కట్టారు. ఆఖరికి పథకం గడువు ముగియడంతో చేనేత వర్గాల నుంచి వ్యతిరేకత రావడంతో చేసేది లేక నిధులు విడుదల చేసింది. దాంతో జిల్లాలో సుమారు 11వేల మంది కార్మికులకు లబ్ధి చేకూరింది. వాటాను బట్టి ఒకొకరికి 2 లక్షల నుంచి మూడు లక్షల వరకు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఈ ఏడాది ఆగస్టు నెలలో చేనేత పొదుపు పథకం గడువు ముగిసింది. బీఆర్ఎస్ హయాంలో గడువు ముగియగానే కొనసాగింపు ఉత్తర్వులు ఇచ్చేవారు. ఇప్పుడు మాత్రం ఇప్పటివరకూ స్పష్టత లేదు. పథకం గడువు ముగిసి నాలుగు నెలలు అవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కనీసం పట్టించుకోవడం లేదు. తమకు ఎలాంటి ఆదేశాలూ రాలేదని చేనేత, జౌళి శాఖ అధికారులు చెబుతున్నారు. దాంతో నేతన్నలు పథకం ఉంటుందా, లేదా? అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. నేత కార్మికుల కోసం నాడు కేసీఆర్ చేనేత మిత్ర పథకాన్ని తీసుకొచ్చారు. దీని కింద నేత కార్మికులకు రసాయనాలు, నూలుపై 40శాతం రాయితీ కల్పించారు. కొందరికి అవగాహన లేకపోవడం, సబ్సిడీ పొందే ప్రక్రియ తెలియకపోవడంతో దానిని పొందలేకపోయారు. దీనిస్థానంలో మగ్గం మీద పని చేసే ప్రతి కార్మికుడికి నెలనెలా రూ. 3 వేల ఆర్థిక సాయం చేయాలని భావించారు. నేత కార్మికుల బ్యాంకు ఖాతాలో రూ.3వేల చొప్పున జమ చేశారు. ఇందులో నేత కార్మికుడికి రూ.2వేలు, అనుబంధ కార్మికులకు వెయ్యి ఖాతాల్లో వేశారు. కానీ కాంగ్రెస్ సరారు వచ్చాక ఒక పైసా కూడా ఇవ్వలేదు.